# భాగ్యరేఖ

రచయిత:

కోపల్లి వేంకటరమణారావు

పబ్లిషర్సు

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో

రాజమండ్రి

# శ్రీ మహాభారతము - వచనము

## 18 పర్వములు — 16 వాల్యూములు

### మంత్రి లక్ష్మీనారాయణశాస్త్రి ప్రణీతము

| | | |
|---|---|---|
| ఆదిపర్వము | | రు. 4-50 |
| సభాపర్వము | | 1-25 |
| అరణ్యపర్వము | 1 వ భాగము | 3-00 |
| డిటో | 2 వ భాగము | 3-00 |
| విరాటపర్వము | | 3-00 |
| ఉద్యోగపర్వము | | 3-00 |
| భీష్మపర్వము | | 4-00 |
| ద్రోణపర్వము | | 4-00 |
| కర్ణపర్వము | | 2-50 |
| శల్యపర్వము | | 1-50 |
| సౌప్తికపర్వము | | 0-75 |
| స్త్రీపర్వము | | 0-75 |
| శాంతిపర్వము | | 5-00 |
| అనుశాసనికపర్వము | | 4-00 |
| అశ్వమేధపర్వము | | 1-50 |
| ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణ పర్వములు | | 1-50 |

పూర్తి సెట్టు వెల రు 43-25.

ప్రకాశకులు :—

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు

సత్యనారాయణ బుక్ డిపో, రాజమండ్రి

# భాగ్యరేఖ

(పండితపామరజనరంజకమగు సాంఘికనాటకము)

గ్రంథకర్త:

("పెట్టమారియుగండు, బలిపెళ్ళిళ్ళు, ఓన్లీ డాటర్, గరల్ వైఫ్" గ్రంథకర్తలు)

కోపల్లి వేంకటరమణారావు

పబ్లిషర్సు:

కొండపల్లి వీరవెంకయ్యా అండ్ సన్సు

శ్రీ సత్యనారాయణ బుక్ [illegible]

రాజమండ్రి

1961

కాపీరైటు రిజిష్టరుడు]

4
82
V 55B

University of Hyderabad
LIBRARY
Acc. No. 129675
Dated 4 MAY
Hyderabad - 500 134

రాజమహేంద్రవరమున

శ్రీ కొండపల్లి ముద్రాశాలయందు

ముద్రింపఁ బడియె

# పాత్రల వివరములు

## పురుషులు

ప్రెసిడెంట్—అనాథాశ్రమపు ప్రెసిడెంటు

కృష్ణశాస్త్రి—అనాథాశ్రమపు శెక్రటరీ

ప్రభాకరము—అనాథాశ్రమపు విద్యార్థి (కథానాయకుడు)

వరహాలు—కాఫీహోటలు పెట్టిన బ్రాహ్మణుఁడు

రామం—వరహాలు కాఫీహోటలులో వంటబ్రాహ్మణుఁడు

వైద్యనాథం—లాటరీ టిక్కెట్లు అమ్ము కమీషను ఏజంటు

## స్త్రీలు

సరస్వతమ్మ—కథానాయకురాలి తల్లి

మీనాక్షి—సరస్వతమ్మ పెద్దకూఁతురు

లలిత—సరస్వతమ్మ రెండవ కూఁతురు

ఈరమ్మ—పాలగొల్ల

ఒక బాలకుఁడు కథలో సందర్భానుసారముగ చీటి తీసికొని వచ్చు కుఱ్ఱవాఁడు.

---

## ముఖ్యగమనింపు

ఈ నాటకమునందుఁ బాత్రము లన్నియుఁ గేవలమూహించి వ్రాయఁబడినవే కాని, జీవించియుండు నేవ్యక్తుల నుద్దేశింపఁబడినవి కావు.

కోపల్లి వేంకటరమణారావు

# హెచ్చరిక

ఈ "భాగ్యరేఖ" నాటకము యొక్క కాపీరైటు సర్వ హక్కులు మాకు చెందియున్నవి. కావున మా వ్రాత మూలకమైన పర్మిషన్ లేనిదే యే సంఘము గాని, యే సినిమా నటులు గాని ప్రదర్శింపరాదు. మఱియు గ్రామఫోను రికార్డింగు, టాకీస్క్రీనింగు, ఇతర భాషలలోనికి తర్జుమాలు వగైరాలు చేయకూడదు. అట్లు అతిక్రమించిన వారలు మేము జరుపు సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని యిందుమూలముగా తెలియ జేయడమైనది.

ఇట్లు కాపీరైటు హక్కుదారులు
కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు.
శ్రీ సత్యనారాయణ బుక్ డిపో
రాజమండ్రి

రాజమండ్రి
10-11-43

శ్రీ ఆంజనేయాయనమః

# భా గ్య రే ఖ

*   *   *

## ప్ర థ మాం క ము

### మొ ద టి రం గ ము

[ప్రవేశము : సరస్వతమ్మ; మీనాక్షి; లలిత]

ప్రదేశము: వసారా చావడి

సర—(విచారగ్రస్తురాలై యుండి తనయిరువురి యాఁడుబిడ్డల నుద్దేశించి) ఇంతటినుండి మనము దిక్కులేనివారమైపోయితిమి! అయ్యో, చెట్టుపైప్రవాలు పిట్టలకుగూడ యింత కొమ్మ యాదరువుండును గాని మన కేమి యాదరువుకలదు? (మీనాక్షి నుద్దేశించి) మీనా! ఆఫీసు నుండి రాగానే "నామీన, ఏదీ!" అని నిన్నింక అడుగువారెవరు! (లలితనుద్దేశించి) అయ్యో! లలితా! నీకింక వెన్న బిస్కత్తులు పట్టుకొనివచ్చి తినిపించువారెవరు? మీరిద్దరింతటినుండి తండ్రిలేని పిల్లలైపోయినారు! అదుముండను, నేనుండిమాత్రము మీయచ్చటలు ముచ్చట లేమి తీర్చగలను? మీనా! నీకుఁ బెండ్లియగునంత వరకైన జీవించుభాగ్యము మీ నాన్నగారికి లేకపోయినది. మీరు ఏనాఁడో ఎవరినో ఎవరి తలిదండ్రుల నుండియో విడఁదీసి రీనాఁడీ దుర్భాగ్యత

[ప్రవేశము, వరహాలుగారు]

వ—అమ్మా! ఏమిజబ్బుచేసినది పంతులుగారికి? ఇంత హఠాత్తుగా యిలా జరిగిపోయింది?

స—(మరియు బిగ్గరగా నేడ్చుచు) ఏమి నాయన ఎప్పుడు నాలుగురోజులు వరుసగా మంచమెక్కి ఎరుగరు. ఎప్పుడుజబ్బుచేసినా ఒకపూట రెండుపూట్లు ముసుగెట్టుకొని పడుకోవడము; ఆ మరునాడు కచేరికి వెళ్ళిపోవుచుండడము అలవాటు. ఇదేమిటో, యీదఫా, యీ దిక్కుమాలిన జ్వరం యెక్కడనుండి వచ్చిందో మొన్న మధ్యాన్నం "అబ్బ" తలనొప్పి అంటూ ఆపాగా, అకోటు, బల్లమీదపారేసి మంచముమీద గుబుక్కుమని పడుకున్నారు. అంతే, మూసినకన్ను మళ్ళీ తెరవలేదు. గ్రుక్కెడు మంచినీళ్ళయినా అక్కర లేకపోయినవి. డాక్టరుగా రిచ్చిన మందుకూడా, ఆ సీసాలో, యింకా అలాపడి ఏడుస్తున్నాది!

వ—సరే! మందులులేక చచ్చిపోయినవా రున్నారా యేమిటి? ఇంక ఆయనకు భూమిమీద నూకలు లేకపోయినవి. ఆయనతనువు నాయన తెల్లార్చుకొనిపోయారు.

స—ఆయన తనువు బాగానే తెల్లారిపోయింది. ఇంక నా తనువు తెల్లారవలసియున్నది. ఎంత లేనివాళ్ళమైనా ఆ ఘుట మున్నన్నాళ్ళు ఎప్పుడు, ఒకరిని, యాచించలేదు. ఇంకముందు మాపాట్లు కుక్కలికి, నక్కలికి అయేటట్టున్నది.

వ—ఆ! నాకు తెలియ కడుగుతున్నాను. పంతులుగారేమి రొక్కము నిలవచేయలేదా?

స—ఏమి నిలవచేయడము నాయనా! ఎప్పుడూ "పిట్టను గొట్టా పొయ్యిలో పెట్టా" అన్నట్లుగా అయిపోయింది! పాపము

ఏమేమి తంటాలు పడేవారో, అంత గుంభితముగా సంసార మీాదు కొచ్చారు.

వ--అయితే అమ్మా! ఏమో ఆఁడపిల్ల లెదుగుచున్నారు. వాళ్ళ నెవరికైనా కట్టబెట్టడానికైనా నెల కొక నాల్గురూపాయలు డబ్బులు ఒకమూాల పడేసుకోకపోతే ఎలాగ?

స—ఏదీ పొట్టగడవడమే యెప్పటికప్పుడు తాపత్రయముగా నుండేది ; ఇంకేమి మూాలపడేసుకోవడము? ఎలాగెలాగో ఆ భీమా మాత్ర మొకటి విధిలేక చేయించారు. దాని వాయిదా యిచ్చే సరికి యెక్కడెక్కడో తడిమి నానాబాధలుపడి ఆగొడవ ఎత్తిపెట్టేస్తుండేవారు.

వ—అయితే, భీమా చేయించారన్నమాట! సరే, అంత ఫరవాలేదు.

స—అదెంత? ఊరికే "నోరంగిలి చెయ్యంగిలి" అన్నట్టుగా ఒక వెయ్యిరూపాయలికి చేయించారు. కూర్చుని తింటుంటే "గుళ్ళు గోపురాలు ఆగవుగదా నాయనా! వెధవ వెయ్యిరూపాయ లెన్నాళ్ళు చాల్తాయి?

వ—అలా సెలవివ్వకండి! అదీలేనివాళ్ళకంటె మీారు నయముకాదూ? ఆ వెయ్యిరూపాయ లెవరిమీాఁదైనా పారేస్తే నెలకు పదిరూపాయ లొస్తుంటాయి!

మీా—ఆ సొమ్మెట్టి నాకు గడియారపుగొలుసు, చేతికి గాజులూ చెయించవే అమ్మా!

స—(మిక్కిలి విచారించుచు) అయ్యో, వెఱ్ఱితల్లీ! అలాగే చేయించుతాను. "మీా రదృష్టవంతులైతే యింకొక నాలుగేళ్ళ పాటు మీా నాన్నగారే బ్రతికియుందురు" ఏమీా, నేనే చచ్చిపోయి ఆయన బ్రతికియుండకూడదు!

వ—ఏమండో! మీరున్నారుగనకనే వాళ్ళకేమి ఫరవా యుండదు! ఆయనయుంటే, యీతల్లిచావుపిల్లల్ని పెట్టుకొని ఆయన వేగలేక యే నూతిలోనో పడిపోయి యుండును.

స—ఏమో, నే చచ్చిపోయినతరవాత ఏది ఎలాజరిగితే నాకేమి తెలుస్తుంది?

వ—ఇంతకీ మనయత్నమేముందమ్మా? అంతామనయిష్టమే!

స—అవును! అవును!! మనయత్నము, ఇష్టము ఏమీలేదు!!

వ—ఇంక తరవాతసంగతేమిటి? ఆ వెయ్యిరూపాయలూ ఎవరిమీఁదైనా పారెయ్యడము ఉద్దేశముందా, లేక మరోలా చేద్దామనిఉందా?

స—ఏదైనా ఒక యకరంనేల కొనుక్కుంటే, ఏడాదికి సరి పడ్డ గింజలైనా వస్తాయి. ఇఁక గింజలుంటే, మిగతావాటికి ముష్టీ నష్టీ యెత్తి కాలయాపనము చేసెయ్యవచ్చునని యాశ! ఎవళ్ళ మీఁదైనాపారేస్తే వాళ్ళు సరిగా వడ్డీలియ్యరు. అదే యాధార ముగా పెట్టుకున్నవాళ్ళము చాలా యిబ్బంది పడాలిసొస్తుంది.

వ—"కొనబోతే కొఱవి, అమ్మబోతే అడవి" అమ్మా, పెధవభూములు, కొనబోతే యకరం వెయ్యిరూపాయలు చెప్తారు. అమ్మబోతే 500 లైనా అడగరు. మీరు స్వంతవ్యవసాయం చేయించుకోలేరుగదా? ఏరైతాడిచేతిలోనోపెడ్తే వాఁడు పండించుకొని యింట్లో పోసుకుంటాఁడు. సరిగా శిస్తు యివ్వడు. యేడిపిస్తాఁడు. పోనీ, ధాన్యము తెప్పించుకుందామంటే, ఆఁడవాళ్ళు మీరా తంటాలు పడలేరు.

స—పోనీ యేదైనా స్థలము చూచుకొని, చిన్నకొంపలేపి ఒక వసారామటుకు మే మట్టేపెట్టుకొని మిగతాయిల్లంతా ఎవరికైనా అద్దెకిచ్చుకుంటే ఎలా వుంటుందని ఒక ఆలోచనగావుంది.

వర—కొంపా! ఈ మహాపట్నవాసములో కొంపే. ఈయ్యనిసి పల్ పన్నులు ఒకటి ఇచ్చుకోగలరా! ఎప్పటిపన్నులప్పు డియ్యక పోతే వాళ్ళు తలుపులూ, ద్వారబంధాలు పట్టుకుపోతా మంటారు. ఇంక మరామత్తులు అవిఘరింపలేరు. సంవత్సరమంతా పొడుగున నిలకడగా వుండికొందరు. ఉండకకొందరు, అద్దీయక కొందరు, ఆఖరికి యీకొంప నాదనికొందరు, ఇలా అవస్థ పెట్టారు. కొంపమాత్రము వద్దు బాబోయ్! మేముద్దికున్న యింటివారి పాట్లన్నీ పడుతున్నారు. నేను కళ్ళారా చూస్తున్నాను.

సర—మరేమి చేసుకోమని మీ సలహా! ఆ వెయ్యిరూపాయలు ఈయిద్దరుపిల్లలు నా ఆస్తి. నాకేదైనా ఉపాధి కలగచెయ్యాలి తమరు!

వర—పెద్దపిల్లకి పెళ్ళి చేసెయ్యవలసింది పంతులుగారు.

సర—ఎప్పటికప్పుడు మంచి సంబంధము చూచి చేద్దామను కొనేవాడు. ఇంతలో ఇలా జరిగిపోయింది.

వర—పిల్ల యీడేరిపోయింది కూడాను! అయినవాళ్ళెవరు చేసుకుంటారిప్పుడు!

సర—పదిహేనేళ్ళు వస్తేగాని నా "మీనకు" పెళ్ళిచెయ్యనంటుండేవారు! అదేదో యాక్టువచ్చింది. దొంగచాటుగా ఏనాము పెళ్ళి మనం పిల్లపెళ్ళి చేయడమేమిటి! బాహాటంగా మనవూళ్ళో నలుగురిని పిల్చుకొని చేసుకుందామంటుండేవారు.

వర—ఆయనుంటే అదో తరహాగా ఉంటుంది. ఆయనలేప్పుడు. ఆడవాళ్ళు మీరు. నోటికొలావస్తే అలా మాటాడేస్తారు పఖలు. ఏముందమ్మా! "నరంలేని నాలుక" గదా!

సర— అంచేతనే, ఏదోదారి సెలవియ్యండి తమరు! గౌరవంగా జీవించేమార్గం చెప్పండి! ఎవరైనా ధనవంతుల సాహాయ్యము కొంత పొందినా వెయ్యిరూపాయలు వృద్ధిచేసుకొని జీవించాలనియుంది.

వర—ధనవంతురాలా! వట్టిమాట!

చ. ధనముఁగరాఁడువారి ధన ♦ ధాన్యసమృద్ధినిఁ గాంచుకొంచు, ని
ర్ధనుల స్మరంతియే గనరు ♦ తాముసుఖించు విధంబుగా, జనం
బును సుయింపనెంచెదరు ♦ మున్నొకమంగలి చేనితోడఁ గాం
చనమును కోడిగ్రుడ్డునఁ బ్ర ♦ జల్ గలవారని తెల్పుపోలికన్,

సర—నిజమే. మరి యేదైనమార్గము సెలవియ్యవలె తమరు!

వర—(ఆలోచించి) నాకొకటే మార్గము కనిపిస్తోంది! ఆ వెయ్యిరూపాయలు ఒకరిమీఁద పారేసేమార్గమే అన్నివిధాల సురక్షితంగా వుంటుంది. ఏదైనా వుద్యోగస్తుడికిస్తే ఏనెలవడ్డీ ఆ నెల యిచ్చేస్తుంటాడు, అది పెట్టుకొని మీరు పొట్టపోసుకుంటాండొచ్చు. అసలు మనము కదపనక్కర లేదు. ఎప్పటికైనా పిల్లలికి పెళ్ళిపేరంటాలేర్పడినప్పుడు దానిని వినియోగించొచ్చు. వాళ్ళిద్దరికీ పెళ్ళిళ్ళయి అల్లుళ్ళొచ్చారంటే, యీఅల్లుఁడి దగ్గర ఆరుమాసములు, ఆ అల్లుఁడి దగ్గర ఆరుమాసములుంటే మీకు కాలక్షేపమైపోతుంది.

సర—సరే! అలాగే కానివ్వండి. అదేదో మీరే యేర్పాటు చెయ్యండి.

వర—(ఇంచుక నాలోచించి) మరి, రూపాయలెక్కడున్నాయిపుడు?

సర—భీమాకంపెనీలోనే వున్నాయి. అవి తెప్పించిపెట్టాలి ముందు.

వర—అదింకోతరవాయి వుందా?

సర—దాని తాలూకు పట్టాలు నాదగ్గరవున్నాయి. ఇమ్మంటే మీకిపు డిస్తాను.

వర—సరే, ఇవ్వండి! "పరోపకారార్థం మిదం శరీరం" అన్నాడు.

సర—(లోనికేగి మరల వచ్చి పట్టాలిచ్చును)

వర—(అందుకొని) మా ప్లీడరుగారిదగ్గరకెళ్ళి ఆయనచేత కంపెనీతో కరస్పాండెన్సు చేయించుతాను.

సర—మిమ్మల్నే నమ్మేను. మేము మహాకష్టసముద్రములో నున్నామిప్పుడు. నన్నెలాగైనా గట్టెక్కించాలిపుడు బాబు!
(అని నమస్కరించును)

మీనా—వరహాలుగారు నమస్కారమండి.

వర—శీఘ్రమే వివాహసిద్ధిరస్తు!

లలి—నమస్కారమండి వరహాలుగారు!

వర—అమ్మా! నమస్కారము (అనినవ్వును) సెలవమ్మా! ఈగొడవ ఏదో ముందుచూసేస్తాను (అనిపోవుచు) మళ్ళవచ్చి మిమ్మలను కలుసుకుంటాగా (అనును)

సర—చిత్తము (అనుచుండనయిదువురి బిడ్డలను చెరయొకచేత బట్టుకొని కొంచెము ముందునకు వచ్చి)

సీ. నడినీటిలో ప్రయా ♦ ణంబు సలుపునావ
తెరచాప లొక్కటం ♦ ద్రెంచినావు
ఆకాశమార్గాన ♦ నల్లాడు పక్షిఱెం
క్కలరెండు ముక్కల ♦ సలిపినావు
పూర్ణతేజంబునం ♦ బూచికాచెడి మొక్క
చిటికెలోపల బుగ్గి ♦ చేసినావు
సౌఖ్యమను నొకదివ్య ♦ సౌధమునకు మూల
మట్టముగ నెసరు ♦ పెట్టినావు;
తే. గీ. నాదునానందమయ ♦ జీవనంబుదుఃఖ
భాజనముం జేసినాకుని ♦ ర్భాగ్యతిసమ
కూర్చినా వాడుదాన నీ ♦ కు దయలేదె?
ఎటులజీవింపు మనియాజ్ఞ ♦ యింకదేవ!

(నిష్క్రమించును) (తెరపడును)

## రెండవ రంగము

(వ్రాలియుండిన తెరముంగిట)

(ప్రవేశము—పాలమనిషి, నెత్తిపై పాలగంప పెట్టుకొని సినిమా పద్ధతిని ముస్తాబయి వచ్చును)

### 1 అనుబంధము

పాల—(హాకింగుచేయుచు) పాలండ్రీ పాలు! ఆవుపాలండీ అమ్మా! ఆవుపాలు!

[ప్రవేశము : వరహాలు]

వర—అమ్మా! పాలున్నాయా?

పాల—(ముసిముసినవ్వులునవ్వుచు) వున్నాయండి! మీకెన్ని గావాలండి?

వర—నీదగ్గరవున్నవన్నీ కావాలి! గట్టిగా వుంటాయాపాలు?

పాల—కాన సెద్దురూరుకోండి! అయివేమి ఆసికాలు?

వర—అయియేమిఆసికాలా? నేనేం ఆసికాలాడేనే? నీదగ్గరున్నవన్నీ కావాలన్నాను! గట్టిగావుంటాయా' అన్నాను. అంతేనా?

పాల—సెపుదురూ ఎన్ని కావాలో?

వర—అబ్బే! నిజమే! అన్నిపాలూ తీసుకుంటాను.

పాల—అయితేరండి తీసుకోండిమరి!

వర—ఎలాగిస్తావు చెప్పు.

పాల—శేరు పావళా.

వర—ఓ! శేరు పావళా! శేరు పావలా పాలున్నాయేమి నీదగ్గర? అన్నీకలిపి పావలా?

పాల—ఎప్పుడైనా పాలుకొన్నావయ్యా చేమ్మడా! (అని నవ్వును)

వర—నువ్వెప్పుడైనా పాలమ్మేవేగొల్లా? (అనినవ్వును)

## ప్రథమాంకము

పాల—రండి మఱీ పొద్దెక్కిపోతున్నాది.

వర—ఎక్కడకు రమ్మంటావు? ఏదో బేరం కుదుర్చు.

పాల—ఎంతో అంత యియ్యండి.

వర—అదే ఎంతియిమ్మన్నావని?

పాల—మీదయామాప్రాప్తిన్నీ!

వర—అలాగా అయితే ఎంతో అంతయిస్తానులే! (అని చెంబులు తీసుకొనిపోయి లోనబెట్టి మరల వచ్చి ఒక రూపాయి పాలమనిషికి దర్జాగానిచ్చును.)

పాల—ఏంబాబు! ఈవేల యిన్ని పాలుకొన్నారే? ఏదైనా కార్యం ఉందేటి?

వర—చిన్న కాఫీహోటలు ఒకటి పెట్టున్నాను, కాఫీకి కావలె పాలు.

పాల—అయితే రోజూ తెమ్మన్నారేంటి పాలు?

వర—ఉండుమఱీ, వాడుకమనిషి యిస్తున్నాది పాలు. చాలక నీదగ్గరకొన్నాను ఈవేళ.

పాల—ఏటి ఎవరిదగ్గరకొంటే, ఆరిదగ్గరే వాడుక! నాదగ్గర కొంటూంటే నాను వాడిక్కైపోనా యేమిటాండి?

వర—అచ్చేలాయిపోతావుకాని, ఆమనిషి—కొంచెము డబ్బు సాహాయ్యం జేస్తానంది కూడాను. అందు కాలోచిస్తున్నాను.

పాల—నానిస్తాను కావలిస్తే పుచ్చుకోండి! ఏటిఎదవడబ్బు ఏటి కాశ్వతం?

వర—అలాగేం మఱి! ఆఁ! గొల్లా, నీ పెనిమిటి ఏమిపని చేస్తుంటాడు?

పాల—ఎదవపెనిమిటి! అడిమాటె త్తకండి!!

వర—ఏదైన తగాదాపడ్డారా ఏమిటి అలా అంటున్నావు?

పాల—ఇడాకు లిప్పించేశారండి మాకులమోళ్ళు ఆఖరికి! రోజూవచ్చి కొట్టడమే! తిట్టడమే!! శుభ్రమైనబట్ట రయిక తొడుక్కో-వద్దంటాడండి! పాలమ్మడానికి వీధుల్లోకి తిరగొద్దంటాడండి! కనకాంబరపువ్వులు సిగమీదెట్టుకొంటే సహించడంటే, ఆయేల కూడు దినడు! సంకల్లోకి రయికే టి లంజా అని కొట్టేశాడండి. ఒకనాడు గత్తిలేకుండా పడిపోయానండి!! ఆయేలే ఆఖరు! ఆయేల్తోటే ఆడికి నాకుసరి! తీద్దురు ఏమిమొగుడు-ఏంగాపరము? మోటముండాకొడుకు!!

వర—అవును. ఎవరైనా నాజూకుమనిషి కావలిసింది నీ మొగుడుకి!

పాల—(ముసిముసి నవ్వులు నవ్వ నారకుంచును.)

వర—అయితే గొల్లా! మీలో మారుమనువుంది కాబోలు.

పాల—వద్దండి, ఇకనాను చేసుకోనండి! నాను మంచిబట్ట కట్టుకొని, పువ్వులెట్టుకొంటే చూసి ఓర్వలేనివాడెవడో మళ్లీ మొగుడవుతాడు! ఇంక ఆడికి నాకు మళ్ళీ గొడవలు? ఒద్దుబాబు పెళ్ళి చేసుకోను! ఇపుడే సుఖంగా ఉందండి!

వర—పోనిగొల్లా! ఎవరినైనా చేరదీసుకోలేక పోయావు.

పాల—(సిగ్గుపడి నవ్వుచు) నాకెవ్వరూ వద్దండి!

వర—ఎవ్వరువద్దంటే ఎలాగ? కూడుగుడ్డపెట్టి ఎవరో ఒకరు పోషించాలామరి అదీ అక్కరలేదా!

పాల—నాబతుకు నానే బతకగలనండి! మాయాపారం సల్లగుండాలి కాని మాకు మొగాడుపెట్టాలి మేము తినాలన్నమాట లేదండో!

వర—నిజము చెప్పావుమరి. ఏమాత్రం ఇవ్వగలవునువ్వు?

పాల—మొన్న ఇడాకులిప్పించినపుడు ఆడిదగ్గరనుంచి 2 వందలు నాకిప్పించారండి. అయియున్నాయి. కంఖాలుపేరు మెడలో పడేసుకుందామనుకున్నాను. కావలిస్తే మీకు సద్దుతానండి.

వర—సర్దడమేమిటి? నువ్వే నేను; నేనే నువ్వు. అలాగుండాలి. భగవంతుడు రక్షిస్తే 4, 5 మాసములలో నీడబ్బు రెట్టింపు చేసి నీ కివ్వగూడదా! మళ్ళీ కావలసివొచ్చాయంటే మరో రెండొందలు నీవు తెచ్చి నాకు యివ్వగూడదా? మనసూ మనసూ కలియాలి కాని!

పాల— అలాగేనండిమరి మనసు కలిస్తే అంతేనండి.

వర—ఇదిగో నిన్ను మూడంతస్థుల మేడకట్టి ఆమూడో అంతస్థులో కూర్చోపెట్తాను. నేను చెప్పినట్లు విన్నావంటే. అటున్న సూర్యుడిటువయించినాసరే నువ్వు మేడదిగవలసిన అవసరములేదు. మను సొచ్చిన చీరలు, బాడీలు, జ పర్లు, పమిటిపరికిణీలు కట్టుకోవచ్చు. లాగులుకూడా తొడుక్కోవచ్చు. మూడుసార్లు భోజనము, నాలుగు సార్లు టిఫెను నీగదిలోకే పంపించేస్తాను. పంజరములో రామచిలుకలా పెంచుతాను. ఆమేడ నీపేర వ్రాసేస్తాను. సామానంతా నీయధీనము చేశేస్తాను. నేనుట్టి నౌఖరీవాడిలాగ నీదగ్గర పనిచేస్తాను.

పాల—చూద్దాముగా! తినబోతూ రుచిచూడడ మెందులకు! (అని గంప నెత్తుకొని పోవును)

వర—గొల్లా! కాఫీ తాగి వెళ్ళుదువుగాని రావే!

పాల—కాఫీ అలవాటు లేదండి మాకు.

వర—అలవాటు లేకపోతే మెల్లిగా అలవాటు చేసుకోవాలి. అంతేగాని లేదంటే ఎట్లు?

పాల—మరి రండి కొంచెం ఇయ్యండి!

వర—అబ్బే! కొంచెమే ఇస్తాను. ఊరికే మచ్చుచూడు ఈ వాళకి! (అనుచు లోనికిఁ బోవును.)

అతని వెంట పాలమనిషి పోవును.

## మూడవరంగము

[ ప్రవేశము : సరస్వతమ్మ, మీనాక్షి, లలిత ]

ప్రదేశము : గృహము

(సరస్వతమ్మ విచారగ్రస్తురాలై యుండును)

మీనా—అమ్మా! వరహాలుగారిదగ్గరి కెళ్ళావే యీవేళ! ఆయ నేమన్నాఁడే డబ్బుమాట?

సర—అయ్యో! ఇంకెక్కడి డబ్బు! అది కైంకర్యము చేసి కాఁడతఁడు! "పైగా పదేపదే అడుగుతున్నావు; ఇల్లుగట్టుకొని కాపుర మున్నావా డెక్కడకు పోతాను అనుకున్నావు?" అని కొట్ట వానికి సిద్ధపడ్డాడు కూడాను.

మీనా—"డబ్బా పోయి శనిపట్టిందని" బాగానే ఉంది! పోనీ! వడ్డీ అయినా యిచ్చెయ్య మన లేక పోయావటే అమ్మా!

సర—వడ్డీ అడిగితే, అంతకోప మొచ్చింది! ఇంక అసలు మాట అడిగానంటే, ఆతరవాయి తీర్చి పంపునేమో!

మీనా—పోనీ, ఎవరిచేతనైగా చెప్పిద్దామా అమ్మా? "ఇది కతగదు ఆపేదవాళ్ళ డబ్బు నీకెందు కిచ్చెయ్యమని?"

సర—పిచ్చితల్లి! నేను వెళ్ళివడ్డీమాట అడుగుతుంటే అక్కడ, ప్పుడు కాఫీత్రాగేవాళ్ళకుకూడా నామీద కోపమువచ్చింది. "ఇంక రహాలుగారికి రావడము ఆశ్చర్యమేముంది? ఒక ఆయన, అసలు మిటీ తగాయిదా" అని అడిగి మహాశ్రద్ధగావిన్నట్లు నటించి, కొసకు సరే వరహాలుగారి మీఁదనున్న డబ్బు ఎక్కడకు పోతుంది. ఆయ యినా మరొకరిలాటి మనిషి కాడు. నీడబ్బు, నీయింటిమీద, వ్యాపా ము మీఁదపెట్టాడు. ఇదేదయినా లాభించిందంటే మూడు నిమిషా లో నీడబ్బు అసలీఫాయిదాలతో గిరగిర త్రిప్పి పారేస్తాడు." అని

సవబు చెప్పుకొచ్చాడు. అయితే ఆయన వ్యాపారం లాభించకపోతే నాపని సున్నన్నమాట అని అడిగానని ఆయనకుకూడా కోపమువచ్చి మీరిద్దరు కట్టగట్టుకొని గంగలో దిగండన్నాడాఖరికి.

మీనా—మనడబ్బు రాబట్టి, వడ్డీకివేసి, ఏ నెలవడ్డీ ఆ నెల మనకిచ్చేస్తానన్నాఁడు కాదమ్మా?

సర—అవునలాగే అన్నాఁడు. డబ్బు రాబట్టాడు. తనేపుచ్చుకున్నా నాడబ్బన్నాడు. వడ్డీ తనే యిచ్చేస్తానన్నాడు. ఆఖరికిలా చేశాడు.

మీనా—వరహాలుగారిని డబ్బెందుకు తెప్పించ మన్నావే అమ్మా?

సర—వాఁడీయధాన్ని పెట్టుకుంటాడని ఎవరికి తెలుసును? ఏదో అవస్థలో ఉన్నాము. చేతనైన సాయం చేస్తాఁడనుకున్నానుగాని—

మీనా—ఈవరహాలుగారెవరేఅమ్మా!

సర—ఏమో ఎవఁడో! మీనాన్నగారిదగ్గర కొస్తుండేవాడెప్పుడూను! ఏదో వ్యవహారముంది, దానికి సలహాఏమిటండని అస్త, మానూ, మీనాన్నగారిని వేపుకుతింటుండేవాడు. ఆయన స్నేహాన్ని బట్టి మన కుపకారం చెయ్యడా అనుకున్నాను.

మీనా—పోనీవే అమ్మా! ఇంతకు మనడబ్బు ఒకరు తిన్నారుగాని, ఒకరిడబ్బు మనం దినలేదు!

సర—ఒకరిడబ్బెపుడు మనకక్కరలేదమ్మా! మనదిమనకుంటే చాలు.

మీనా—ఇంక మనము బతకడమెలా అమ్మా?

సర—(మిక్కిలి విచారించుచు) ఎవరింటనైనను వంటచేసి కాలోచితము గడుపుకొందము.

మీనా—అమ్మా! వద్దు. నువ్వు శ్రమపడవద్దు. యీ ఘటం ఇల వెళ్ళిపోవలసినదే. ఇంతకూ ఈ అభాగ్యతమాది. నాది నా చెల్లెలిది మేమిద్దరము ముష్టెత్తి నిన్ను పోషించుతాము. నువ్వుగుమ్మం కదల వద్దు.

సర—అయ్యో, వెఱ్ఱితల్లి! మీరిద్దరు ముష్టియెత్తెదరా? (అని శోకించుచుండును)

మీనా—

సీ. యాచించుటొకనాటి ♦ కపకృతికాదు; త
ల్లిరో! నీతిగల్గి చ ♦ రింపవలయు,
కూడులేక చెడరు ♦ గుణములేక చెడుదు
రన్ననార్యోక్తినీ ♦ వరయ వొక్కొ?
దుఃఖింపకుము తల్లి ♦ దుర్దినములునిల్చి
కాపురముండవె ♦ కాలమందు
లక్షాధికారియా ♦ భిక్షాధి కారి త్రి
టిలో, నెవరుదాట ♦ గలరు కర్మ?
గీ. నీదు నాశీర్వచనముండ ♦ నిశ్చయముగ
బొట్ట పోషించుకోనలేక ♦ పోము! మడులు,
మాన్యములు లేకపోయిన ♦ మానెగాని
మాతరో! మధూకరమెత్తి ♦ మనెదమింక!

లలి—అమ్మా! ఆకలేస్తుందే!

సర—తల్లీ! నీకాకలేస్తున్నదా? అయ్యో! నీకెక్కడనుం తెచ్చిపెట్టగలనన్నము? నిన్నటినుండి ఎక్కడను అప్పుగూడ పుట్టుట లేదే! (అని ఏడ్చుచుండును)

మీనా—అమ్మా! నీవేడ్వవలదు. నీవు నన్నాశీర్వదించి పంపుము. చెల్లికీక్షుద్బాధ నొక క్షణములో దీర్చివైచెదను.

సర.—పువ్వులమ్మినయూరనే కట్టెలమ్మవలసి వచ్చినదా తల్లీ! అయ్యో! వరహాలుగారు! మీరెంత కఠినహృదయులు? నాపాపి పాపల దైన్యస్థితినైన మీరు పాటింపక పోయిరిగా! తండ్రిచావు పిల్లలగతి యేమగుననియైన మీరు విచారింపకపోయిరి.

మీనా.—అమ్మా! వరహాలుగారి ననవలసిన పనిలేదు. భగవంతుఁడు మనలను గష్టపెట్టదలచి యిట్లొనరించుచున్నాడు. కావున నాతని యాజ్ఞలకు బద్ధులమై మనము సంచరింపవలసియున్నది. ఈతకు మించినలోతు గోచికి మించిన దారిద్ర్యము లేదుకదా? తల్లీ! నాకు సెలవిచ్చి పంపుము.

సర.—మరియొకసారి వరహాలుగారి కడకుపోయి వడ్డీసొమ్ము సేకరించుటకై ప్రయత్నించి చూచెదను. ఇప్పుడును అతడు మునుపటి సమాధానము చెప్పినచో నా వెనుక నీవు భిక్షాటనమునకై పోవచ్చునులే తల్లీ!

మీనా.—నీకేల నీపిచ్చి అమ్మా! అతఁడు ఇప్పుడుకాదు మరెప్పుడును, ఆ సమాధానము చెప్పుచుండును. మనము అనాథలము. అతని నేమి చేయజాలమని యాతఁడెరుగును.

సర.—మీనా! నీ వెట్లు యాచించి చెల్లెలికన్నము తెచ్చెదవు?

మీనా.—బాబయ్యగారు చిన్నప్పుడు పాటలు నేర్పిరి కదటే అమ్మా! అవిపాడుకొనుచు వీధులంట పోయెదను. ఏదయామయుఁడైన నొక కానిడబ్బు యిచ్చును. ఏయిల్లాలైనా గుప్పెడు నూకలు గాని పట్టెడన్నముగాని పెట్టును.

సర.—అయ్యో! ఎంత పాపకర్మమే తల్లీ! బాబయ్యగారు నీకు చిన్నప్పుడు నేర్పిన పాటలీవిధముగా బనికి వచ్చుచున్నవా? వలదు. నీవు యాచనమునకుఁ బోవలదు.

మీనా—అమ్మా! నీవు భోజనముచేసి మూఁడురోజులైనది. నేనును చెల్లాయియు నిన్నరాత్రినుండి అన్నము తినలేదు. మొన్న రాత్రినువ్వు అప్పుతెచ్చి వండినబియ్యం మాకిద్దరకును సరిపోయినది. నీవు అసలే తినలేదు. ఇలా అన్నముమానుకొని నిత్యోపవాసములు చేయుచు ఎన్నాళ్ళు జీవించి యుండగలము?

సర—నీవుచెల్లెలిని గనిపెట్టుకొని యుండుము. నేను యాచించి తెచ్చెదను.

మీనా—తల్లీ! నీవుపోవలదు! నేనేపోయెదను! నామాటకడ్డు చెప్పవలదు.

లలి—అమ్మా! ఆకలే!

సర—మీనా! పోయిరమ్మా!

మీనా—(తల్లికినమస్కరించుచు)అమ్మా! పోయివత్తునునీవు విచారింపముకు.

సర—(శోకించుచుండును)

(తెరపడును)

## నాల్గవరంగము

[ప్రవేశము మీనాక్షి]

ప్రదేశము వీధి

2 అనుబంధము

మీనా—(భిక్షుకురాలివలె జోలితగిలించుకొనిపాటలు పాడుకొనుచుఁ బోవుచుండును)

(మార్గమునయెదురైన వారొక కానిడబ్బు, పాతబట్ట మున్నగునవి యిచ్చిపోవుదురు. తుదకు ప్రవేశము కృష్ణశాస్త్రి.)

కృష్ణ—(ఆగి, పాటలు పాడుచున్న బాలికను మఱిమఱిచూచి) అమ్మాయి! ఒకసారి యిటురమ్మా! నీతో కొద్దిగ మాటాడవలసి యున్నది.

మీనా—తండ్రీ! నేను యాచన ముగించి సత్వరము యింటికి పోవలసియున్నది. అచ్చట నాతల్లియు చెల్లెలును క్షుద్బాధాపీడితులై నాకొరకు ఎదురు చూచుచుందురు. కనుక నాకు వేగము సెలవిచ్చి పంపుడు.

కృష్ణ—మీ యిల్లెక్కడ అమ్మాయి?

మీనా—మాకిల్లుకూడ కలదాతండ్రీ! అయ్యో! మీకేమని విన్నవించుకొందును?

కృష్ణ—ఏమి మీకిల్లులేదా? (అని యించుక నాలోచించి) నీవు బ్రాహ్మణబిడ్డవలె గాన్పించుచున్నావు. నీవు యాచించనక్కర యేమికలైను?

మీనా—తండ్రీ! మా నాయనగారు చనిపోయినారు. మా యమ్మయు, నా చెల్లెలు, నేను మాత్రము మిగిలియున్నాము. మాకుం గల స్వల్పధనము నమ్మకద్రోహముచేసి యొక పెద్దమనిషి యపహరించియున్నాడు. ఉపాధికి వేరొక మార్గములేక కొసకుయాచించుచు బొట్ట పోషించుకొనుచున్నాము.

కృష్ణ—మీ నాయనగారేమి పని చేయుచుండెడివారు?

మీనా—లేబరాఫీసులో గుమాస్తాగా నుండెడివారు.

కృష్ణ—అయన పేరు?

మీనా—పరబ్రహ్మముగారు.

కృష్ణ—ఓహో! పరబ్రహ్మము గారమ్మాయివా? తెలిసింది. తెలిసింది. ఇక చెప్పనక్కరలేదు. పాపము! పరబ్రహ్మము బహుపేద వాడు. జీతము చాలక చాలతంటాలు పడుచుండెడివాడు.

మీనా—అయ్యో! మానాయనగారిని తమ రెఱుగుదురా!

కృష్ణ—ఓ, ఎఱుగ కేమి! (అని యాలోచించుచు) అమ్మాయి ఎవరో ఒక పెద్దమనిషి నమ్మిక ద్రోహము చేసి మీ స్వల్పధన మపహరించి యున్నాడంటివి! ఆపెద్దమనిషి ఎవరు ?

మీనా—బాబూ! తవ్విపూడ్చుకొనుటవలన నేమి ప్రయోజనము ! నాకు సెలవిచ్చి పంపుడు. నేను తడయక యింటికి పోవలయున్నది.

కృష్ణ—అమ్మాయి ! నీ పేరెవరు ?

మీనా—మీనాక్షండి !

కృష్ణ—నీకుఁ బెండ్లయినదా ?

మీనా—(లజ్జ నభినయించి) లేదండి.

కృష్ణ—పెండ్లి ముచ్చట చూడకుండగా పరబ్రహ్మము చ పోయెనా ?

మీనా—అవునండి.

కృష్ణ—పాపము ! ప్రాప్తము లేకపోయినది.

మీనా—అయ్యా ! తమరెవరు ?

కృష్ణ—నేనొక అనాథాశ్రమమునకు సెక్రటరీని. అనగా కార్యదర్శిని.

మీనా—అట్లనా ! చిత్తము ! సెలవు తీసుకొందును. (అని నమస్కరించును)

కృష్ణ—అమ్మాయి ! వెళ్ళెదవుగాని !

మీనా—(ఆగిపోవును) ఏమి తమయాజ్ఞ ?

కృష్ణ—నీవును, నీ చెల్లెలును మా యాశ్రమములో చేరవచ్చును.

మీనా—మా అమ్మో ?

కృష్ణ—మీయమ్మ చేరకూడదు.

మీనా—అయ్యో, మా అమ్మ లేకుండ మేము చేరగలమా! మా అమ్మ బెంగపెట్టుకొనదు ? మేము బెంగపెట్టుకొనము ?

కృష్ణ—అది అనాథాశ్రమము కాని, విరంతువులశాశ్రమము కాదు. మీ అమ్మ బయట నెక్కడనో వుండవచ్చును. కావలసిన యెడల నిత్యమువచ్చి మిమ్ములజూచి పోవచ్చును. నీవును నీ చెల్లెలును చాల సుఖింపగలరు!

మీనా—శ్రీ! మాతల్లి జీవించియుండునంతకాలమా మెకష్ట నిష్ఠురములలో బిడ్డలమగు మేము పాల్గొనుచుండవలెను. కాని యామె నొంటిగా విడిచి మేము సుఖించుట న్యాయమా?

కృష్ణ—వెఱ్ఱిపిల్లా! నీవు లోకానుభవము చాలనిదానవుసుమా ఇదిగో చూడు!

సీ. భోజనం బిడుదురు ♦ ముప్పూట, యాచింప
నక్కఱ లేదింక ♦ హాయిగాను;
పాఠశాలకలదు ♦ బాలికామణి! విద్య
నభ్యసింపగవచ్చు ♦ హాయిగాను
"ఊలుకుట్టును" నేత ♦ యుబుసుపోవని వేళ
నలవఱ్చుకొనవచ్చు ♦ హాయిగాను
ఒడలునిండిన బట్ట ♦ కడుపు నిండినతిండి
యాటపాటలుగల్లు ♦ హాయిగాను

తే. గీ. వారమున కొకసారి య ♦ భ్యంగనంబు
నెలనెలకు బిండివంటలు ♦ సెలవుదినము
లందునూరి వెలుపలవా ♦ హ్యాళి తనరు;
తప్పక సుఖయింతువు నీవు ♦ తరుణి! వినుము.

మీనా—మాతల్లి కష్టించుచుండ మేము సుఖించుటయా?

కృష్ణ—మీతల్లినిమాత్రము కష్టింప నిత్తునా? ఆమెకు దగిన యేర్పాటు లామెకు జేతును!

మీనా—అయ్యా! తమరు ఆపదోద్ధారకులవలె కాన్పించుచున్నారు! నా నమస్కృతులివియె గ్రహింపుడు! మీ యాశ్రమము జేరు విషయములో మాయమ్మ నడగవలసి యున్నది.

కృష్ణ—అవును. అమ్మనడుగుము! నీ వడుగ నక్కరలేదు! నాకు నడిగెదను. కాని, మీ యిల్లెక్కడనో చెప్పవైతివి?

మీనా—చిన్నబజారుదగ్గర ఒక సేనాపతులపంచపాళీలో న కున్నాము. రెండు నెలలనుండి అద్దియడము లేదని ఆసేనాపతి మము లను పొమ్మనుచున్నాడు!

కృష్ణ—సరే, నేను నీవెంటవచ్చి నాతని కద్దె నిచ్చివేతును మీయమ్మతో మాటలాడుదును! మిమ్ములం దోడ్కొని పోదును

మీనా—చిత్తము. మా మూలమున మీరెంత శ్రమపడ చున్నారో పాపము!

కృష్ణ—శ్రమపడడ మేమిటి? నా యుద్యోగమే యిది! ప పోవుదము!

(అని పోవుదురు)

—*—

## అ యి ద వ ర ం గ ము

[ప్రవేశము : వరహాలుగారు క్యాషుపెట్టెదగ్గర కుర్చీ వేసుకొని కూర్చుందురు. అంత సరస్వతమ్మ లలితను జంకనెత్తుకొని ప్రవేశించును]

ప్రదేశము: కాఫీహోటలు

సర—(నమస్కరించుచు) వరహాలుగారు! తమ దయకొ కెదురుచూచుచు వచ్చియున్నాను! పోనిండు, అంతయు నొక్క మారుగా నీయలేకున్న కొంతైనను ఇచ్చి పంప ప్రార్థింతును. చా యిబ్బంది పడుచున్నాను తండ్రీ!

వర—ఏమిటమ్మా! ఏలినాటి శనిలాగ పట్టుకొన్నావు! ఏది బాపతు వచ్చినప్పుడు నేనే చూసి పంపించేస్తాను! నువ్వు వెళ్లు వెళ్లు తల్లీ! [illegible]!

సర — వరహాలుగారు! పిల్లలు అన్నము నిన్న రాత్రినుండి తిన లేదు! నామాటసరే! ఈ చంటిపిల్ల 'ఆకలే అమ్మా' అని రాత్రి నుండి రొదసేయుచున్నది. నాకడుపు తరుగుకొని పోవుచున్నది. పెద్ద పిల్ల ఎవరినైన యాచించి కొన్నిడబ్బులు కాని పట్టెడన్నము కాని సేకరించుకొని వత్తునని చంకను జోలి తగిలించుకొని పోయియున్నది. పాపాత్మురాలను ఈపాడు దృశ్యములు చూచుటకు జీవించి యున్నాను కాబోలు!

వర — చేసుకున్నకర్మ ఊరికేపోతుందా? ఏజన్మలోనో ఎవరి నోటిదగ్గర అన్నమో పడగొట్టారు. "ఈ జన్మలో యిలా అనుభవిస్తు న్నారు. ఎవళ్ళప్రారబ్ధాని కెవరుకర్తలు? వెనక, ఒక రాజుగారికొక కూతురుండేదట! గదిలో గోడకి గూడులు చేసుకొని, వాటిలో బియ్యము తానేపోసుకొని, ప్రతి గూటిదగ్గరకు పోయి "బిచ్చ మెయ్యండమ్మా" అని అడుక్కొన్నట్టు నటించి, ఆ గూళ్ళలో బియ్యము ఒక సంచిలో పోసుకొనేవట! ఏమిటి, రాజుగారి కూతురి కేమిలోటు? అలా అడుక్కొనే యోగ్యత వుంది దాని ముఖాన్ని!

సర — మంచిసాటువేతీసుకొచ్చారు తండ్రీ మాది మాకిచ్చుట ముడిమాన్యము లిచ్చుచున్నట్లున్నదే! నేను మీ సొమ్మేమన్నా యియ్యమన్నానా? నాదినాకు పారెయ్యమన్నానుగాని!

వర — నేను యిచ్చేదాకా వుండగలిగితే ఉండు; లేకపోతే నువ్వు ఏంచెయ్యగలుగుతావో అదిచెయ్యి. నేను నీసొమ్ము నాదగ్గర అసలే లేదనడములేదు. నేనిచ్చిందాకా వుండమంటున్నాను.

సర — ఆ సొమ్మేవరిమీందనైనా పారేస్తే ఏనెలవడ్డీ ఆనెల వస్తూంటుంది. అదిపెట్టుకొని జీవించొచ్చు, భూమిమీందా, యిళ్ళ మీందా పెట్టే ఆ తంటాలు మీరు పడలేరని మొదట్లో నాకు మీరు చెప్పలేదండీ వరహాలుగారూ!

వర—అవునమ్మా చెప్పాను నిజమే! ఒకరి కెవరికైనా ఆ సొమ్మిస్తే అసలే పోతుందని, నేను వాడుకున్నాను. ఈ వ్యాపారం మీద పెట్టాను. వ్యాపారంలో ఉత్త! అన్నీ నష్టాలు! ఇందులో పోటీలు! సొమ్ముసరిగా వసూలు కావడములేదు! మరేంచెయ్య మన్నావు? చావమన్నావా యేమిటి?

సర—మీరు పెద్దమనుష్యులూ, నన్యాయము చేయరను కొని నమ్మాను! నమ్మినందుకు నాగొంతుక కోశారు?

వర—ఏవమ్మాయి! మాటలుఖర్చు చెయ్యొద్దు చెప్తున్నాను విను!

సర—ఏమి మాటలు ఖర్చు చెయ్యొద్దు? నావద్దిడబ్బులు నాకు పారెయ్యండి! అసలుమాట ఆలోచిద్దాము ఆనక!

[లోనినుండి ప్రవేశము పాలమనిషి]

పాల—(అట్టహాసముగా వచ్చి) ఏటోలమ్మా! మాంపెద్ద పిండీ గుండా అయిపోతున్నావూ? సెప్తున్నాడా! ఆబ్బేమ్మకు నాసిచ్చిం దాకా ఉండమని.

సర—నీవెవరవు? నేను నీతో మాట్లాడుటలేదు. తెలుసునా?

పాల—నానెవరినా? నానే, నీకు డబ్బిచ్చేదాన్ని. అది గెహిం చుకో ముందు.

సర—శ్రీరామచంద్ర! ఎంతకష్టపెట్టుచున్నావయ్యా! తండ్రీ! నాబిడ్డలపాట్లు నన్నేడుపించువారి కెప్పటికైనా కలుగునా?

పాల—ఏటీ నీబిడ్డలపాట్లు మాకు గలగాలా?

వర—ఎందుకమ్మా! అనవసర ప్రసంగము? వెళ్ళిపొమ్మ న్నానా లేదా?

పాల—మాపెద్ద బిడ్డల్ని కనేశావు? అంత డబ్బు లేనోళ్ళు పిల్లల్ని కమకోడ మెందుకు?

సర—అమ్మా! నీకు నమస్కారము! డబ్బులేనివాళ్ళు పిల్లల్ని కనుకోవడము తప్పని నాకు తెలిసినదికాదు క్షమింపుము. మీరెక్క-

దనోచూచి మాబాకీ ఎత్తిపెట్టివేయుడు. నాకు వడ్డీ అక్కరలేదు సడ్డీ అక్కరలేదు. అసలిచ్చివేయుడు. అదిమూర్చుకొని తిందుము. అది మైపోయిన తరవాత "హరాహరా" అని ఏనూతిలోనో గోతిలోనో దిగుతాము.

పాల—ఆ దిగడ మిపుడే దిగకూడదు?

సర—వరహాలుగారూ! చూశారా, ఆమనిషినోటంట ఎలాటి పరుష వాక్యములువచ్చుచున్నవో!

పాల—ఏటి! ఆ మనిషా!

సర—మటి ఏమనవలయునో నన్ను తెలిసినదికాదు. పోనీ ఆ అమ్మగారినోటంట...

పాల—ఇదిగో, ఇలాటి దానివి కనకనే భగవంతుడు అలా చేశాడు. లేకపోతే నాతల్లో! కిందపెడ్తేపంటలు పైనపెడ్తే వానలు వుంటాయా?

సర—అమ్మా! నావల్ల ఏమితప్పుకనిపెట్టావు? ఇలాటిదానివి కనకనే, భగవంతుడలా చేశాడని యేమిటేమిటో అంటావు నీవు?

పాల—ఇదిగో నువ్వు అనొద్దునన్ను!

వర—ఎందుకమ్మ సరస్వతమ్మగారు? "అని అనిపించుకోవడం అత్తా నీవ్రాతాలని" వెళ్ళవమ్మానువ్వు. ఏదోబాపతు వచ్చినపుడు నీబాకీ ఎత్తిపెట్టేస్తాను.

సర—అంతవరకు మేము బతకడమెలాగతండ్రీ? పోనీ మాకింత అన్నంబట్టి పెట్టండి యీలోపున మీరుమాకు వడ్డీ యీ యనక్కర లేదు. అసలివ్వగలిగితే యిద్దురుకాని లేకపోతే మానెద్దురుకాని తర్వాత.

పాల—కుండెడువార్చి ఎట్టండ్రా పాపము కూకోని తింటాది.

సర—తల్లి నేను కూర్చుండితినను! కావలసినచో మీకుబిడ్డలన్
ండి మున్నగునవి దబ్బి పెట్టెదను.

పాల—ఎల్లా నువ్వు దబ్బక్కరలేదు. నానే దబ్బుకోగలను. నువ్వు పాదమెట్టావంటే తల్లో యిక అడగక్కరలేదు. ఈ యాపారం నలేఉండదు నీ యేడుపే తగిలింది! మా యాపారం అపుడే నీళ్ళు రుతోంది.

సర—

3. వంతదొలంగియుండుడు! య ♦ భాగ్యమునాయది మీది కాదు। నే
నెంతటి భ్రష్టురాలనయి ♦ హీనత నొందినగాని, రాను మీ
చెంతకు; కాని, మానవులా ♦ చిత్రము! మీరగలు భ్రష్టులౌచు నా
చెంతకు రాగ కల్లు నత ♦ శేషముగా సమకూర్చి పంపెదన్.

(తెరపడును)

# భాగ్యరేఖ

* * *

## ద్వితీయాంకము

### ఆరవరంగము

ప్రదేశము - రాజబాట

[ప్రవేశము లలిత నెత్తుకొని సరస్వతమ్మ విచారగ్రస్తురాలై పోవు చుండగా మీనాక్షి కృష్ణశాస్త్రిలు ప్రవేశింతురు]

మీనా—(సరస్వతమ్మను జూచి) అమ్మా! ఎక్కడికి కెళ్ళావే? పేటంతా వెదుక్కుంటున్నాను.

సర—వరహాలుగారి దగ్గర కెళ్ళాను. మరోమాటు అడిగి లేదనుపించుకొద్దామని.

మీనా—ఏమైనా యిచ్చేరే వరహాలుగారు ?

సర—ఇచ్చేరు చేతులుకాళ్ళూను. వాడిముఖంవాడిచ్చేదేమిటింక! అయిపోయింది! ఆఆశకూడ పూర్తిగాతీరిపోయింది! ఇంకవాని గుమ్మమువంక తొంగి చూడవలసిన పనిలేదు.

మీనా—అసలు బాకీ వుందంటాడా లేదంటాడా అమ్మా!

సర—ఏమంటే ఎందుకు? వదిలెయ్యి ఆసంగతి! నువ్వెళ్ళినపని యేమి జరిగింది ?

మీనా—నేనలా వెళ్ళడము ప్రారంభించాను. డబ్బులుకొన్ని కొందరిచ్చారు, ఇంతలో యీశాస్త్రిగారు నీతో ఏదో మాటాడాలని నన్ను యిల్లు చూపించడానికి కూడారమ్మని తీసుకొచ్చారు.

వారేదో యనాథాశ్రమానికి కార్యదర్శులట. అందులో నన్నూ చెల్లా యిని చేరమంటున్నారు.

సర—(కృష్ణశాస్త్రినిఁ జూచి) బాబూ! నమస్కారమండి. ఆ ఒక్క ప్రాణము "హరీ" యనేసరికి మాబ్రతుకిలావచ్చిందండి (అని ఏడ్వ ప్రారంభించును)

కృష్ణ—అమ్మా! ఏడ్వవలదు! కష్టములు మనుష్యులకు రాక మ్రానులకు రావు. ముందు వెనుకలు గాని యందఱునొకప్పుడు మర ణింపవలసినదే!

మీనా— అమ్మా! నాన్నగారీయనకు తెలుసునటే!

కృష్ణ—అవును తెలుసును, పరబ్రహ్మమును నేనెఱుగుదును.

సర—పాపము! ఆయన బ్రతికున్నపుడు మామూలాన్ని ఆయ నొకనాడు సుఖించి యెరుగరు.

కృష్ణ—దారా పుత్త్రాదులతో పడుకష్టములు సుఖముల వంటివేకదా?

సర—ఈకసుగాయల నిద్దరిని ఆధారము చేసుకొని బ్రతుకు నేను వెళ్ళిపోతున్నాను. నాపైము అయిపోయింది అన్నట్లుగా వెళ్ళి పోయారు.

కృష్ణ—అమ్మా! విచారింపవలదు. ఎంత యేడ్చినను చనిపోయి నవారు బ్రతికి రారుకదా!

మీనా—అమ్మా! ఏడ్వకే!

సర—(కళ్ళు తుడుచుకొనుచుండును)

కృష్ణ—తిరువాయి సంగతి, అమ్మా! మీ ప్రస్తుత పరిస్థితు లన్నియునమ్మాయివల్ల విన్నాను. తలచుకొన్నకొలది చాలాదుఃఖము నాకను కలుగుచున్నది. నేనొకవుపకారము మీకుచేయుగలను, అది అమ్మాయికి చెప్పిచూచాను. చిన్నపిల్లగదా ఇంతకు ఏమీ తెలియని తనము. పెద్దలు మీరున్నారు. మీతో ముచ్చటించి నచ్చచెప్దామని వచ్చాను.

సర—చిత్తము. నాకు తమరువేరే ఏమీనచ్చచెప్ప నక్కర లేదు. ఈపిల్లలు నాపిల్లలుగారు, తమపిల్లలనుకోండి వాళ్ళు అనో్నదకాల కిబ్బంది పడకుండావుండే వుపకారమేదైనా చెయ్యండి. సంతోషిస్తాను.

మీనా—చెల్లాయిని నన్నుఁ జేర్చుకుంటారటే. నువ్వింగ రాకదట! నిన్ను జేర్చుకోరఁట!

సర—పోనీ అమ్మా! మీరిద్దరూ బాగుంటే! నేను బాగున్నట్లే!

మీనా—మరి, నువెక్కడుంటావేలమ్మా?

కృష్ణ—(సరస్వతమ్మగారి నుద్దేశించి)మీరు మాయింట్లో వుండొచ్చు! మీకు గావలసిన యేర్పాటులు నేను చేయిస్తాను!

సర—నా కేమి ఏర్పాటులు గావలయును తండ్రీ! ఇంత మహోపకార మొనరించువారు, మీ పిల్లలకు చాకరీచేయుచు మీ యింట రోజులు వెళ్ళబుచ్చుకొను చుందును. నాబిడ్డలు వేళపట్టున నింత అన్నము తినుచున్న నేను తినుచున్నట్టే భావించెదను!

కృష్ణ—పరవాలేదు! వచ్చెయ్యండి నాతో! పిల్లలు చాలా సుఖిస్తారు! చదువుకుంటారు! మంచి సంబంధాలు వస్తాయి! అపుడు ముడిపెట్టేసి వాళ్ళ అత్తారిళ్ళకు వాళ్ళని పంపించెయ్యవచ్చు! కన్నందుకు మీ ఋణము, యింతో అంతో కొన్నాళ్ళయినా పెంచినందులకు మా ఋణము తీరిపోతుంది అంతటితో!

సర—ఇంతో అంతో ఏమిటి తండ్రీ! వాళ్ళ భవిష్యత్తంతా మీమీదే ఆధారపడివుంది! అకదాన్ని నేనేమి చేయుగలను?

కృష్ణ—ఇంటిఅద్దె ఏమాత్రమో యివ్వాలట! అమ్మాయి చెప్పింది! ఎంత అది?

సర—రెండు నెల లద్దెయీయవలెనండి! మూడు రూయలు!

కృష్ణ—(మనీపర్సు తీసి) ఇదిగో మూఁడు రూపాయలు అద్దె ఇచ్చేసి సామానుఉన్న కాటికి సర్దెయ్యండి. ఇంతిలో బండి తీసుకొస్తాను!

సర—సామానేమి విశేషంగా లేదండి. బండి అనవసరము మేము మూటగట్టుకొని తీసుకొని రాగలము ఏవో కొన్ని బొళ్ళ గిన్నెలు మాత్రమున్నాయి?

కృష్ణ—అవే చాలు మీరు మోసుకొనిరావడమేమిటి? బండి తీసికొస్తాము. ఇంతలో పోయినదేమున్నది?

సర—మా మూలాన్ని తమకు శ్రమయేకాకుండా వ్యయము కూడా అవుతోంది?

కృష్ణ—పరవాలేదు! అవునుకాని, వరహాలుగారు, బాకీ అనుకుంటున్నా రిందాక వరహాలుగా రెవరు? ఎంత బాకీవున్నాడు? ఏమంటాఁడతను?

సగ—ఇన్సూరెన్సు ఈపిల్లలు తండ్రి ఒక వెయ్యిరూపాయలకు చేశారు. ఆయన పోగానే, మాకేదో మేలు చెయ్యడానికి వచ్చినట్టు వచ్చి ఆపట్టాలు నా దగ్గరనుంచి పట్టుకుపోయి ఆసొమ్ము తెప్పించి కాఫీహోటలు పెట్టుకున్నాడావీధిని. వడ్డీ ఎప్పటి దప్పుడు ఇచ్చేస్తా నన్నాడు మొదట్లో. ఇప్పుడు వడ్డీ లేదు. అసలూలేదు, నే నిచ్చిన దాకావుంటే వుండు లేకపోతే పొమ్మన్నాడు. అతనో గొల్లమనిషిని చేరదీశాఁడు. దానికి కూడ కోపమొచ్చింది నామీఁద.

కృష్ణ—ఆ వీధిని క్రొత్తకాఫీహోటలు బ్రాహ్మఁడా! సరేతరవాత ఆలోచిద్దా మతనివిషయము! మీరు సర్దుకోండి ముందు, నేను బండి తీసుకువస్తాను (అని పోవును)

## అనుబంధము 5

సర—
మీనా— } వెంట బోయెదరు.

## ఏడవ రంగము

ప్రదేశము : కాఫీ హోటలు లోపలి భాగము

[ప్రవేశము : పాలమనిషి, కుర్ర]

కుర్ర——(పాలమనిషి నుద్దేశించి) ఇదిగో! ఊరమ్మా! నువ్వేమో తెలివైన దాని వనుకుంటున్నావు కాని వరాలుగారు నిన్ను బుట్టలో పెట్టేస్తున్నాడు!

పాల——అదేటి సెప్పవు?

కుర్ర——ఏటిసెప్పను! దీపం వుండగానే యిల్లు చక్కబెట్టుకోవడం అంటారు అది విన్నావా ఎప్పుడైనా?

పాల——ఇన్నాను!

కుర్ర——అద్దది!

పాల——అంటే! ఏటి!

కుర్ర——ఇల్లు మనపేరుంది, సామాను మనపేరుంది, అని పొంగి పోతున్నావు నువ్వు. ఆయన దోవేదో ఆయన చూచుకుంటున్నాడు! ఇలా ఒక ఏడాది నువ్వూరుకుంటే, మరోయిల్లు కట్టాను వరాలు, మరో కాఫీహోటలుకూడా పెడ్తాడు ఏమనుకున్నావో?

పాల——నాకు తెల్దు ఆమాయ మర్మం ఉన్నా! అలాగా, రాని యాల? బొడ్డుకొంగులో సెయ్యట్టి నిలబెట్టేస్తాను!

కుర్ర——నేను చెప్పానని చెప్పకుసుమా! మీరూ మీరూ బాగానేవుంటారు. మధ్యను నా ఉద్యోగం వూడ్తుంది!

పాల——నానెందుకు సెప్తాను! ఏటో కూంతగేవం తెచ్చుకో ఎట్టిముండా అని నాకు మేలు సెప్పావు కాని!

కుర్ర——అలాగైతే ఇంకోరహస్యంవుంది! మరి చెప్తాను ఎవరితోటీ చెప్పవంటే!

పాల—సెప్పను సెప్పవయ్యా బేమ్మడా! ఏటీ వుద్యోగానికి భయపడ్తావు! నానిత్తాను నీ కుద్యోగం! ఈ హోటలే నీపేర రాసేస్తాను కావలిస్తే!

కుక్క—అంతమాటన్నావు చాలు! అదేపదివేలు! లంగాపేటలోకి ఒక సానొచ్చింది! దానింటికి పోతున్నాడు రోజున్నూ! బాకీలు వసూలు చేసుకొస్తానని మధ్యనాళ్ళ పోతుంటాడే దానింటికే!

పాల—అమ్మబుచ్చిగా! నాను సాలాను కాదుకాబోలు నీకు! బాకీలుకే ఎల్తున్నా డనుకుంటున్నాను! అందుకే, అమ్మకాలు లేవు, బాకీలు వసూలు కావడము లేదంటాడు! రోజూను! ఒచ్చిందంతా ఒట్టికెల్లి దానిఎదాన్ని ఎట్తున్నాడు కాబోసు! కిందటినెల్లో గాజులు తాకట్టెట్టి రంగనాయకులు వారంటు తీర్చేసానా? అది నువ్వెరుగుదువా? నువ్వు కర్ఖారా చూశావా? ఈనెల్లో అప్పుడే 50 రూపాయలైందట బాకీ. చూశావామరి? ఇలా కొంప గుల్ల చేసేస్తుంటే, ఆడదానిని నా నెక్కడనుండి తేను?

కుక్క—సరిగా వ్యాపారము చేసుకుంటుంటే, నష్టం ఎందుకొస్తుంది? చూడడంలే దక్షిణాదివాళ్లు ఎలా లాభాలు తీస్తున్నారో! హోటేలంటే, ఏమిటి, సగానికిసగం లాభమే కాదు?

పాల—ఆడిపని నానుజాగ్రత్తపెడ్తాను కాని, ఇదిగో నీ కిస్తే నువ్వు చూసుకుంటావా యీహోటేలు? అది సెప్పముందు!

కుక్క—ఓ! దంటికొట్టి మూండుపాటాలు మీద వరాలుని గుమ్మం కదలించు! ఎలాచేస్తానో వ్యాపారం చూద్దుగాని! నోటితో చెప్పడ మెందుకు?

పాల—సరే! నువ్వాడుకో! ఏమొంగ సట్టుఎల్లి నీపని చూసుకో నానాడిపని సెప్తాను!

కుక్క—నేను చెప్పానని చెప్పకుసుమా?

పాల—నాను కజ్జముండనేటయ్యా అన్నిసార్లు చెప్తున్నావు.

కక్కు—కుట్రదానిపని కాదు! "జాగ్రత్తాభయంనాస్త"న్నాడు చూడు! (అని లోనికి పోవును)

పాల—(ఒంటరిగా) ఈశికి ముండ కావలిసొచ్చిందా మళ్ళీను! మాసెడ్డ మొగాడని! రానీ రానీ, ఈయాల ఏదో తేలిపోవాలి! అండైనా వుండాలి! నాసైనా వుండాలి!

[ప్రవేశము : వరహాలుగారు]

పాల—(వరహాలుగారినిచూసి) ఇదుగో బ్రేమ్మడా! నాగుమ్మం ఎక్కొద్దు యీయేలనుంచి!

వర—అదేమిటేవు? అలా అంచున్నావు?

పాల—నీటక్కరి తీసెయ్యి నాదగ్గరనుంచి! ఏటి తెల్దు ఎదవ ముండ ననుకున్నావు! నాకన్నీ తెలిసాయిలే!

వర—ఏమిటేవు ఏమి తెలిసింది? తెలియడానికేముంది తెలగపిండి?

పాల—తెలగపిండా! అలాగే! తెలగపిండితిందుగాని యీయేల నుంచి, యెర్రా! ఈహోటేలు నాది సామాను నాది, యిల్లునాది, నువ్వాట్టి నవుఖరివాడివి, నీనవుఖరీ తీసేస్తాను. నానింకోకడ నెట్టుకోని యాపారం నడిపించుకుంటాను.

వర—హాసిముండా! అనేశావు నాల్గుముక్కలాఖరికి! నేనను కుంటూనే వున్నాను! కాని నీమాయల్లో నేను పడిపోయాను. పాపము! ఎందరో చెప్పుకొచ్చేరు! అదేమిటిరా అలాటిపని చేశే సావు! ఆముండ చెడ్డది! ఏవేళకేమి బుద్ధిపుట్టుందో! నీజాగ్రత్తలో నువ్వుండకపోతే ఎలాగని! కాని, విన్నాను కాను. ఇదిగో విననందుకు ఫలమిది! స్థలభాండ విసర్జనము! సరేలే, ఇల్లునీది, సామాను నీది, హోటేలునీది, నేను వెళ్తున్నాను. కాని ఆఖరికినువ్వు పుచ్చిపురుగు లోడిపోతావు! శవదహన సంస్కారము చేసెవాళ్ళులేక, మ్యునిసిపల్

పాకీవాడు నిన్ను చెత్తబండిలో వేసి తీసుకొనిపోతాడు. ఫలానినాడు అన్నావు అనుకుందుగాని!

పాల—లెంపకాయలు తినగలవు ఎల్లు! నాను పుచ్చి పురుగు లోడిపోతాను! నువ్వు పువ్వులరథం ఎక్కి ఎల్లిపోతావు స్వర్గానికి పాపం! ఆదిక్కు మాలోళ్ళ ఎయ్యిరూపాయలు కాటేసావు గెప్తి తెచ్చుకో! ఆళ్ళుసురు నీకు తగిలింది. నా ఉసురు తగిలింది నీకు.

వర—సరే! సరే! ఎవడినో చూచుకొన్నావు! ఆదిలాసా చూచుకొని అన్ని చిలక పలుకులు పలుకుతున్నావు!

పాల—పాపం మనకు మల్లెనే!

వర—ఛీ! భ్రష్టముండ!

పాల—ముండాగిండా రానీయక బ్బాయి! (అని లోనికిచూచి) రామం! (అని కేక వేయును)

వర—ఓహో! రామంగారి రాణీగారాయిప్పుడు! సరే సీతా దేవివన్నమాట! (అనుచుపోవుచుండుగు)

పాల—ఎల్లురా! పళ్ళుపికిలించేయగలను!

(అనుచుండ వరాలుగారు పోవును)

---

## ఎనిమిదవరంగము

ప్రదేశము : వీధి

[ప్రవేశము : ప్రభాకరరావు]

ప్రభా—ఈతరుణీమణి యౌవతియో కదా! యీపురేఖవిలాసములంబట్టి చూడ నొకసంపన్నుల కొమరితవలెఁ గాన్పించుచున్నది! ఈమె యీ యాశ్రమముఁ జేరునావశ్యకత యేమికల్గినదో! పాపము!

ఈమెయు నాయట్టి నిర్భాగ్యురాలు కావచ్చును! నేను మాత్రముసంపన్నులకొమరుఁడను కానా? పూర్వపుణ్యవశమునఁ గొందఱు మేడలు మిద్దెలలో నివసించి సుఖించుచుందురు! సుఖదుఃఖము లదృష్టాదృష్టములతో కూడుకున్నవి! రత్నము రాళ్ళమధ్య నుండినను ప్రకాశింపక మానదు. మొన్నొకమారు ప్రాంగణము చెంత నిలువబడి నావంక పలుమారు చూచినది. దానిభావమేమైయుండును? నేనును జూచుచు నట్లే నిలువబడియుంటిని. ఎంతసేపట్లొండొరుల జూచుచు నిలువబడి యుంటిమో తెలియకున్నది. నావలె నీయాశ్రమముఁ జొచ్చిన ఇరాయభాగ్యుఁ డెవరాయనుకొని చూచి యుండును. అవునంతే! ఆశ్రమమునఁ జొచ్చువారందర భాగ్యులేకదా! మఱి నాయందు ప్రత్యేకవిశేషమేమున్నది? అది యామెనేయడిగి తెలుసుకొనవలెను.

ఈమెను పరిణయమాడి సుఖించు పురుషుడు నిశ్చయముగ నదృష్టవంతుఁడు? ఎంత సౌందర్యవంతురాలో కదా!

సీ. తన తేజమునకు సు ♦ ధాకరుండంతవాఁ
డతివ మోమందము ♦ నరసియున్న
వైరిభీతిని భ్రమసి ♦ పర్వెత్తు భ్రమరముల్
గలికి శిరోజముల్ ♦ గాంచియున్న
కలువల సామ్యంబు ♦ కల్లసుడి! రమణి
కనులసోయగ మేది ♦ కల్వలందు
అదియేమి యుపమాన ♦ మద్దములన్, లేమ
చెక్కిళ్ళతోఁ బోల్ప ♦ సిగ్గుకాదె.

గీ. మేల్మిబంగారమేమూల ♦ మెంతఛాయ
ముందు కోకిలారవమగు ♦ ముగుద స్వరము
ఇంతిరూపము వర్ణింప ♦ సాంతముగను
ఆదిశేషువునకైన ♦ నలవియగునె!

ఇపుడెంత రాత్రియైయుండునో! ఇపుడే శరణాలయమున నే నొకడనుతక్క మిగిలినవారు సుఖనిద్రజెందుచున్నారు. శక్రటరీగారు కూడ యీపాటికి నిద్రించుచుందురు. ఆ బాలికామణి శయనించు చోటికిపోయి యెట్లయిన యామెతో ప్రసంగింపవలయునని పల్మారు యాశకల్గుచున్నది. అడ్డంకులన్ని దాటి సాహసించిపోయిన ఆమెనాతో ప్రసంగించునో ప్రసంగింప నిరాకరించునో! ఈలోన యెవరైన నన్ను పట్టి యిచ్చెదరో తెలియకున్నది ? సాహసేలక్ష్మి ! దైవముమీద భారమువైచి ఎట్లయిన ప్రయత్నించి చూచెదనుగాక !

---

## తొ మ్మి ద వ రం గ ము

ప్ర దే శ ము : పడకగది

[ప్ర వే శ ము : మీనాక్షి]

మీనా—(మంచముపై గూర్చుండియుండి) దానధర్మములకుఁ బ్రపంచవిఖ్యాతి గాంచిన ఇండియాదేశ మందురు.

సీ. వేసవిలో జలివేంద్రలన్ ♦ నిర్మించి
పాంథుల తృషబాధఁ బాపువారు,
సత్రము లూరూర ♦ స్థాపించి యతిద్విజ
నుల కన్నదానఁబు ♦ సలుపువారు,
వధశాలఁ కమ్మెడు ♦ పశువులన్ గొని యవి
జీవించువరకు పో ♦ షించువారు,
తల్లిదండ్రులులేని ♦ పిల్లవాండ్రకునన్న
వస్త్రములిచ్చి కా ♦ పాడువారు.

గీ. కలరు భూతదయాపరుల్ పలువు "ఇండి
యా" ప్రజలలోన, భూతద ♦ యాసిరతి, ప
రోపకార, మహింస, గు ♦ రు, పిత, మాతృ
భక్తినెగడువా" ఇండియా ♦ ప్రజలుకారె!

కావుననే యిందరీదేశమున జీవింపగల్గుచున్నారు. అంతవర కెందుకీ యాశ్రమమే యిందులకుఁ బ్రబల నిదర్శనము. ఏమహా మహుని మహోత్తరసంకల్పముననో యీసంస్థ యెన్నడో నెలకొల్పబడి యిప్పటికై దాదువందల బీద బాలబాలికలకు ప్రతినిత్యమన్నోదక ముల నిడుచున్నది. నిరతాన్నప్రదాన మొనరించు కాశీయన్నపూర్ణ సత్రపుదృశ్యమొకటి యిచటనే కానగును.

[ప్రవేశము ప్రభాకరరావు]

ప్రభా—(భయకంపితుఁడై ప్రవేశించి) మీనా! మీనా! క్షమింప వలయును.

మీనా—(త్రుళ్ళిపడిచూచి. మంచమునుండి లేచినిలువబడి యాశ్చర్యముతోఁ జూచుచుండును)

ప్రభా—నన్ను తప్పక నీవు క్షమింపవలెను!

మీనా—(చెదరిన హృదయముఁ బదిలపరచుకొని) క్షమించు టకు తమరొనరించిన యపరాధమేమి?

ప్రభా—ఇంతరాత్రివేళ నీశయనాగారముజొచ్చు టపరాధము కాదా?

మీనా—మనమందర మీయాశ్రమ స్థాపకుని యనుంగుబిడ్డ లము కామా? అట్టిచో ఒకరికొకరు వచ్చిపోవుచుండగూడదా?

ప్రభా—కావచ్చును కాని యీయపరాధము చాలును నా బ్రతుకు చెఱచుటకు! ఎట్లయినను, నీకొరకె సాహసించితిని! ఇచ్చటి నిర్బంధములు నీవెరుగవు!

మీనా—నాకొరకె సాహసించితిరా? అదియేమి?

ప్రభా—మీనా! బిగ్గరగా మాట్లాడవలదు! నీతో ముఖ్యముగ గొన్ని విషయములు మాటాడఁదలచి యింత తెంపుఁ జేసితిని! ఈ ప్రక్క గదిలో, ఆప్రక్క గదిలో నెవరు మేలుకొని లేరుకద?

మీనా—లేదు! అందఱు నిద్రించుచున్నారు! ఈరో జనసముద్ర పొద్దునకు కాలినడకను షికారుపోయి వచ్చితిమి. అందుచే నందఱు డస్సి లెస్సగ నిద్రించుచున్నారు!

ప్రభా—మంచిది! ఎట్లయినమెల్లగ మాటాడుటమంచిది! మఱి! నీవు నిద్రింపలేదేమి?

మీనా—నాకు నిద్రపట్టుటలేదు! ఏదియోయొక పద్యము లోలోన పాడుకొనుచున్నాను!

ప్రభా—నీవు పాడుకొను విషయమిచట పొంచివినుచున్నాను! మీనా, ఎంతచక్కని యంశము పాడుకొనుచున్నావు!

మీనా—అయ్యో, ఆపద్యము తమ కింపునిండినదా?

ప్రభా—పద్యమేకాదు! నీవు పాడుకొను విషయము, విధము మరింత యింపునిండినది! ఇంతయేల నీమూర్తియే తొలుతనుండియు నింపు నింపుచు నిపుడిచటకుఁ దెచ్చినది! మీనా! నమ్ముము, నమ్మక పొమ్ము! ఆప్రాంగణముచెంత నిలువబడినాఁడు నాపైఁబఱపిన కటాక్ష వీక్షణములు మఱపునకు రాకున్నవి. అవియె. యెదలో, తలంచుకొనుచుఁ బ్రతినిత్యము ప్రొద్దుపుచ్చుకొనుచున్నాను. పాఠశాలకుఁ బోవ పాదములాడవు. పాఠములు చదువుచున్నపుడు నాటలునాడుచున్నపుడు, ఇప్పుడప్పుడననేల, సర్వకాల సర్వావస్థలయందు నీమూర్తియే హృదయపేటికయందు భద్రపఱచుకొనుచు నిప్పటికి సాహసము చేసితిని!

మీనా—తమలో నీమార్పునకుఁ గారణమేమి?

ప్రభా—నీవె.

మీనా—నేనా? (అని నవ్వుచు) అదెట్లు!

ప్రభా—ఎట్లో చెప్పలేను! నేనొక మూటలు రానివాని వను కొనుము! మున్మాటికనీవె! నీవె! మీనా! నాఁడు ప్రాంగణముచెంత నిలువఁబడి నావంకేల తదేకదృష్టితోఁ జూచితివి?

మీనా—నేనును మాటలరానిదాని నగుచున్నాను! ఏలచూచి తిమో నేనును చెప్పలేను!

ప్రభా—మీనా, నీవు నన్ను ప్రేమింపలేవా?

మీనా—ప్రేమా! ఈ దిక్కుమాలిన జీవికి ప్రేమగూడనా!

ప్రభా—మీనా, నాదియు దిక్కుమాలిన జీవియె కాదా?

మీ—తమరట్లనుకొనవలదు! పురుషులు! మీకు, పరవా లేదు!

ప్రభా—మీనా, స్త్రీలనుండి పురుషులు, పురుషులనుండి స్త్రీలు నుద్భవించుచుందురుగదా? అట్టియెడ పురుషులకేల ప్రాముఖ్య మొసంగెదవు?

మీనా—పురుషులకే గ్యాడను ప్రాముఖ్యత కలదు!

ప్రభా—మీనా. నిజమైన వేటకాండ్రు డాముజంతువులను గొట్టరు. ఎందులకో తెలియునా?

మీనా—ఉత్పత్తి నశించునని.

ప్రభా—మరింకేమి?

మీనా—అయ్యా! తమపేరు ప్రభాకరరావుగారు కాదూ?

ప్రభా—చూచితివా. సర్వము తెలుసుకొని, నన్నిట్లు పరి యాచకము చేయుచున్నావా?

మీనా—మనకు స్వాతంత్రస్థితి యేర్పడినపుడుగదా నొకరి నొకరు ప్రేమించుకొనుట!

ప్రభా—అక్కరలేదు. ప్రేమకు స్వాతంత్ర్య మెక్కడను లేదు.

మీనా—అయ్యా! మనము ప్రేమించికొనినను ప్రయోజన మేమి!

ప్రభా—పెండ్లి చేసుకొందము.

మీనా—అట్టి పెండ్లి యీ యాశ్రమ నిబంధనము లొప్పు కొనునా!

ప్రభా—ఏమి? ఎందరిందువిద్యనభ్యసించిన బాలబాలికలు పరిణయమాడి సుఖించుటలేదు ?

మీనా—ఈ యాశ్రమమునందుండియే పెండ్లి చేసికొనిరా !

ప్రభా—ఉండి కాదావలకు పోయిన పిమ్మట.

మీనా—మనము నున్నంత విద్యనభ్యసించి నిచటనుండిపోయిన పిదప పెండ్లి చేసుకొందము.

ప్రభా—ఈలోన,మీనా! ప్రేమించుకొనుట కభ్యంతర మేమి?

మీనా—ఆశ్రమ నిబంధనము లొప్పవంటిరి గదా ?

[అనుచుండ కృష్ణశాస్త్రి ప్రవేశించును.]

కృష్ణ—(పరిభాకరమువైపు క్రోధముగఁజూచి) బాలికల వసతి లోనికి బాలురు రాగూడదని నీకు తెలియునా ? అందుల నర్ధరాత్రివేళ ?

ప్రభా—(భయకంపితుఁడగుచు) నాన్నగారూ ! క్షమింపుడు! తెలియక చేసితిని ?

కృష్ణ—ఛీ! వాచాలుండా ! తెలియక చేసితివి ? ఎంత కాలము నుండి యీ యాశ్రమము డబ్బుతినుచున్నావు ? ఈ చిన్నవిషయము నీకు తెలియక పోయినదా ?

ప్రభా—ఇంకెప్పుడు చేయను? ఈ ప్రథమాపరాధము క్షమింపుడు !

కృష్ణ—క్షమింపను! నీవంటివాఁడీయనాథాశ్రమము నందుండి నచో నపఖ్యాతిగల్గును ! నిన్ను Dis.miss చేసివైతును !

ప్రభా—నాన్నగారు తమ కాగ్రహము కల్గినచో నేను నైప గల్గుదునా ? తమ బిడ్డడననుకొనుడు !

కృష్ణ—నాకు నీయట్టి బిడ్డడున్నను వానిని తప్పక శిక్షించి తీరుదును !

ప్రభా—నాన్నగారు, తమరు నాతప్పుక్షమింపకున్న మరినాకు దిక్కెవరు?

కృష్ణ—ఎవరు దిక్కున్నారని యీసాహసము చేసితివి? ఈ యాశ్రమమున బాలికలవంక కన్నెత్తియైన చూడకూడదని నీకు తెలియదా? ఆ అమ్మాయికిం గ్రొత్త! తెలియదు! నీకేమి పోంగాలము? ఈ విధముగా ఆఁడుపిల్లలను ఎన్నాళ్ళనుండి పాడుచేయుచున్నావు?

మీనా—పాపము తెలియకవచ్చిరి నాన్నగారు! వారినిప్పటికి క్షమించి పంపుడు!

కృష్ణ—తెలియక పోవడమేమి తెగులా? పూటకు తవ్వెడు బియ్యపు పోగు లాగుచున్నాఁడీమాత్రము తెలియదా? తెలియక చేసాడు, తెలిసి అనుభవించవలె నీశిక్ష! పో! ఆవలకు. ఇంక నీ ముఖము నాకు చూపింపవలదు.

ప్రభా—నాన్నగారూ, నేరమునకు మించిన శిక్ష విధించుచున్నారు!

కృష్ణ—నాతోపనిఅంతే! నాదసలు దూర్వాసులవారి కోపము. పుండెక్కడ పుట్టినదో అక్కడ రక్షపెట్టియ్యడము నా స్వభావము.

మీనా—నాన్నగారూ! వారని యీ పర్యాయమునకు క్షమింపవలెను.

కృష్ణ—నీకు తెలియదమ్మాయీ నువ్వూరుకో!

ప్రభా—నాన్నగారూ, నన్ను నిజముగ "డిస్‌మిస్" చేసివైతురా?

కృష్ణ—ఛ, కామీఁద దెబ్బకొట్టి. నువ్వూ చాలా ప్రయోజకుఁడవైయ్యావు! ఆడపిల్లలు కావలిసొస్తున్నారు నీకు. నువ్విక్కడుండ తగవింక వెళ్ళు. ఇన్నాళ్లుబట్టి భరించాము! ఇఁకముఁదు భరించలేము!

ప్రభా—(విచారగ్రస్తుడై మెల్లిగా పోవును.)

కృష్ణ—మీనా, కట్టెవెధవలు, మహాగడుగాయి వెధవలూ, ఇలా రాత్రుళ్ళు గోడలు దూకివస్తుంటారు వాళ్ళతో మాటాడకూడదు. తప్పుసుమా! నీకు తెలియదు చెప్పుచున్నాను?

మీనా—ఇంక ముందు మాటాడను! నాన్నగారూ యిప్పటికి వారిని క్షమింపరా?

కృష్ణ—క్షమించకూడదలాటివాళ్ళని నీకు తెలియదు చిన్నతనమింకాను! వాళ్ళు పాడవడమే కాకుండా వున్నవాళ్ళందరినీ పాడు చేస్తారలాటివాళ్ళు! సరేగాని వచ్చి ఏమి మాటాడుచున్నాడు నీతో?

మీనా—సముద్రపొడ్డునకు వెళ్ళి యేమివింతలు చూశారీవేళ అని అడుగుచున్నారు?

కృష్ణ—ఎప్పుడూ ఎఱగంద సముద్రపొడ్డు! ఇపుడు వెళ్ళొచ్చు సముద్రపొడ్డుకి, గోదావరొడ్డుకి! వెధవ అర్థరాత్రివేళ ఆడపిల్లల దగ్గరికొచ్చి సముద్రపొడ్డుకెళ్ళి ఏం వింతలు జూశారని అడుగుతాడా? ఎందుకు కావలసినొచ్చిందో యీ "యిన్ ఫర్ మేషన్" (అని కొంచె మునడచి) వెళ్ళాండాలేదా వెధవ? (అని తొంగిచూచి మరల వెనుకకు వచ్చును) మీనా! నిశిరాత్రివేళ ఒక కట్టెవెధవొచ్చి బాతాఖాని పెట్టుకుకూర్చుంటే వాడితో మాటాడవచ్చా? ఎంత తప్పు! ఎంతతప్పు!

మీనా—నాన్నగారూ, తెలియక చేసినాను! ఇంక ముందెప్పుడు నట్లు చేయను!

కృష్ణ—సరే! నువ్వు జాగ్రత్తగా పడుకో! ఒకవేళ మళ్ళీ వస్తాడేమో వెధవ నేను వెళ్ళిపోవడము చూసి! ఎందుకైనా మంచిది యీవేళకు నాగదిలో పడుకుంటా వేమిటి మీనా?

మీనా—ఫరవాలేదండి నాన్నగారు. నేనిక్కడే పడుకోగలను నాకేమి భయములేదు! మీరు వెళ్ళి పడుకోండి!

కృష్ణ—వాఁడు "తెలగపిండి తిన్నకుక్కలాగ" పసిగట్టాడు చూడు. అంచేత మళ్ళీ వస్తాఁడేమో అని భయము!

మీనా—ఒకవేళ మళ్ళీవస్తే యింక రావద్దు నాయనగారుకోప పడ్తారు, అని చెప్పి పంపించేస్తాను లెండి!

కృష్ణ—చెప్పి మెల్లిగా పంపించడంగాదు! బిగ్గరగా కేకెయ్యి. ఒచ్చి డొక్క వాలికలు చేశాస్తాను.

మీనా—అంతవరకెందుకండి; యింక రారండి నాన్నగారు! ఆయన పౌరుషమైనవారే!

కృష్ణ—అదుగోచూడు. అయిదు నిమిషాలు మాటాడేవో లేదో అప్పుడే నీ మనసు మార్చేశాఁడు! మాటక్కారి వెధవ!

మీనా—మీరు వెళ్ళిరండి నాన్నగారు! పడుకోండి ప్రొద్దుపోయింది!

కృష్ణ—వెళ్ళుతున్నాను అమ్మాయి! బహుజాగ్రత్త!

మీనా—వెళ్ళిరండి! నాన్నగారు!

కృష్ణ—(మీనాక్షివంక ప్రేమైకదృక్కులచూచుచుబోవును)

మీనా—(ఏకాంతమున) ఆహా! పాపము! నానుండి ప్రభాకర రావునకెట్టి ప్రమాదము వాటిల్లినది! నా సౌందర్యము నాతని నిచటికిఁ దెచ్చియున్నమాట సత్యమే! నానతె నతడు నెట్టికష్ట పరిస్థితుల లోనో చిక్కుకొని యీ యాశ్రమమున నిగుడుగప్పిన నిప్పువలె నున్నాడు. కాని యాతడిచట నుండవలసినవాడు కాదు, దుష్టురాలను, పాపమాతడీ స్థితికెలవచ్చెనో యడిగి తెలుసుకొననైతిని! ఇంతకు బూర్వము ప్రాంగణము చెంతనుండి ప్రభాకరము వైపునే నేకదీక్షగాఁ జూచినమాట వాస్తవమే! కావుననే యాతడీశిష్య నను

భవింపవలసి వచ్చెను! అతని మరల జూడగల్గు భాగ్యమబ్బునేని నా తప్పు సైరింపుమని తప్పక వేడుకొందును!

[అనుచుండ ప్రవేశము : ప్రభాకరము]

ప్రభా—అంతటి యదృష్టవంతుడు యీ ప్రభాకర మగునా!

మీనా—(లేచి మోకరించి) నన్ను క్షమింపవలెను. ప్రభాకర రావుగారు! మీ బ్రదుకుఁ జెఱచితిని!

ప్రభా—మీనా! బ్రతుకుఁ జెఱుప లేదు; బాగొనరించితివి! నా బ్రతుకు విధానమునకై దుఃఖింపను! మీనా! నీవు ప్రేమించిన జాలును! ఆ ప్రేమసుధారసధారలఁ గ్రోలుచు జీవించియుందును!

మీనా—మిమ్ములే మనసార ప్రేమించితిని! ఎంతటి కష్టస్థితిలో నుండియు మీమాటఁ దలంచుచునే యుందును!

ప్రభా—మీనా! నాజన్మము నేటితో సార్థకమైనది! నిర్భాగ్యుడనయ్యు నినుదక్క నొరులఁ బ్రేమింపను!

మీనా— నిర్భాగ్యురాలనయ్యు మిమ్ములతక్క నొరులఁ బ్రేమింపను!

ప్రభా—మీనా! మీనా! కృతజ్ఞుడను! (అని చేయినందు కొని లలాటమున నద్దుకొనును)

అనుబంధము 6

నేను పోయివత్తును! తడిసినచో మరియొక ప్రమాదము వాటిల్లగలదు! అప్పుడప్పుడు వచ్చి నిన్నుఁ గలసికొనుచుందును!

మీనా—మంచిది వెళ్ళిరండు! మగల నాన్నగారుచూచినచో మండిపడుదురు ?

ప్రభా—మీనా! చెప్పుమరచితిని! ఈకృష్ణశాస్త్రి వట్టిదొంగ బజారునుండి కొనితెచ్చు వెచ్చములలో హెచ్చుదరలువేసి బాగుపడి

రహస్యముగా భూములుకొని పెండ్లాముపేర వ్రాయుచున్నాఁడు. ఈయనాథాశ్రమములో నాడు పిల్లలను జాలమందిని బలాత్కరించి యున్నాడు. ఈరాత్రివేళ యట్టియుద్దేశముతోడనే యాతడు నీశయనాగారముఁ జొచ్చియున్నాడు. కాకయున్నచో నాఁడుపిల్లల వసతి లోనికి యాతడుమాత్రము రావచ్చునా! వీనిబ్రతుకు నేను వీథినిఁబెట్టెదను. నీవుమాత్రము నిర్భీతిగనుండి నీమాన ప్రాణధనములు కాపాడుకొనుచుండుము.

మీనా—అట్లైచో నిప్పుడు నన్నుగూడ మీ వెంటగొనిపొండు మాయమ్మను చెల్లాయిని రేఁపు పిలిపించుకొందము.

ప్రభా—మీనా! తొందరపడవలదు. దానివలన నాయుద్యమము నెరవేరదు. నీవిచటనే యుండుము. కృష్ణశాస్త్రి ప్రక్కలోబల్లెమువలె నుండి ప్రతిరాత్రియు నాతని దురుద్దేశమును గనుపట్టుచుండి వానికి తొలుత ప్రతీకారము సల్పవలయును. సమయమునకు నీకు సాహాయ్యము చేసెదనులెమ్మా.

(లోన నద్దిరయో చప్పుడగును)

ప్రభా—మీనా! ఎవరో వచ్చుచున్నట్లున్నది (అనిపాఱిపోవును)

మీనా—పోయిరండు.

(తెరపడును)

అనుబంధము 7

—*—

## పదియవరంగము

ప్రదేశము : వ్రాలియుండిన తెరముంగిట

[ప్రవేశము : వరాలుగారు]

సీ. జీవనోపాధికా ♦ శించు సరస్వతమ్మ
వేయిరూప్యము లెగ ♦ వేసినాను

కాలేజీస్టూడెంట్లు ♦ కానిమాటలనాడి
పలుమా రగౌరవ ♦ పఱచినాను

పాలు పెరుగులమ్ము ♦ పడుచుపిల్లలనోట
వసరాని మాటల ♦ నాడినాను

కాయగూరలఁదెచ్చు ♦ కావడి వాండ్రకుఁ
గుక్కల నుసుగొల్పి ♦ నిక్కినాను

గీ. ఒకరు విడిచిన యన్నమిం ♦ కొకరికిడుచు,
చచ్చుపుచ్చు కూరలను ప ♦ చనముచేసి
పాచినోటితో నిరతము ♦ వండినాను,
ఎటుల శిక్షింతువో నన్ను ♦ హే! మహేశ!

నా కాఫీహోటలు భోగము మూఁడునాళ్ళ ముచ్చటగాఁడీ పోయినది. ఇపుడేమి చేయుటకును తోఁపదు. ఇంకొక హోటలు పెట్టుకొని సన్మార్గుడనై జీవితమున్నను నాయొద్ద పైకములేక మరల నాకుఁ బెట్టుబడి పెట్టువారును గాన్పింపరు. ఆ మాయముం ప్రేమంపుటుచ్చులలో దగుల్కొని యంతయుఁ బరాధీన మొనర్చితిని భగవంతుఁడేకలఁడు! మఱియొక త్రోవతొక్కి చూచెదను.

అనుబంధము 8

# భాగ్యరేఖ

* * *

## తృతీయాంకము

### పదునొకండవ రంగము

ప్రదేశము : కచేరీసావడి

[ ప్రవేశము : అనాధాశ్రమపు ప్రెసిడెంటు ]

ప్రెసి—Peon !

ప్యూన్—Sir !

ప్రెసి— Ask that boy to come in, Will you ?

ప్యూన్—Yes your honour ! (అని పోయి ప్రభాకరావును తోడి తెచ్చును.)

[ ప్రవేశము : ప్రభాకరరావు ]

ప్రభా—(వినమ్రుడై వచ్చి నమస్కరించును.)

ప్రెసి—Well Prabhakaram, you want to see me ?

ప్రభా—Yes sir !

ప్రెసి—What can I do for you ?

ప్రభా—తమరు న్యాయము పరిశీలింపవలెను! నేరమునకు తగిన శిక్ష విధింపవలెను.

ప్రెశి—నేనేమి చేయుగలను. సెక్రటరీగారు నీకు విధించిన శిక్ష చట్టములకు వ్యతిరేకముగా లేదు.

ప్రభా—తల్లియైన మీరే. తండ్రియైన మీరే, ఏవంక దిక్కు-లేనివాడను. ఇన్నాళ్ళు మీయాదరణమున జీవించియుంటిని. నన్ను మీకడుపున బెట్టుకొనవలెను.

ప్రెశి—నన్నేమి చెయ్యమందువయ్యా! నువ్వు చేసినది తప్పు పని. స్వబుద్ధివలన తప్పులు చేసి పరుల క్షమాపణకై పర్వులెత్తు మనుష్యుల క్షమించుటకు నాకంతగా మనసొప్పదు.

ప్రభా—తప్పు ఒప్పుకొనుచున్నాను. ఇంకముందు ఆడపిల్లల వార్డువంక కన్నెత్తియైనం జూడనచో నాకు మరణదండన విధించుడు.

ప్రెశి—నేనేమి జడ్జినా, మేజస్ట్రేటునా, నీకు మరణదండన విధించుటకు! ఇష్టముండిన నాశ్రమములో నుండనియ్యడము, లేకపోయిన పంపివెయ్యడము మాపని. ఇపుడు నిన్ను Punish చేయకుండావిడిచి పెట్టిన రేపింకొకడు అది advantage తీసుకొనును.

ప్రభా—సర్వాధికారులు! ఈసంస్థయంతయు మీ చేతన్నల నడచుచున్నది. జడ్జి, మేజస్ట్రేటులకు మీహోదా యేమాత్రము తీసి పోవునది కాదు.

ప్రెశి—You 're wasting away my time, Prabhakaram'

ప్రభా—I 'm sorry sir! మహాశయా! మీకు నాతుదినమస్కా-రము. నేనిదే పోవుచున్నాను. ఎందైన మఱియొక దాత కాళ్ళు కడుపులు పట్టుకొని జీవింపగల్గిన జీవింతును. లేకున్న మరణింతును. ఈనికృష్టపు జీవితము పొడిగించుటకంటె పొట్టిచేయుట సర్వజనానంద కరముగ నుండును. నా మాటకేమి కాని యీ ధర్మాలయమునకు తమరు పీఠాధిపతులు. తమ యధ్యక్షత నింత దురన్యాయము జరుగు

చుండ నేనెఱుంగని వారివలె మీరు మూకీభావము వహించుట సంఘ పురోభివృద్ధికి హానికరము.

ప్రశి—What do you mean ?

ప్రభా—కృష్ణశాస్త్రిగారు మీరునమ్మిన బంటు. మీకుగుండె కాయవంటివారు. తమరునన్ను క్షమించినచో నొకప్రశ్న యడుగ వలసి యున్నది. నేను దుర్నీతిపరుడను కాని సునీతిపరులగు కృష్ణ శాస్త్రి మాత్ర మాడుపిల్లల వార్డులోనికంత రాత్రివేళ పోవలసిన పనియేమున్నది ? ఆడుపిల్లలు మైమఱచి నిద్రించుచుండ వారి గోప్యావయవములు జూచి యానందించుటకా ?

ప్రశి—Oh! shut up; I cannot trust you! you 're too excited now.

ప్రభా—నన్ను విశ్వసింపవలయును. ఇదివరలో విశాలాక్షి అనే అమ్మాయి నూతిలోపడి చనిపోయినది యీ కృష్ణశాస్త్రి వల్లనే. పౌరుషవంతురాలు గనుక నూతిలోపడి చనిపోయినది. అందుల కొడంబడెడి అమ్మాయిలున్న శ్రీశాస్త్రి వారి ప్రత్యేక ప్రేమకు పాత్రులై యుండెదరు ! This is the secret life of one Mr. Krishna Sastry !

ప్రశి—Get away ! you are mad !

ప్రభా—నేను పిచ్చివాడనుకాను. తమ సెలవైనచో నది ఋజువు చేయుదును.

ప్రశి—ఋజువు సాక్ష్యము లక్కరలేదు. కృష్ణశాస్త్రిని నేను చాల కాలమునుండి యెఱుగుదును. అతడు Moral character గలవాడు.

ప్రభా—పూర్వమేమో గానండి, యిపుడు మాత్రముకాదు.

ప్రెసి—ఒకప్పుడొకలాగ, యింకొకప్పు డొకలాగ వుంటా డేమిటి మనిషి? శాస్త్రిలాటి మనిషికొరకు వెదికి వెది కిచ్చారు ఈ యుద్యోగము.

ప్రభా—మీమాట కెదురుచెప్పలేను గాని శాస్త్రిగారినిగూర్చి మీ యభిప్రాయము సరియైనది కాదు. మీరు ఋజువు సాక్ష్యము లక్కరలేదనుచున్నారు. న్యాయమునందు గాక అంతటి యభిమానము శ్రీశాస్త్రిగారిపైని తమకున్నచో నేను మారుమాటాడక పోవుచున్నాను (అని పోబోవును)

ప్రెసి- you are misunderstood. I'm afraid నాకున్యాయము నందె యభిమానము కలదు.

ప్రభా—అయిన శ్రమయనక తమరు నావెంట మారువేషము వేసుకొని వచ్చినచో నీ రాత్రియే శాస్త్రిగారి యత్యాచారములు చూపగలను.

ప్రెసి—చూపగలవా!

ప్రభా—చూపజాలకున్న నా డిస్‌మిసల్ ఖాయము చేయ వచ్చును.

ప్రెసి—Right! young fellow! నిన్ను పరీక్షించెదను! ఎన్ని గంటలకు రావలయును? మారువేషమేమి వేసుకొనవలెను?

ప్రభా—గంటలసంగతి నే నిప్పుడు చెప్పలేను. నేను పిలిచి నపుడు రావలెను. విశేషమక్కరలేదు. మారువేషమునకు. మీ మామూలు దుస్తులు మార్చివేసి వచ్చినం జాలును.

ప్రెసి—Alright!

ప్రభా—(మరి మరి నమస్కరించుచు పోవును)

ప్రెసి—There will be no smoke without fire ఏదో కొంత truth ఉంటేగాని ప్రభాకర మాలాగున వాపోవడు. Let's seize the bull! by his horns! (అనిపోవును)

( తెరపడును )

——

## పండ్రెండవ రంగము

ప్రదేశము వ్రాలియుండిన తెరముంగిట

[ప్రవేశము : ప్రభాకరరావు]

ప్రభా—కృష్ణశాస్త్రీ! విషసర్పమవు నీవు! నీగరళము నీవాడి దంష్ట్రములనుండి పిండబోవుచున్నాను కాచుకొమ్ము! ఏవంక దిక్కు లేంచాను, నన్నేమి చేయగలనని నింగికి నిక్కుచున్నావుగా! నీ "పయోముఖవిషకుంభత్వము" నిజవర్ణములతో బయల్పఱుపనున్నాను. పాలకవర్గములనెల్ల నరికట్టియున్నాను. నాకేమిభీతియని యుప్పొంగినీవు సల్పు యవినీతికార్యములు ఫలోన్ముఖమునకువచ్చు సమయమాసన్నమైనది. కూటికి గుడ్డకువచ్చి యీమహాసంస్థలో తలదాచుకొను నమాయకపు నాఁడుపిల్లలలో సౌందర్యవంతుల నెందఱి చెఱచితివి! ఆదాయ వ్యయములలో నీతి బాహ్యత, నీవపహరించిన సొమ్ములు శాశ్వతములులెమ్ము! ఎందరో త్యాగశీలురు పరోపకార పారీణులు, తమకుగల సర్వస్వ మర్పించి యీ మహాసంస్థ నిత్యకల్యాణము పచ్చ తోరణముగ నిన్నాళ్ళీడ్చుకొనివచ్చుచుండ "నా ధనము, నాఋణము నాసౌఖ్యము" అని భద్రపఱచుకొను నీచాత్ముడీ యధముడని నిన్నుం జూచి యాబాలగోపాలము నపహసించుచుందురు. పౌరుషమైన

వాడవైనచో నాత్మహత్య చేసుకొందువు లేకున్న జీవన్మృతుడవై యుండగలవు. నాన్నగారు "క్షమింపుము, తెలియక చేసితివని" యెంత వేడుకొన్నను నీహృదయము కఱగకపోయెనుగా ? ప్రతీకారము ! చూచుకొమ్ము ! కాచుకొమ్ము !

(అని పోవును)

---

## పదమూడవరంగము:

ప్రదేశము: యిల్లు

[ప్రవేశము - రామం - పాలమనిషి]

రామ—నేను వరాలులాంటి దద్దమ్మను కాను. చెప్తున్నాను విను. ఇల్లునీపేరుంచుకో. కాఫీహోటలు పాత్రసామానూ, బెంచీలూ, కుర్చీలు నాపేర రాసెయ్యి. వ్యాపారం మామూలుగా నడిపిస్తాను. లేకపోతే నీదారినీది నాదారినాది. మొదట్లోనువ్వు రాస్తానన్నావు ! జ్ఞాపకం తెచ్చుకో !

పాల—నానేం చేసుకుంటాను. కూడా బట్టుకెల్తానేటి సచ్చి నప్పుడు ! ఎలాగా ఇదంతా నీదే. నాకెవళ్ళున్నారయ్యా నీకంటె ! కులపోళ్ళతో తెగతెంపు చేసుకొన్నానుగందా !

రామ—ఊరమ్మా! నాకిదంతా పనికిరాదు. నాతో అంతా "కరకట్" కాఫీహోటలు నాపేర రాయి. పూచీనామీద పెట్టుకుంటాను. ఏరోజు అమ్మకం ఆరోజు నీకు చూపిస్తుంటాను. కావలసిన సామానుజాబితా ఇస్తాను. నువ్వేకొంటుండు. వ్యాపారం అంతానీచేతి మీదే జరుగుచుండొచ్చు కాని కాఫీహోటలు సామానంతా నాపేరు మీదుండాలి

పాల—నన్ను నమ్మవేటి రాముం?

రాము—నన్ను నమ్మవేటి ఊరమ్మా!

పాల—నన్ను సంపుకతిన్నట్టు రాముం! నిన్నన్యాయంచేస్తేని! వరాలుంకి నీకు సాపత్యంఏటి! ఆడిబుద్ధి కుక్క బుద్ధి కనక అలాపాడై పోగాడు. నీకేం?

రాము—ఏమో! తేపు నాబుద్ధినక్కబుద్ధిపొమ్మంటావు బాబు. ఈవేళతిన్నది తిండిగాదు, కట్టింది బట్టకాదు. కళ్ళార చూశాకమళ్ళీ ఎలా గోతిలో పడను?

పాల—ఏటే, గోతిలో పడుతున్నావా? ఎల్లు, ఎల్లు, నువ్వక్కరలేదులే! నీబాబులాంటోడిచేత నడిపిస్తారు యాపారం! ఆండముండ, ఏంచెయ్యగలదు. నువమే ఒక్క అనుకున్నావుగాదు బేమ్మడా!

రాము—ఇదిగో, ఊరమ్మా! చెప్తున్నాను, బాబు.గిబూ రానియ్యాకు చాలా గొడవలు జరుగుతాయి!

పాల—ఆ! గొడవలు! ఛీ! ఎల్లు. అన్నం జల్లితే కాకులకు కొదవేటి?

రాము—అన్నంజల్లితే కాకులకు కొదవేంటా? అయితే నేను కాకినా?

పాల—ఒక్క కాకివేటి! గద్దవుకూడాను. మీ బేమ్మర్లు సూకు! శవంమీద రాంబొందులు వాలినట్లు. ఎవళ్ళింట్లోనయినా శాస్త్రకార్యం అయితేసాలు! బాబూ ఇంక ఒచ్చిపడిపోతారు! రాంబొందులు గద్దలు ఓలినట్టు!

రాము—పాలగంప మూలపడింది! చిలక పలుకులు పలుకుతున్నావే! నీ పొగరణుస్తానుండు! "ఇన్‌కమ్‌టాక్సు" కట్టిస్తాను.

పాల—ఏటి, కట్టవలసుంటే కట్తాము, నానూ పీడరుపెట్తాను. ఇన్‌కమ్‌టాక్సు పీడరుగారు నావోంటల్లో శాఖ, తాగుతారు.

రామ—డబ్బుచ్చుకోకుండా యిస్తున్నావేమిటి కాఫీ ఏవిటో, ఆయనకి ఉట్టిపుణ్యానికిచ్చినట్టు మాట్లాడుతున్నావు! ఈహోటలులో కాఫీతాగినంతమాత్రాన్నే నీసునిషి అయిపోయాడన్నమాటఆయన!

పాల—ఏదో, నా నెళ్ళి ఆరికాళ్ళూ కడుపులు పట్టుకుంటాను. నీకెందుకు ఎల్లు!

రామ—శాంత్రీ ఇన్ స్పెక్టరుగారిచే న్యూసెన్సు కేసెట్టిస్తాను!

పాల—ఏడిశావెల్దూ!

రామ—ఏడిశావా?

పాల—అవును! ఏడిశావు! ఏడిశావు!

రామ—(ఇటునటుచూచి జడముడి పట్టుకొని రెండు లెంపకాయలు వేయును)

పాల—ఓరి నీయమ్మకడుపు లగ్గోయ్యా! నిన్ను కాట్లోపెట్టా! నీజిమ్మడిపోను! దిక్కుమాలిన సచ్చినోఁడా! నిన్ను మరిడమ్మ ఎప్పుడెత్తుకుపోతుందిరో (అని బిగ్గరగా రొదసేయుచుండును)

రామ—ఈరమ్మా! ఇపు డెవ రేడుస్తున్నారూ అఁ!

పాల—ఛీ! సిగ్గుమాలినోఁడా (అని పరుగెత్తుకొనిపోయి బొడ్డు కొంగు పట్టికొని రామము చేయి గఱచును)

రామ—అమ్మోయి! ఈరమ్మోయి! నీకు దణ్ణము! దణ్ణము.

పాల—(రామము జుట్టుపట్టుకొని వికృతాకారముతో) ఎదవ శేమ్మడా! కొట్తావుగాదురా నన్ను? సెప్పినట్టింటావా? ఇనవా? (అని జుట్టు గుంజుచుండును)

రామ—ఇంటానీరమ్మో! నువ్వేలా చెప్తేఅలాగింటానీరమ్మో! ఒదిలిపెట్టీరమ్మో! (అని యాక్రందన మొనరించుచుండును)

పాల—పెమానకం చెయ్యి! నువ్వు సెప్పినట్టింటావని, ఒదిలిపెట్తాను. లేకపోతే గంజిగాతలో పారేస్తాను.

రాము—డబ్బుచ్చుకోకుండా యిస్తున్నావేమిటి కాఫీ ఏమిటో, ఆయనకి ఉట్టిపుణ్యానికిచ్చినట్టు మాట్లాడుతున్నావు! ఊహోటలులో కాఫీతాగినంతమాత్రాన్నే నీసునిషి అయిపోయాడన్నమాటఆయన!

పాల—ఎదో, నానెల్ని ఆరికాళ్యా కడుపులు పట్టుకుంటాడు. నీకెందుకు ఎల్లు!

రాము—శాంత్రీ ఇన్‌స్పెక్టరుగారిచే న్యూసెన్సు కేసెట్టిస్తారు!

పాల—ఏడికావెల్దూ!

రాము—ఏడికావా?

పాల—అవును! ఏడికావు! ఏడికావు!

రాము—(ఇటునటుచూచి జడముడి పట్టుకొని రెండు లెంపకాయలు వేయును)

పాల—ఓరి నీయమ్మకడుపు లగ్గొయ్యా! నిన్ను కాట్లోపెట్టో! నీజిమ్మడిపోను! దిక్కుమాలిన సచ్చినోడా! నిన్ను మరిడమ్మ ఎప్పుడెత్తుకపోతుందిరో (అని బిగ్గరగా రోదసేయుచుండును)

రాము—ఊరమ్మా! ఇపు డెవ రేడుస్తున్నారూ అః?

పాల—సీ! సిగ్గుమాలినోడా (అని పరుగెత్తుకొనిపోయి బొడ్డుకొంగు పట్టికొని రాముము చేయి గఱచును)

రాము—అమ్మోయి! ఊరమ్మోయి! నీకు దణ్ణము! దణ్ణము.

పాల—(రాముము జుట్టుపట్టుకొని వికృతాకారముతో) ఎదవ జీమ్మడా! కొట్రావుగాదురా నన్ను? సెప్పినట్టింటావా? ఇనవా? (అని జుట్టు గుంజుచుండును)

రాము—ఇంటానీరమ్మో! నువ్వేలా చెప్తేఅలాగింటానీరమ్మో! ఒదిలిపెట్టేరమ్మో! (అని యాక్రందన మొనరించుచుండును)

పాల—పెమానకం చెయ్యి! నువ్వు సెప్పినట్టింటావని, ఒదిలి పెట్తాను. లేకపోతే గంజిగారలో పారేస్తాను.

రాము—ఘటోత్కచుని యవతారము బాబోయ్! వింటా వీరన్నో! వింటావీరన్నో! (అని పలుకుతూ నమస్కరించును.)

పాల — (జుట్టుపట్టువదలి శక్తిస్వరూపమువలెనిలిచియుండును),

రాము—బాబోయి! బ్రతికుంటే బలుసాకేరుకు తింటాను. నా కొద్దుబాబీ వీరభద్రుడు పెళ్ళాము! (అని పారిపోవును)

పాల—(చెంతనున్న చీపురుగట్ట రాముముపై పువిసరివైచును) పో! గాడ్దికొడక! (అని తానును నిష్క్రమించును).

(తెరపడును)

---

## పదునాల్గవ రంగము

ప్రదేశము వీధి

[ప్రవేశము : ప్రభాకరరావు]

ప్రభా—

మ. నను నిర్భాగ్యునిజేసివైచితివి యన్యాయంబుగా శాస్త్రి! నీ
వును, నిర్భాగ్యుఁడవౌదు నేఁడు! నిను దేవుండొక్కఁడున్ దక్క భా
గ్యుని నిర్భాగ్యునిఁ జేయఁజాలుదురె మర్త్యుల్! వెఱ్ఱివాఁడా! యనం
తుని లీలల్ గ్రహియింపఁజాలవదినీ దోషంబుగా దక్కర్మయా.

"బుద్ధిః కర్మానుసారిణీ" యందురు. శాస్త్రి! నేటిరాత్రి నిన్ను బట్టియిత్తును. వారము దినములనుండి నీవు మిానాక్షికడ జేయుచున్న దుర్నీతి ప్రచారమంతయు నేడు బయల్పడగలదు. మరుగున వడియున్న నీకుటిలవర్తనమునకు నేడు సూర్యరశ్మి సోకగలదు.

శాస్త్రీ! అపరాధము మన్నింపవుగా! నీవలలోఁ జిక్కిన పిట్ట నీపొట్ట గొట్టివైచును. విన్నానంద డోలికల నూగులాడించుటకు మారు చావు బ్రతుకులమధ్యమున నూగులాడించును చూచుకొమ్ము.

అనుబంధము 6

[ప్రవేశము : వరహాలు]

వర—(అంధునివలె నటించుచు పాటలు పాడుకొనుచు వచ్చుచుండును.)

ప్రభా—అయ్యా! తమరు అంధునివలె గన్పడుచున్నారు. ఈ యంధత్వము పుట్టుకనుండి వచ్చినదా లేక మధ్య వచ్చినదా ?

వర—బాబూ! నమస్కారము. ఈ యంధత్వము పుట్టుకనుండి వచ్చినదిగాదు. మధ్యవచ్చినదే.

ప్రభా—అయిన, హాస్పిటల్‌కుపోయి చికిత్సచేయించుకొనలేక పోయారా ?

వర—బాబూ! హాస్పిటళ్ళు ఈ జిల్లాలో ఎన్ని వున్నవో అన్నియు దిరిగినాను. ఎక్కడను నయముకాలేదు. మొదట కనులు మంటలతో ప్రారంభమయి పొరలుపుట్టినవి. అపుడొక హాస్పిటల్ లోనికి పోయి చూపింపగా అక్కడ డాక్టరుగారు పాపము ఆయన నా కళ్ళమీదే వైద్యము నేర్చుకొనుచున్నారు. శాఁబోలు, పొరలు అపరేషను చేస్తానని చేసి ఉన్నగోమా చెరచివైచినారు. అదివరకు కొంచెము లీల కనుపించుచుండెడిది ఇపు డదీలేదు !

ప్రభా—పాపము !

వర—పాపము కాదునాయనా ! ప్రారబ్ధకర్మము. చేసుకొన్న కర్మ ఊరికే పోతుందా !

ప్రభా—తమరేమి పాపములు చేశారు! కారగారు !

వర—ఏవో చేశాను! అనుభవిస్తున్నాను! నాయనా, ఎప్పుడూ ఎవరిని అన్యాయము చేయకూడదు.

ప్రభా—చిత్తము. నా దగ్గర ఒక కానీడబ్బుమాత్ర మున్నది. చాల స్వల్పమని తమరు కోపించకపోయినచో నది తమ కీయగలను.

వర—బాబూ! కష్టపడకుండా ఆ కానీడబ్బు మాత్రము ఎలా వస్తుంది! నలుగురు నాల్గు కానికబ్బులిస్తే చారెడు నూకలు గంజి కాచుకొని తాగుతాను. కళ్ళుపోయాయికదా! ఇంక ఎలా బ్రతకను?

ప్రభా—(జేబులోనుండి కానితీసియిచ్చును) చిత్తము! పోయి రండు.

వర—(సంతోషముతో) బాబూ! నీకు పెళ్ళయిందా?

ప్రభా—(నవ్వుచు) లేదండి తాతగారు!

వర—ఆఁ! నీకు త్వరలో పెళ్ళవుతుంది. చక్కని చుక్కలాంటి పెళ్ళామొస్తుంది.

ప్రభా—తమ నోటివాక్యాన్ని అలాజరిగితే మిమ్మల్ని సర్వదా పూజిస్తుంటాను తాతగారూ!

వర—జరుగుతుంది చూడు! ఫలానినాడు ఫలాని వారన్నారనుకుందుగాని!

ప్రభా—చిత్తము! నమస్కారమండి!

వర—వంశాభివృద్ధిరస్తు! దీర్ఘాయుష్మస్తు శీఘ్రమేవ వివాహసిద్ధిరస్తు! (అనుచుపోవును)

ప్రభా—పాపము! పశ్చాత్తాపపడుచున్నాడు. భగవంతు డేల కారుణ్యము జూపకుండెనో!

అనుబంధము 7

(అనుచుపోవును)

ప్రవేశము-గృహాంతర్భాగము

[ప్రవేశము : మీనాక్షి, కృష్ణశాస్త్రి]

అనుబంధము 8

మీనా—(మంచముపై పరుండియుండును. కృష్ణశాస్త్రినిఁజూచి త్రుళ్ళిపడి లేచి) నాన్నగారూ!

కృష్ణ—మీనా! నేనే!

మీనా—నమస్కారమండి నాన్నగారూ!

కృష్ణ—మీనా! మాటిమాటికి నమస్కారములు పెట్టవద్దని నీకు జెప్పియుంటినిగదా?

మీనా—అవును జెప్పియున్నారు. కాని పెద్దలనుజూచినపుడెల్ల నాయత్నము లేకయే నాహస్తములు వానికార్యము నవి నల్పుచుండును. క్షమింపవలయును.

కృష్ణ—ప్రథమసందర్శనమున నమస్కరించినజాలును. ఇంకను గావలసినయెడల కడపటిసందర్శనమున, నంతియేకాని పలుమారు వలదు. అది వెగటుగ నుండును.

మీనా—చిత్తము! మీయాజ్ఞానుసార మిఁకముందు నలవర్చుకొందును.

కృష్ణ—మీనా! ఆజ్ఞానుసారమందువా? ఇదిహితోపదేశము కాదా?

మీనా—మీకు హితోపదేశమువలె గన్పట్టవచ్చును. కాని యది నాకు నాజ్ఞ.

కృష్ణ—మీనా! నీలోనొకనూత్న శోభ యావిర్భవించుచున్నది. అది యేమో తెలియునా?

మీనా—నాకేమియు తెలియదు. కాని తమపరిపూర్ణ కటాక్షమువలన నింత యున్నాము, మా యమ్మయు; చెల్లెలు సుఖము తినుచున్నాము. అది మాలో నుదయించిన నూతనశోభ కావచ్చును.

కృష్ణ—అది కాదు.

మీనా—అది కాకున్న మరేమియో నాకు తెలియదు.

కృష్ణ—మీనా! నీయనయవసౌష్టవము! అంకురించుచున్న నవ యౌవనసౌభాగ్యము!

మీనా—నాన్నగారూ! తమరు నన్ను క్షమింపవలెను.

కృష్ణ—మీనా! నన్ను నీవు "నాన్నగారూ" అని యింక బిలువవలదు.

మీనా—మీ యనాథాశ్రమమునం దందఱు నట్లు బిలుతురు గదా!

కృష్ణ—వారందఱి విషయము వేరు. నీవిషయము వేరు!

మీనా—ఎట్లైన మీరు మాసంరక్షణ కర్తలుగదా! నాన్నగారూ!

కృష్ణ—అదిగో. అదియే యనవద్దంట!

మీనా—అలవడితిని నాన్నగారూ, ఇంతలో నది మార్చుకొనుట కష్టము!

కృష్ణ—క్రమముగ మార్చుకొనుము!

మీనా—(మిన్నకుండును)

కృష్ణ—మీనా! భగవంతుఁ డొక కుమ్మరివాడు! తాను సృజించు మానవుల నెల్ల రకరకముల నచ్చులలో బట్టియుద్దలవారి నమ్మి స్వభావ మేర్పఱచును. ఆయచ్చులలో నాతని యత్నము కల్గి కొన్ని స్వభావములు లవుభావతేజమున విరాజిల్లును. వానిలో కృత్స్న

ష్టాపురూపతేజమున విరాజిల్లు నందగత్తెవు నీవు ! నిన్నుఁ జేబట్టువాఁ డెంత యదృష్టవంతుడో !

మీనా—మీబిడ్డనగు నాభవిష్యత్తంతయు,తమహస్తగతమై యున్నది.

కృష్ణ—మీనా! నిన్నుఁ జేబట్టువా డెంత యదృష్టవంతుడో యని యాలోచించు చున్నాను.

మీనా—(కొంచెము భయకంపితురాలై వెనుకంజవేయును.)

కృష్ణ—మీనా! దప్పిక యగుచున్నది. కొంచెము దాహ మిచ్చెదవా ?

మీనా—(భక్తిపూర్వకముగలోని కేగియొకపాత్రతోఁ గొన్ని మంచినీళ్ళ నిచ్చును )

కృష్ణ—(అవి త్రాగుచు) మీనా! ఈనీరంపుప్రభావ మేమో కాని పాతాళగంగవలె నున్నది.

మీనా—అవి మన కుళాయినీళ్ళే నాన్నగారూ!

కృష్ణ—మీనా,నువ్వు భూలోకసుందరివలెగాన్పించుచున్నావు.

మీనా-(భయపడుచు) నేను మీనాక్షినే కాదండినాన్నగారూ?

కృష్ణ—అవును. అవును. నీవు నా మీనాక్షివే !

మీనా—నాన్నగారూ తమకు దేహములో నంత స్వస్థత లేన ట్లున్నది.

కృష్ణ—దేహములో కాదు మనస్సులో.

మీనా—వైద్యు నెవరినైన బిలిపించి యొకమారు పరీక్ష చేయించుకొనుడు.

కృష్ణ—వైద్యుడు శరీరరోగముల మాన్పును. మనోరోగముల కాతనికడ మందులుండవు!

మీనా—అట్టి మందులుండు వారితోడనే యొకమారు పరీక్ష చేయించుకొనుడు నాన్నగారూ!

కృష్ణ—(చెవులు మూసుకొనుచు) కంటకముగ నున్నది యీ సంబోధన ప్రథమా విభక్తి, మీనా!

మీనా—ఏమినాన్నగారూ?

కృష్ణ—హృదయమున నెద్దియో బాధగానున్నది. కొంతదనుక నీపాన్పుపై బవళింప ననుజ్ఞ నిత్తువా?

మీనా—తప్పక పండుకొనుడు. (అని పక్క శుభ్రము చేయఁ కృష్ణశాస్త్రి మంచముపైఁ బండుకొనును) విసరనా నాన్నగారూ!

కృష్ణ—ఆఁ! విసురు మీనా! విసురు!

మీనా—(లోనకేగి విసనకఱ్ఱ దెచ్చి విసరుచుండును)

కృష్ణ—కదళీ తరుపల్లవ కోమలంబగు నీమృదు హస్తములు నొచ్చునేమో! వలదు! విసరవలదు మీనా!

మీనా—(మానుట నభినయించి మరల నుపక్రమించి) సేవ జేయుటయే హిందూసుందరి కర్తవ్యము, సేవలందుకొనుట పురుష పుంగవుల కర్తవ్యము. అందుల పితృసమానులగు మీకు సేవజేయుటకు మీపుత్రిక హస్తములు నొవ్వవు.

కృష్ణ—(తనలో) తేనె లొలుకు పలుకులు మీనా! విసర వచ్చును, కాని నిలిచి యెంతసేపట్లు విసరగలవు! రమ్ము. కొంచెము త్తిగిలెదను పాన్పుపై గూర్చుండుము.

మీనా—కుర్చీపీటఁ దెచ్చుకొని పాన్పుప్రక్కన వైచుకొని గూర్చుండెదను నాన్నగారూ!

కృష్ణ—ఇస్సు అబ్బ! మూవవుగద!

మీనా—(నిలిచి యేయుట్లువిసరుచుండును) నాన్నగారూ! ఎవరి నైన పిల్చుకొని వత్తునా? తమ బాధోపశాంతికి ప్రక్రియ యోచింపఁ గల్గుదురేమో!

కృష్ణ—వలదు వలదు! నీవే నాకు బాధోపశాంతిఁగలుగఁజేయ గలవు.

మీనా—నేనా! అదియెట్లు సెలవిందు?

కృష్ణ—ఎట్లా? ఇట్లు, (అనిమీనాక్షిని బల్మినిఁ గౌగలించు కొనఁబోవును)

మీనా—నాన్నగారోయ్! నేను మీ బిడ్డను! బిడ్డను!

[ప్రవేశము: ప్రెశిడెంటు]

ప్రెశి—Leave that girl alone! you demon fool!

కృష్ణ—(భయకంపిత హృదయుఁడై వణకుచుండును)

ప్రెశి—(వెనుకకుజూచి) ప్రభాకరము!

ప్రభా—Sir!

ప్రెశి—Ask the manageress to take charge of the girl! She's frightened like a lamp possessed by this wolf!!

ప్రభా—(మీనాక్షిని లోనికిరమ్మనితోడ్కొనిపోయిదిగవిడిచి మరల వచ్చును)

ప్రెశి—శాస్త్రీ! నీ ప్రణయ పాపకలశము నేటితో నిండినది. నీచరిత్రము మూర్జాల చాంద్రాయణ వ్రతమువంటిదని నేటికి నాకవగతమైనది. ఇందుగల యనాథబాలికలు గోపికాబృందముగను, నీవు శ్రీకృష్ణ భగవానునివలె నటించు నీవిచిత్ర శృంగారనాటక మీనాటితో విషాదాంతము కాకతప్పదు. దుర్నీతిపరుడా! ఉన్మత్తుడా! ఎన్నాళ్ళు నీరహస్యప్రేమ, నీకుటిలవర్తనము, నీఘాతుక కృత్యములు

మరుగున పడియుండు ననిగొంటివి! నీవంటి పాషండుఁ డీ మహాసంస్థకు కార్యదర్శిగ నుంట నీవరకే కళంక మాపాదించినది. అనర్హుఁడవయ్యు కేవల మాశ్రయింపువలన నింతటి ఘనతరోద్యోగము సంపాదించి నిలుపుకొనలేక పోతివి. నీ దురదృష్టమునకు నీవె కర్తవు. పొమ్ము! నిన్నుద్యోగమునుండి తొలగించితిని.

కృష్ణ—మహాత్మా! క్షమింపు.

ప్రెసి—క్షమింపను పొమ్మావలకు.

కృష్ణ—(వణకుచు) తమరు క్షమింపకున్న......!

ప్రెసి—క్షమింపకున్న !

కృష్ణ—నా కన్నము లేదు.

ప్రెసి—అవును, అన్నముండదు పొమ్ము! (అని ప్రభాకరమును జూచి) **Take him away!**

ప్రభా—(కృష్ణశాస్త్రిని తీసుకొనిపోయి మరలఁ బ్రవేశించును)

ప్రెసి—ప్రభాకరము! సరస్వతమ్మను బిలుచుకొని రమ్ము!

ప్రభా—**Yes Sir** (అని పోవును)

[ప్రవేశము : సరస్వతమ్మ]

సర—(ప్రెసిడెంటునకు నమస్కరించి నిలుచును)

ప్రెసి—సరస్వతమ్మగారూ !

సర—అయ్యా !

ప్రెసి—ఇపుడు జరిగినది మీకు తెలుసునా !

సర—అమ్మాయి కొంతవరకు చెప్పినదండి !

ప్రెసి—**Alright** అమ్మాయి చెప్పినది చాలును. మరల నేను చెప్పవలసిన పనిలేదు. కృష్ణశాస్త్రిని పనిలోనుండి తొలగించినాను. ఇంతటినుండి మీరు ఆడపిల్లల వార్డుకి **Manageress**గ నుండవలెను.

సర—అమ్మాయి మూలమున వారికింత కష్టమువచ్చినట్లున్నది దయచేసి వారిని క్షమింపవలెను.

ప్రెశి—క్షమింప వీలులేదు. నీవుతప్పక నాడుపిల్లల వార్డునకు కృష్ణశాస్త్రి స్థానము నాక్రమింపవలెను. పురుషు లీ యాఁడుపిల్లల వార్డునకుఁ గూడ కార్యదర్శిగ నుండుటవలన నిట్టిప్రమాదము వాటిల్లినది. కావున నీ వవశ్యము నా "డ్యూటీ" చూడవలెను. నీవంగీకరింపకున్న మరి యొకరినైన దెచ్చుకొనవలెను.

సర—మహాప్రభూ! మీ సేవకురాల నగు నేన యంగీకరింతును.

ప్రెశి—ప్రభాకరం!

ప్రభా—Sir;

ప్రెశి—నీవు Boys ward నకు Manager గ నుండవలెను.

ప్రభా—Thank you Sir!

ప్రెశి—కృష్ణశాస్త్రిజీతము మీయిరువురకును సమానముగఁ బంచి యిచ్చునట్లు Committee తో నేను మాట్లాడుదును.

ప్రభా—We're much obliged to you, sir!

ప్రెశి—Oh! No need to worry about that! (అతని వెంట సరస్వతమ్మ ప్రభాకరము పోవుదురు)

(తెరపడును)

# భాగ్యరేఖ

## చతుర్థాంకము

### పదునాఱవ రంగము

ప్రదేశము వీధి

[ప్రవేశము : పాలమనిషి]

పాల—దిక్కుమాలిన సచ్చినోళ్లని ఒకళ్ళని నమ్మడానికి వీలు లేదు. ఏ యెధవనిచూస్తే, ఆ యెధవే దొంగముండకొడుకు! ఏటి ఒణ్ణానికి మొగంవాచి ఒస్తారు మొట్టమొదట. ఒచ్చి కాఫీహోటేలు తిండి నాలుగురోజులు ఒంట బట్టగానే దీపాలెట్టేసరికి గ్లేసుగో లాల్చీలు, రంగురంగుల లుంగీలు, బుగ్గని కారాకిళ్ళీ, సేతిలో బేటరీ నైటు కాలికి చమ్కాజోడులు రాత్రులుగూడా కళ్ళద్దా లెట్టుకొని తిరగడము లక్షాధికారి బిడ్డలాగ. మొదటినుంచీ, మహాధరిజాగా బతుకుతున్నట్లు! తెల్లారితే అంగోస్త్రంగుడ్డయినాళ్ళ తయారు గాడి పొయ్యిదగ్గర! బాబూ, తగులెట్టినా తగులద వాళ్ళ పొగులేసుకొనే గుడ్డలు! మాపులుచూస్తే మారాజుబిడ్డలు! వరాలుగాడు నన్ను అన్నాయంజేసాఁడా ఆఖరికి కళ్ళోయి తిరుగుతున్నాఁడు. ఈ రాఘం గాడు మాత్రము ఏమంత జయమవుతాఁడో నానూ చూస్తానుగా! అడముండ నేడిపించిన మొగాడికెప్పుడు జయకరంగాదు. ఎధవలు, తినేతినే కూట్లో మట్టోసుకొని పోతారు. గరితినే గాడిదికి సావుంది కాని, గరికెప్పుడు సావునేదు.

ఏటింతకీ వాడొక్క ప్రాణము. తిన్నాపోయె తినకున్నాపోయె. ఒక ఆడపిల్లను పెంచుకుంటాను. ఆడపిల్లయితే తొరగా తయారవుతుంది. నన్ను కనిపెట్టుకుంటుంది. నాకు వయసు మళ్ళేసరికి అది ఆదుకుంటుంది. నాకష్టం సుఖం సూత్తుంది. బుద్ధిమంతురాలైతే దాని సేతుల్లోనే, నాను సచ్చేటప్పుడు నాకేంవుంటే, అదెట్తాను. లేకపోతే దానికి నాకుసెల్లు. మొగాడొద్దుబాబూ! మొగాడిని పెంచుకుంటే, ఎప్పటికో కాని పెద్దోడుకాడు. ఇంకాడు పెద్దాడయి, నంజ, ఆడెందుకొచ్చాడు, ఈడెందుకొచ్చాడు, ఎక్కడేమి దాచావని తన్తాడు. నానాడపిల్లనే పెంచుకుంటాను. కాఫీహోటలెత్తేసి బియ్యపేపారం పెట్టుకుంటాను. (అనుచు పోవును)

---

## పదునేడవ రంగము

ప్రదేశము గది

[ప్రవేశము : మీనా, ప్రభాకరము]

8 వ అనుబంధము

మీనా—(ప్రభాకరము వసవ్యాముగఁ జూచుచుండును.)

ప్రభా—మీనా! ఇంతటి సంతోష సమయమున నీ ప్రేమైక దృక్కుల నన్నానందాబ్ధి నోలలాడించుటకు మారు నిరాకరించెదవేల!

మీనా—ప్రభాకరముగారు! మీ ప్రేమ నేనంగీకరింపజాలను.

ప్రభా—ఏ కారణమున నీ ప్రేమసింహాసనమునుండి నాకు పతనము గల్గినదో తెలిసికొనవచ్చునా, మీనా!

మీనా—నా ప్రేమ, సింహాసనమెంకాదు! ఒకవేళ నదియైనను మీ రెన్నడు దాని నధిష్ఠింపనప్పుడు మీకుఁ బతనమేలఁ గల్గును!

ప్రభా—మీనా! నీకొఱకే కదా, కృష్ణశాస్త్రికిఁ బ్రతీకారము సల్పితిని!

మీనా—మిమ్ము ప్రతీకారము సల్పుమని యెవ్వరు వేడుకొనిరి? ఇంతకు ప్రతీకార మెవ్వరిది?

ప్రభా—మీనా! అతడు నన్ను యనాథాశ్రమమునుండి తొలగింపలేదా? అదియు నీ సముఖముననే జరుగలేదా? దానికి నీవు సాక్షివి కావా?

మీనా—ఆయన మీకపకృతి సల్పిన మీరె ప్రతీకారము సల్పుకొనుడు. అంతియె కాని, నాకొఱకు మీ రాయనికి ప్రతీకారము సల్పిరనుమాట నుడువఁజెల్లదు.

ప్రభా—అయిన, మీనా! కృష్ణశాస్త్రిపై నీకు ప్రేమకలదా?

మీనా—ఆప్రశ్న మీరడుగవలసినదిగాదు. దానికి సమాధానము నేను చెప్పవలసినది కాదు.

ప్రభా—మీనా! నీమాతృదేవతకున్నతోద్యోగము నామూలమున లభింపలేదా?

మీనా—(కండ్లనీరు నింపుచు) మాతృదేవతకున్నతోద్యోగము లభించినది పితృదేవతకున్న యుద్యోగ మూడినది.

ప్రభా—కృష్ణశాస్త్రి నీ పితృదేవత యెట్లగును?

మీనా—నాకన్నమిడిన దాతయన్నము దీసివైచితిని పాపాత్మురాలను.

ప్రభా—మీనా! పొరపడుచుంటివి. నీకన్నమిడినదాత యతఁడు కాదు. నీకు, నాకు, కృష్ణశాస్త్రికి నన్నమిడిన మహాదాతలు, ఆ వితరణ గుణసంపన్నులు, స్వర్గమలంకరించి యున్నారు. మనము వారి యన్నముఁ దినుచున్నాము. కృష్ణశాస్త్రి యన్నము కాదు.

మీనా—నా శ్రేయమభిలషించిన కరుణామయుఁడు...

ప్రభా—నీ శ్రేయమభిలషించిన కరుణామయుఁడుగాఁడు. నీశరీర సుఖ మపేక్షించి నీకిడిన "మాట" "బోను" ఈయనాథాశ్రమము

అతఁడు కరుణామయుఁడుగాఁడు - కరుణావిహీనుఁడు. అతని హృదయము కరుణారసమైనచో నాడాతఁడు నన్ను తప్పక క్షమించియుండును. ఈదుస్థితి యేర్పడకయుండును. మీనా, నేను సమయమునకు రాకున్నచో—

మీనా—రాకున్నచో...!

ప్రభా—ఎంతయుపద్రవము వాటిల్లియుండెడిది?

మీనా—నాకేమియు యుపద్రవము వాటిల్లియుండెడికాదు.

ప్రభా—సర్వము సమ్మతముగనుండెనిదేమో!నిర్భాగ్యుడను, దూరాలోచనము చేయక తొందరపడితిని. (ఇంచుక నాలోచించి) మీనా, మంచిది. నాయపరాధమును సైరింపగలవను నమ్మకముతో నీసెలవుతీసుకొని పోయివత్తును.

మీనా—మీయపరాధములను సైరించుటకు నేనెంతటిదానను. అందున మీరిపు డీయనాధాశ్రమమునకు గార్యదర్శులు గదా!

ప్రభా—అదియు నీకొఱకె యవలంబించితిని. నీకొఱకె కాకున్న, నిరసించి యుండెడివాడను. కార్యదర్శిపదవియె కాదు కొసకు తోట మాలిపనియైన నీసంస్థయందు స్వీకరించి యుండెడివాడను. ఏవిధినైన నచటనుండి నీముఖబింబముఁ బలుమారు దర్శించుటయె నాజీవితాశయము.

మీనా—అయ్యో,నన్ను క్షమింపుడు. నిర్మలతటాకోదకమునఁ బెను పాషాణము పడినట్లు నామానస మిపుడు గలతనొందియున్నది.

ప్రభా—తగినంత కారణము లేదు! ఊరక యేల కలతనొందెదవు మీనా!

మీనా—నాయనగారు పాప ముద్యోగము లేక యెంతయవస్థ పడుచున్నారో!

ప్రభా—''నాయనగారు పాపముద్యోగములేక బాధపడుచున్నారు'' పడనిమ్ము ఆయవస్థ స్వయంకృతాపరాధమేగాని ప్రమాదజనితముగాదు.

మీనా—స్వయంకృతాపరాధము గానిండు, ప్రమాదజనితము గానిండు, యవస్థయెట్లు వాటిల్లినను దుస్సహము కాకతీరదు.

ప్రభా—''చెఱపకురా చెడెద'' వందురు. అదియిది.

మీనా—ఏమైన గానిండు, మీ ప్రేమ నేనంగీకరింపజాలను.

ప్రభా—''నిర్భాగ్యురాలవయ్యుమిమ్ములనుదక్కనొండొరులఁ ప్రేమింప''నని నాడు నీవుపల్కిన పల్కులు నిరర్థకములన్నమాట.

మీనా—ఆపరిస్థితులు వేరు. ఇపుడు మనసు మార్చుకొంటిని.

ప్రభా—''మనసు మార్చుకొంటిని'' కాదూ! సరి, మార్చుకొనుము. స్త్రీహృదయము పంకిల సమన్వితమగు జాఱుబాట యని పల్వురు వాకొందురు. అనుభవముచాలనివాడనై యందు బదతాడనమొనరించి గాలుజాఱి పడితిని. దానికి నేనే నిందార్హుడను. నీవుకావు. నే నీ యుద్యోగమునకు తక్షణమే రాజీనామా యిచ్చి పోవుచున్నాను. నీవు కృష్ణశాస్త్రిని దెప్పించుకొని మరల వానిపని వానికిప్పించి వానిబొందుచుండుము. (అనిపోవును)

మీనా—(విచారముతో)

మ. అకటా! ''శాస్త్రినిఁబొందుచుండుమని'' నిం ♦ దాలాపముల్ బల్కినా
యకళంకంబగు నీతివర్తనకుఁదీ ♦ ర్ఘాలోచనంబేమి చే
యక, సందేహముఁ జూపుచుండ, మదిరో ♦ షావేశమేకాక వే
రొక చింతన్ గననట్టిపూరుషుని నే ♦ నొల్లన్ ప్రభో శ్రీహరీ!

(తెరపడును)

## పదినెన్మిదవ రంగము

ప్రదేశము : వీధి

[ప్రవేశము : కృష్ణశాస్త్రి]

కృష్ణ—ఓపరమేశ్వరా! దీనబంధూ! ఈయవమానమేగతిభరింప గలను? నిన్న మొన్నటిదాక మంచినీతిపరునివలె చరించిన నాకపట నిర్దుష్ట చరిత్రము నేఁడు విద్యుద్వేగమును మించి లోకమంతయు నొక్కుమ్మడి నలము కొనినట్లగపడుచున్నదే! ఏయెడఁ జూచిన "నయ్యో! మీయుద్యోగముపోయినదా! ఎంతవిచారకరమైన విషయము" అని పెదవిరోదార్పులు పల్కి వెన్కకు దిరుగునంతముసి ముసి నవ్వులు నవ్వుకొనిపోవు నాపూర్వపరిచితులు నన్నుపహసించు విధము నామానసముం గలచివైచుచున్నది. నాప్రాణస్నేహితులై నాకు నిరతము వంగరతులు సల్పువారొక్కరు నేఁడు ముఖముచూచి సరిగ మాటాడకున్నారు. నాపతనము నావినాశమెల్లఱకు ముదావహముగా నున్నదికాబోలును! నరకాసుర వధానంతరము బాణసంచులుకాల్చి సంతోషము ప్రకటించుపౌరుల చందాన యీయాశ్రమ బాలబాలికలు నేఁడు రోళ్లు రోకళ్ళు మ్రోగించుచున్నారు!

ఇంతటి యవమాన సహితముగు జీవితమించుట గడుపుటకంటె వేరొక గ్రామమేగి జీవింతమన్న వేరొక యుద్యోగము సంపాదించుటకు నాకడఁ జాలినంత విద్యలేదు. లేక జీవిత మవమానరహిత మొనర్చుకొందమన్న మరణించుటకన్న మరియొకమార్గము కనిపింపదు. పూవులమ్మినయూరనే కట్టెలేవిధముగ నమ్మగలను? ఎందరో యనాథ బాలబాలికలకింతవర కాశ్రయమిచ్చుచున్న నేను నేడెవ్వరి యాశ్రమము చేరవలయునో తెలియకున్నది! అపకాలమున భార్యాపుత్రులుగూడ దూరమాదురుగదా!

ఉ. ధరపైఁ గ్రాలు సమస్తజీవులును నీ ♦ దాక్షిణ్యముం బొందియే
కరమున్ సౌఖ్యముఁ బొందుచుందు రటులన్ ♦ గాకున్నఁ గష్టింతురం
దుఱు దాక్షిణ్యము నీకెయున్న సుఖముల్ ♦ దుఃఖంబులున్ గల్గునే
పరమేశా! కడుచోద్యమయ్యెఁ శుభద ♦ ప్రజ్ఞావిశేషంబులున్ ?

—*—

## పందొమ్మిదవ రంగము

[ప్రవేశము : ప్రెసిడెంటు, ప్రభాకరము ఇరువురు
కుర్చీలపైఁ గూర్చుందురు]

ప్రెసి—What's the trouble Prabhakaram ?

ప్రభా—నాయెడల తమరు ప్రత్యేకప్రేమ వహించి ఈయున్నతోద్యోగము నాకిచ్చినారు, కాని దానిని యథావిధిగ నెరవేర్చుటకు నాకు మనోబలము చాలకున్నది. కావున దయయుంచి నారాజీనామా నంగీకరింప వేడుకొందును.

ప్రెసి—Don't be silly; మనోబలము చాలకున్నదా; ఏల చాలకున్నది?

ప్రభా—కృష్ణశాస్త్రిగారియుద్యోగభంగమునకు నేనె కారకుఁడను గదా యని యాయంశము తలచుకొనునపుడెల్ల హృదయము కుట్టినట్టు బాధపడుచుండెను.

ప్రెసి—నువ్వు కారకుడవేమిటి? వానికర్మ అట్లావుంది!

ప్రభా—విశ్వాసఘాతకుఁడనని నన్నెల్ల రపహసించుచున్నారు.

ప్రెసి—విశ్వాసఘాతకుడవు నీవుకావు. కృష్ణశాస్త్రి.

ప్రభా—నారాజీనామానంగీకరించి కృష్ణశాస్త్రిగారికేయుద్యోగము మరల ప్రసాదింపుమని మీపాదములంటి మనవిచేసికొందును.

ప్రెసి—అంత బలవంతమైన నీరాజీనామా నంగీకరింపగలను కాని కృష్ణశాస్త్రికి మరల యుద్యోగ మీయఁజాలను.

ప్రభా—అయిన నారాజీనామా నంగీకరింపుడు.

ప్రెసి—ఇంతలో నంగీకరింపను! తగినంత కారణము నీవునాకు చూపవలెను! అదియుగాక, రాజీనామా యిచ్చినతర్వాత నేమి చేయ దలంచుకొంటివో నీ విపుడు నాకుఁ జెప్పవలెను.

ప్రభా—ఎచటికైనఁబోయి యీనింద బాపుకొందును.

ప్రెసి—You talk like a Child, Prabhakaram నీవు Mind పాడుచేసుకొనుచున్నావు.

ప్రభా—అయ్యా! నా Mind పూర్తిగా పాడయింది. కనుక నన్ను క్షమించి నా రాజీనామా నంగీకరింపవలెను.

ప్రెసి—పనికిరాదు. నీరాజీనామా నేనంగీకరింపను. అవును కాని ప్రభాకరము! నీవు సరస్వతమ్మకీ విషయము చెప్పితివా?

ప్రభా—లేదండి! ఆమె...

ప్రెసి—ఆమె......?

ప్రభా—డాటర్‌తో చెప్పితిని

ప్రెసి—డాటర్‌తో చెప్పితివా? That's no use. She is another fool like you. Go and speak first to Saraswatamma about this matter and see what she has got to say.

ప్రభా—చిత్తము. (అని పోవుచుండును)

ప్రెసి—Look here ప్రభాకరము! నువ్వు రిజైను చెయ్యడము నాకెంతమాత్రము ఇష్టములేదు.

ప్రభా—నాకును పూర్తిగా నిష్టములేదండీ. కాని యనివార్యమైన పరిస్థితులవలన నట్లు చేయవలసి వచ్చుచున్నది.

ప్రెసి—I dont believe you! వెళ్ళిసరస్వమ్మతో మాట్లాడుముందు. ఆమె యభిప్రాయంకూడా తీసుకో! అన్నీ కుఱ్ఱకుఱ్ఱతలో చనలు! కఱ్ఱతనం చేష్టలు! ఎల్ల కాలం కుఱ్ఱతనంఅయితే ఎలాగ వెళ్ళు!

ప్రభా—(ప్రెసిడెంటుకు నమస్కరించును)

(తెరపడును)

—౯—

## ఇరువదియవరంగము

### ప్రదేశము : వీధి

[ప్రవేశము : ప్రభాకరరావు]

అనుబంధము 10

ప్రభా—(ఆలోచించుచు) స్త్రీహృదయము పంకిలసమన్వితమగు నాటుబాట. అనుభవము చాలనివాడనై యందు బడతాడన మొన ంచి కాలుజారిపడితిని. నాకీయుద్యోగ మక్కరలేదు బాబో యన్నాను. ప్రెసిడెంటుగారు తమపట్టువిడువకున్నారు. అది నాపురోభి వృద్ధికే కావచ్చును కాని, నాహృదయమున తేళ్ళు, జెర్రులు ప్రాకు చున్నట్లున్నది. ఎవ్వరితో చెప్పుకుందును. చెప్పుకున్న నేమిప్రయోజ నము. సరస్వతమ్మ! ఆమె మాత్ర మేమి చేయగలదు? ఛీ పాడుజన్మము!

[అనుచుండ ప్రవేశము : వైద్యనాథము]

వైద్య—(టిక్కట్టుబుక్కు చేతపట్టుకొని) **Good morning Sir!**

ప్రభా—(నివ్వెరపడి చూచుచుండును)

వైద్య—మీకూ Calcutta tariff club Sweep ఎఱుకదా? మము దానికి యీ District కి Commission Agent గా పని చేస్తాము. మీకు కావలిస్తే ఒక్కటిక్కెట్టు తీయండి సామి

ప్రభా—అయ్యా! నాకు లాటరీటిక్కెట్టు వొద్దు.

వైద్య—ఏమిసామివద్దంటారు? Derby sweep టిక్కెట్టుబద్ధం గా ఎవరైనా? Last year Derby sweep కి Three lakhs sir t Prize.

ప్రభా—నాకు తెలుసునండి. కాని, లాటరీ జూదములాంటిది. నాకు వలదుబాబు!

వైద్య—జూదమ్‌లాటరీఐతే Lisence యిస్తారాGoverment? ప్రపంచకములో కంతా ఒక్క Calcutta sweep సామి Genuine sweep

ప్రభా—కావచ్చును. కాని నాకు వలదు.

వైద్య—అయ్యో! వెర్రిసామి! సూడండి ఎంత గొప్పగొప్ప వారు టిక్కట్లు తీసుకున్నారో!

ప్రభా—గొప్పగొప్పవారికేమి తీసుకోక? వారికి డబ్బుఊరికే మూలుగుతోంటుంది. అదెలా కర్చవడము?

వైద్య—బీదవారుకూడా వున్నారుసామి! సూడండి, సూడండి. (అని చూపుచుండును)

ప్రభా—(చూచుచు) ఎలాగ టిక్కెట్టు?

వైద్య—ఎంతో లేదండి. Ten rupees!

ప్రభా— My Good! పదిరూపయలే!

వైద్య—ఉద్యోగములో వున్నవారు మీరుఅట్లాగంటే ఎట్లా సామి? ఖర్చుల్లో యిదిఒకఖర్చనుకుంటే ఏమో ఒక chance తగుల్తే తగుల్తుంది.

ప్రభా—మనకు ఏ chance లు తగలవు వట్టి పనికిమాలిన వాడను నేను.

వైద్య—అట్లా నిందించుకోకండి సామి!

ప్రభా—మీ కేమిటికి interest యిందులో?

వైద్య—నాకేమిinterestఉన్నదంటారా?Itell you! listen! మీదగ్గర, మీదగ్గర collect చేసి డబ్బు పంపుతామా Calcuttaకు, నేను అమ్మినటిక్కెట్లలో ఎవ్వరైన ఒక lucky personఉండి టిక్కెట్టు win చేస్తే నాకు 10% commission మామూలు ఉందిసామి!

ప్రభా—అలాగా Alright! అయితే ఒక టిక్కట్టు చింపండి.

వైద్య—తప్పక సూడుసామి, (అనిటిక్కట్టు వ్రాయుచు)తమ Non-de-plume ఏమి సామి?

ప్రభా—అంటే!

వైద్య—అంటే, మీ దేముని పేరు, లేక మీకు ఒక అభిమాన వస్తువు పేరు యిట్లా టిదిసామి, లేక భార్య పేరు; ఏదైనా ఒకటి!

ప్రభా—నా పేరు వ్రాస్తారు గదూ ?

వైద్య—మీ పేరు వ్రాస్తాను సామి, మీ పేరు కాక ఇంకొక పేరు చెప్పండి! మీ భార్య పేరు చెప్పండి చాలు.

ప్రభా—నాకింకా పెళ్ళి కాలేదు.

వైద్య—ఇంకా పెండ్లి కాలేదా? సరిదా కాబోయే భార్య పేరు చెప్పండి ?

ప్రభా—(నగుచు) చెప్పమన్నారా!

వైద్య—చెప్పు సామి రాస్తాను.

ప్రభా—"మీ...న" నేను గాలిలో మేడలు కట్టుచున్నాను.

వైద్య—అది సాలు తను పేరు చెప్పండి.

ప్రభా—ప్రభాకరము

వైద్య—అయితే వుండుసామి, నాకు ఒక Idea తోస్తుంది. "మీనా ప్రభాకరము" అని నాన్ డిప్లొమ్ పెట్తాను.

ప్రభా—బాగుంది పెట్టండి.

వైద్య—(టికట్టు చింపియిచ్చును) భద్రం సామి !

ప్రభా—(జేబులో నుంచుకొని) భద్రంగానే వుంచుతాను.

వైద్య—మనీకి యింటికి రమ్మంటారా ?

ప్రభా—రండి మీరెప్పుడొచ్చినా ఇచ్చేస్తాను.

వైద్య—మీదగ్గర డబ్బుకు పరవాలేదు Sir! (అనిపోవును)

ప్రభా—ఇపదిరూపాయలు దండుగ, కానిమ్ము, దండుగలలో నిదియొక దండుగ, నా బ్రతుకే తుమ్ము దండుగ! (అనిపోవును)

(తెరపడును)

—౯—

# భా గ్య రే ఖ

## ప ం చ మా ం క ము

### ఇ రు వ ది యొ క ట వ ర ం గ ము

ప్రదేశము పడకటిల్లు

[ప్రవేశము : సరస్వతమ్మ మీనాక్షి]

అనుబంధము 11

మీనా—(మూతిబిగించుకొని కూర్చుండును)

సర—(మీనాక్షి చెంత జేరి) అమ్మా మీనా! ఏమే, అలాగుంటున్నావు! రెండుమూడు దినాలనుండి ?

మీనా—అబ్బ! ఏమీలేదే, కడుపులో ఏదో బెంగగావుంది.

సర—బెంగెందుకమ్మా ?

మీనా—ఏమిటో చెప్పలేను.

సర—ఏమిటో చెప్పలేకపోతే నాకెలా తెలుస్తుంది పిచ్చిదానా బెంగ ఫలానిదని చెప్పాలికాని నువ్వుబొత్తిగా చిన్నపిల్లవు – అజ్ఞానురాలివి కావు కదా ?

మీనా—నువ్వేమన్నా సరేకాని, నేనుచెప్పలేనే ఫలానిదని.

సర—(ఆలోచించి) మీనా! ప్రభాకరము కనబడుతున్నాడా యీమధ్య ?

మీనా—ఆయనమాటెత్తకే.

సర—అదేమే అలాఅంటున్నావు ?

మీనా—ఏమీలేదు! ఆయనంతటివాడాయన నాయంతటి దానను నేను.

సర—అతగాడొచ్చి "నాకేపనివొద్దు సరస్వతమ్మగారూ, రిజైను చేశేశి ఎక్కడకో పోతా"వని దేవుల్లాడుతున్నాడు! నువ్వు చూస్తే అన్నందినవు. ఒంటిమీద నీళ్ళుపోసుకోవు. ఆ చీరమార్చి యింకోచీర కట్టుకోవు - చెప్పినమాట వినవు- మూతిబిగించుకొని కూర్చున్నావు - ఎలాచావను ?

మీనా—ఎప్పుడు కనబడ్డారే ప్రభాకరంగారు నీకు ?

సర—ఇదిగో మొట్టబెట్టుకొని పెట్టుకొని యిప్పుడే అతనలా వెళ్ళాడు; నేనిలావచ్చాను. ఏవిటో పనిమానేస్తానంటాడు-ఎక్కడకోపోతానంటాడు. ఒకమాట కొకమాట కెక్కడా అర్థంలేదు. సందర్భములేదు. ప్రెశిడెంటుగారు సరస్వతమ్మగారిని చూడమన్నారంటాడు ఒకసారి, ఏవిటినాయనా. నీకు పనిమానెయ్యాలని యెందుకు బుద్ధిపుట్టిందంటే, కిమన్నాస్తి, మాటాడడు. ఏవిటోవుంది కారణం. తల్లిముండగదా అని నువ్వుఅయినా చెప్పవు. ఒకచోట పనిచేస్తున్నాము తల్లిలాంటిదాననే తనతల్లి అయితే ఒకటి నేనైతే ఒకటినా అని భావించుకొని అయినా అతడు చెప్పడు.

మీనా—ప్రభాకరంగారేమి చెప్పేరే అమ్మా నన్నుగురించి!

సర—నువ్వేమి చెప్పావతన్నిగురించి ! అతనూ అలాగే చెప్పాడు నన్నుగురించి. ఏవిటో మీలోమీకే అర్థంగావాలి కాని నాకేం కొరక బడడంలేదు.

మీనా—ఇంకేమయినా చెప్పారా అమ్మా ?

సర—"వెఱ్ఱికుదిరింది రోకలితలకిజుట్టుమని" లసలేమీ చెప్పలేదంటుంటే యింకేమయినా చెప్పారా అంటావేమిటే మీనా !

మీనా—అమ్మా! ప్రభాకరంగారిని చూస్తే అసహ్యం వేస్తున్నదే!

సర—ఏం? అతనిఆస్తి నువ్వుపడేసుకున్నావా? నీఆస్తి అతను పడేసుకున్నాడా? ఏవిటో దిక్కుమాలినవాళ్ళమంతా ఒక చోట చేరాము. ఇంత కూడూగుడ్డా దొరుకుచున్నదని సరిపుచ్చుకోక ఒకరిని చూస్తే మన కసహ్యాము, మననిచూస్తే ఒకరికసహ్యాము. ఎందుకే యివన్నీని తెలివితక్కువదానా?

మీనా—అమ్మా! అలా అంటావుకదా! బాబయ్యగారి పని పోవడానికి ప్రభాకరంగారేకాదు కారకులు?

సర—ఎవ్వరూ కారకులుగారు; అతనిగొయ్యి అతనే తీసుకున్నాడు.

మీనా—అయితే అమ్మా! నాయనగారికి మళ్ళా వుద్యోగము దొరికిందో లేదో, పాప మేమి చిక్కులు పడుచున్నారో?

సర—చిక్కులుపడేవాళ్ళంతా ఏమిచిక్కులు పడుచున్నారో ఆయనా ఆచిక్కులే పడుతున్నారు. మన కవసరమైనది అవసరము కానిది ప్రసంగము మనకేల?

మీనా—మన కవసరం గాకపోవడమేమిటే అమ్మా? ఆయనేగా మనలనిందులోఁ జేర్పిస్తా!

సర—అవును. నేను కాదన్నానా? చేర్పించారు బాగానే వుంది సంతోషించాము. నాయనగారు నాయనగారిలాగ వుండాలి కాని మరి యింతలో యీవంకరపని యెందుకు?

మీనా—అమ్మా! వెనక విశాలాక్షి అనే అమ్మాయి నిలాగే బలవంతంచేస్తే నూతిలోపడి చచ్చిపోయిందట?

సర—అదే నేనూచెప్తుంట నాయనగారికిది క్రొత్తకాదు. క్రొత్తకాకే! ఫలసాయము తింటున్నారు.

(అనుచుండ నొకబాలకుడువచ్చి)

బాల—(మీనాక్షినిఁజూచి) ప్రభాకరంగారీయుత్తరము మీ కిమ్మన్నారండి!

మీనా—(ఆతురతతో) నాకా! ఏదీ? (అని యందుకొనును)

బాల—మరి నేవెళ్ళితానండి.

మీనా—ఉండబ్బాయి! అయ్యో! ఏమిటీతొందర? చదువుకో నిస్తావా?

సర—ఉండవోయి! ఒక్కనిముషం!

బాల—సరే! చదువుకోండి. ఉంటాను.

మీనా—(యుత్తరము విప్పి చదువుచు)

"ప్రాణసమానయగు మీనాక్షికి ప్రభాకరము యథావిధిగ నాశీర్వదించి వ్రాయునది.

ప్రియతమా!

దైవబలము చాలక కాబోలు మన పెద్దలు పెనర్చుకొనిన ప్రతిజ్ఞ నెరవేర్చుకొనఁ జాలకపోవుచున్నాము. ఇందు నా ప్రారబ్ధము కూడ కొంత కలసియుండవచ్చును. కాని ప్రమాద వశముచే నైన నీయందు దోషము కలదని నేను తలంపను. దోష మంతయు నాపైననే పెట్టుకొందును.

మీనా! నవనవోపేతమగు ప్రేమాంకురములు, నా హృదయ భూమిని యిట్టె నాటుకొని యట్టె ధ్వంసమైనవి. ఆశాభంగమునకు దురపిల్లుచున్నాను. కాని, నీప్రేమ తిరస్కారమునకుగాదు. నీవువచించి నట్లు నీప్రేమ సింహాసనము నే నధిష్ఠింపనపు డందుండి నాకుఁ బరప మేలకల్గును? బేలనై యధిష్ఠించితినేమో యనుకొంటిని.

మీనా! విడసియుండియు నిన్నుఁ జూచుభాగ్యము లేకపోవు చున్నది! మొత్తముమీఁద బ్రదుకేభారముగ దోచుచున్నది! కావున తనువు బాయనిశ్చయించుకొని కడపటి సందేశముగ నీ లేఖ వ్రాసి నందులకాగ్రహింపకుము! నేటిరాత్రి విమగంధకము నూరుకొని—అర్ధరాత్రమున—అసువులు బాయుచున్నాను. ఆత్మహత్యా మహా పాతకమున నరకకూపమునఁ బడియు నీపురోభివృద్ధియె సర్వదా కాంక్షించుచుందును. అమ్మగారికి నా వందనములు. నీ చెల్లెలు లలి తకు, నీకు, నా యాశీర్వచనములు.

నీ పూర్వప్రియమిత్రుడు
ప్ర భా క ర ము

(గిఱ్ఱున సరస్వతమ్మ వైపు దిరిగి) అమ్మా! ఇక్కడ నువ్వుం డవే! నేను వెళ్ళి ప్రభాకరముగారితో ఒక్కసారి మాట్లాడివస్తాను. రా, అబ్బాయి, ఎక్కడున్నారాయన?

బాల—వారింట్లోనే ఉన్నారండి!

సర—ఒసేవ్! మీనా! ఏమిటే నీ దుడుకుతనం?

మీనా—అమ్మా! ఇపుడేమి అనొద్దు నువ్వు నన్ను! అనక బాగా చీవాట్లు పెట్టుగాని! (అనుచు బాలకునిఁ జేయిపట్టుకొని యొక్క పరుగునఁ బోవును బాలకుడును పోవును)

సర—(విచారగ్రస్తురాలై తానును పోవును)

(తెరపడును)

—*—

# ఇ రు వ ది రెం డ వ రం గ ము

## ప్ర దే శ ము, వీ ధి

[ప్రవేశము : పాలమనిషి]

పాల—ఏటీ! ఈ ఎదవబియ్యేపేపారం! అన్నీ అరువులే! అందరి కరువులిచ్చేసి నానెలా బదకను? తలమాసినోళ్ళంతా కాతా ఎట్టడమే? మా యిచ్చి సచ్చేటోళ్ళలాగ! ఉన్నోళ్ళకీ లేనోళ్ళకీ అదే తెగులు! కిట్టశాస్త్రిగోరు పెద్దమనిషిగందా అని 'ఈరమ్మా, నాకిపుదుద్యోగము లేదు, మా ఇబ్బందిలోవున్నాను. కొద్దిరోజులాగావంటే నీకు రావలసినదిచ్చేస్తాను. నాల్గురోజులు కాపాడు నాతల్లీ అని కాళ్ళా 'ఏళ్ళాపడ్డే ఏటి పెద్దమనిసి, కట్టం ఎవరికైనా వత్తుందని మూడు గుళ్ళ బియ్యము అరువుఇచ్చేను. ఇపుడు మనిషి కాపడ్డు! నా నేలా సవ్వాను?

మొగోడెవడో ఒకడుంటే ఇంత అద్దానం కాకపోనునాబతుకు. ఆడముండనుచేసి అందరూ ఆడిస్తున్నారు నన్ను! ఆ రాముం చచ్చి నోడు తిన్నగావుంటే, యిన్నిపాట్లు రాకపోనునాకు! అఖరి కలా ఎల్తారో, నారోజు లేమీ పాలిపోవడం లేదు! కాఫీనీళ్ళ, కాసిపడి, ఉన్న రెండొందలు, ఆయెదవహోటలికి తగలేశాను. అఖరికి కన్నోళ్ళకీ, చేరదీసినోళ్ళకీ దూరమై పోనానో (అనియేడ్చుచుపోవును)

---

# ఇరువదిమూడవ రంగము

## ప్రదేశము, పడకటిల్లు

[ప్రవేశము : ప్రభాకరము]

ప్రభా—అహా! స్త్రీ లెంతటి మోసకత్తెలు?

సీ. వేరింటికాపురాల్ ♦ వెలయఁజేసి, సహోద
రుల నెడబాపెడు ♦ ఖలులుస్త్రీలు,
నీతిపరుల, నవి ♦ నీతి పరులుగ, నా
నర్చుక్రూర పిశాచగ ♦ ణంబుస్త్రీలు,
కులహీనుఁజేసి వ్యా ♦ కులతఁ బఱచుఁగన్న
వార్నిఁ గట్టుకొనిన ♦ వార్ని స్త్రీలు,
సంఖ్యకుమించిన ♦ జగడాలకుఁబెను, హ
త్యలకెల్ల హేతుభూ ♦ తంబుస్త్రీలు,
తే. గీ. పరమయోగీంద్రులకుఁ గూడ ♦ మరులుగొలిపి
మంటగల్పువారల తపో ♦ మహిమస్త్రీలు
పరశురాముఁడు మున్ను భూ ♦ పతుల, నఱికి
వైచినవిధి నఱికివేయ ♦ వలదెస్త్రీలు!

మన మాతృదేవతలును, మన సోదరీమణులునుగూడ స్త్రీలే అయినను వారు వారి పురుషుల నెప్పుడెన్నివిధముల నెంతగా నేడ్పించు చుందురో! జలాంతరమున మత్స్యపదతాడనమును స్త్రీ హృదయమును తెలియఁజాలమందురు! అందెంతేని సత్యముఁ గలదు.

"తాఁజెడ్డకోతి వనమంతయు జెఱచె" నన్నట్లు నేను భ్రష్టుడనైనది చాలక నా మాతాపితృ సమానుడగు నా శ్రేయోభిలాషి నా బాల్యమునుండియు నన్నతి గారాబమునఁ బెంచుచుండిన కృష్ణశాస్త్రి యన్నములో మట్టికొట్టితిని. పితృద్రోహి యనుసడి నాయెడ

లాంఛనపరకు నన్ను వెంటాడుచుండును గాబోలు. పరమేశ్వరా! నాకేల నీకృతఘ్నుత నెండగట్టితివి!

[ప్రవేశము : మీనాక్షి]

మీనా—(ప్రభాకరమునుంజూచి) అయ్యా! నమస్కారము.

ప్రభా—(ప్రతినమస్కారమొసంగక విముఖుండుగ నుండును.)

మీనా—మీకు విమగంధకము నూరుకొని త్రాగి యసువులం బాయునక్కర యేమి కల్గెను?

ప్రభా—అది స్వవిషయము! స్వవిషయములో నన్యులు జోక్యము కలుగజేసుకోన గూడదు.

మీనా—అయిన నన్యులలో నన్ను చేర్చిరా?

ప్రభా—అన్యులలోనే కాదు కేవలము ముఖమెఱుగనివారిలోం గూడ చేర్చితిని.

మీనా—అటులైనచో (చూపుచు) నీ యుత్తరమేల మీరు నాకు వ్రాసిపంపిరి?

ప్రభా—వ్యాకులచిత్తముతో నేమిచేయుట కెద్దితోంపక మీకా యుత్తరము వ్రాసినమాట నిక్కువమే! అది నేనిపు డుపసంహరించుకొనుచున్నాను! దానివలన మీకెట్టియిబ్బంది కల్గినను క్షంతవ్యుడను.

మీనా—ఉద్యోగము మానుకొని యెక్కడకో పోయెదనని మాయమ్మతో చెప్పిరట!

ప్రభా—ఒక్క మీయమ్మగారితోడనే కాదు, మీతోడం గూడ చెప్పితిని, మీకు జ్ఞాపకము చాలదు కాబోలును!

మీనా—ఊరకట్లంటిరనుకొంటిని!

ప్రభా—"పిల్లికి చెలగాటము! ఎలుకకు ప్రాణపోకట!"

మీనా—అవునుగాని, విమగంధకమునుమాట చెప్పరు?

ప్రభా—చెప్పిన నేమిప్రయోజనము!

మీనా—ఏమి ప్రయోజనము కలదని మీ లేఖఁ గనునంతనె గుండెలు కముకుకొనుచు మీకడకు బర్వెత్తుకొని వచ్చితినో ఆ ప్రయోజనముకొఱకు మీరు నాకు జెప్పవలెను. (అనుచు జెంతకుజేరి కర గ్రహణ మొనరించి) ప్రభాకరముగారు చెప్పరు!

ప్రభా—వేఱుగ నేమి చెప్పవలెను? అర్ధరాత్రమున కంతయు నెఱుకపడగలదు.

మీనా—మిమ్ముల నాత్మహత్య నొనరించుకొన నిత్తునా! మీరు మరణించినవెనక నేనుమాత్రము జీవించి యేమిసార్థకము!

ప్రభా—ఏమి కల్లబొల్లిమాటలు? పోయి, కృష్ణశాస్త్రికడ వచింపు మీమాటలు!

మీనా—కృష్ణశాస్త్రిగారిపై నాకుఁ బితృవాత్సల్యము కాని మరెట్టి వాత్సల్యము లేదు! ప్రభాకరంగారు, మీరు నా సౌశీల్యము శంకింపవలదు.

ప్రభా—మీకు నాకెట్టివిధమైన సంబంధము లేనప్పుడు మీసౌశీల్యము శంకించుట, శంకింపకపోవుట నాకేమియగత్యము.

మీనా—ఉద్రేక పూరితనై నాఁడు మిమ్ముల నధిక్షేపించిన మాట సత్యము. అందులకు నన్ను మన్నింపవలయును. మనో వాక్కాయ కర్మల మూఁడింటను మిమ్ముల ప్రేమించియున్నాను. హృదయ దౌర్బల్యముచే మిమ్ముల పరుషవాక్యములాడి మీమనసు నొప్పించినందులకు సాష్టాంగదండప్రణామము లాచరించుచున్నాను. (అని మోకరింపబోవుచు) మీరు విషగంధకము నూఱుకొని త్రాగవలదు.

ప్రభా—(వలదని వారించి) మీనాక్షిగారు, మీప్రేమ నే నంగీకరింపజాలను.

మీనా—అంగీకరింపకున్న మీరు నూఱుకొను విషగంధకములో నాకు సగభాగమీయుఁడు. నేనును మీత్రోవఁ బట్టెదను.

ప్రభా—"మీ ప్రేమ సింహాసన మధిష్ఠింపనివారి త్రోవ" మీ రేల పట్టెదరు ? వేరుత్రోవఁ జూచుకొనుఁడు.

మీనా—మైమరచి పల్కిన పల్కులు పాటింపవలదు. నన్ను మన్నించితినని మీరభయహస్త మీయవలెను. విమగంధకపుమాట మరచిపోవలెను. లేకున్న నేనిందుండి కదలను. నిరశనవ్రత మొనర్చెదను

[అనుచుండగా ప్రవేశము : వైద్యనాథము]

వైద్య—(ఒక టెలిగ్రాము ప్రభాకరమునకిచ్చి) చదవండి Sir యీ టెలిగ్రామ్ ?

మీనా—(ఇంచుక దూరమున నిలిచియుండును)

ప్రభా—(ఆతురతతో నందుకొని టెలిగ్రా మిట్లుచదువును)

Calcutta dated 4th, Hours 12-40 Meena Prabhakaram Ticket No 08006 has drawn "Black Panther" First Prize two lakhs Eighty Five thousand six hundred Rupees.

వైద్య—నాడేమి సెప్పిని మీతో సామీ ? టిక్కట్టు తీయ నన్నారే ?

ప్రభా—(సంతోషముతో నుప్పొంగుచు) మీనా ! (అని ప్రక్కనున్న మీనాక్షినిఁజూచి యామెహస్తము ముద్దిడుకొనుచు) మీనా ! మనమిప్పుడు లక్షాధికారుల మైతిమి. మీనా ! మనము లక్షాధికారుల మైతిమి. లక్షాధికారుల మైతిమి.

మీనా—(ఆశ్చర్యముతోఁ జూచుచుండి) మనము భిక్షాధికారులము లక్షాధికారుల మెట్లయితిమి ?

ప్రభా—లక్షాధికారుల మైతిమి! దాదాపు మూఁడులక్షలకధిపతుల మైతిమి.

వైద్య—డర్బీలాటరీలో అయ్యగారు ఒకటిక్కట్టుతీశారమ్మా. అది Black Panther అనే గుఱ్ఱం ఫస్టుప్రయిజు కొట్టింది. దానికి, అయ్యగారికి 2 లక్షల 85 వేల ఆరువందలు రూపాయలువస్తుండాయి.

మీనా—నిజమే! నిజమే! ప్రభాకరంగారు! నిజమేనండీ!

ప్రభా—నిజం. మీనా! నిజం, ఇదిగో టెలిగ్రాం.

వైద్య—అయ్యగారు బహు అదృష్టవంతులండి అమ్మా!వారు మీకేమి కావాలా?

మీనా—(సిగ్గు నభినయించును)

ప్రభా—ఈమెయే, నాఁడు మీఁతో నేను చెప్పిన అమ్మాయి "మీన",

వైద్య—Non de-plume లో పెట్టిన పేరుయీఅమ్మాయిదా సరి సరి.

మీనా—(ఆశ్చర్యముతో) నాపేరు ఎందులో పెట్టినారు?

ప్రభా—(నవ్వుచు నిలుచుండి) ఈమెపేరుఎందులో పెట్టారో మీరే చెప్పండి వైద్యనాథంగారు.

వైద్య—నన్నే చెప్పమన్నారా? సరిసరి ఇపుడు గెలుపుకొట్టిన టిక్కెట్టుకే అయ్యగారు ఒకపేరు పెట్టారు. అందులో సగము పేరు మీది, సగము పేరు వారిది కనుక మీరిద్దరూ మంచిఅదృష్టవంతులు. అనుభవించండి భాగ్యం వస్తూండాది. సక్కగా పెండ్లి చేసుకోండి బిడ్డలను కనండి.

మీనా—(సిగ్గునభినయించును)

ప్రభా—చూచితివా వారేమి చెప్తున్నారో?

మీనా—(ప్రభాకరమువంక గ్రీగంటఁ చూచి యూరకుండును)

వైద్య—అట్లా కానివ్వండిసామి పెద్దవాడిని సెప్తున్నాను (ప్రభాకరమువై పుజూఁచి) సెలవు తీసుకుంటాను నన్ను మరచిపోకండి బాబుగారు! (మీనాకువై పు జూఁచి) నన్ను మరచి పోకండిఅమ్మ గారూ!

ప్రభా—మీ10% మీకిచ్చేస్తాను. డబ్బుతెప్పించండి వైద్య-నాదంగారు!

వైద్య—డబ్బు ఎల్లుండి సాయంత్రాని కొస్తుందండి సామి Calcutta Tariff club lottery దగావుండదు బాబు !

ప్రభా—సరే వెళ్ళిరండి.

వైద్య—(మీనాక్షికి చుక్కి) వెళ్ళివస్తానమ్మా! (అని పోవును).

ప్రభా—(మీనాక్షిని చెంతకుఁ జేర్చుకొని) మీనా! "సముద్ర పుష్పాం, నడవియుసిరి కాయ" చందమున వికతభాగ్యులమై మన మీ యనాథాశ్రమముఁ జేరితిమి. "తోలుక్రింద వ్రాత" దొంగవ్రాత కదా! ఎప్పటికేది ప్రాప్తించునో యెవ్వరి కెఱుకపడదు. ఇంతజరుగనై యుండి కాఁబోలు మన మొండొరులము ప్రేమించుకొనుట, తదుపరి తత్ప్రేమ నేవగించుకొనుట, విషగంధకము నెపమున పునస్సమాగమ భాగ్య మొదవుటఁ బ్రాప్తించెను. ఇది యంతయు నీశ్వర సంకల్పమే! అగ్నికి వాయుదేవుఁడు తోడ్పడినట్లు మన ముభయుల పేరిట నేనొక లాటరీ టిక్కెట్టు తీసుకొనుట దైవికముగ నాటిక్కెట్టే యింతటి యైశ్వర్యము మనకుఁ గూర్చుట తటస్థించెను. కావున నీయైశ్వర్యము మన మొక్కరమే యనుభవింపక దైన్యస్థితియున్న తోడిమానవులకుఁ గొంత వినియోగింతము. తొలుదొల్త కొంచెము అన్నదానము కావింతము. బ్రాహ్మణులకు పెట్టుట నాకిష్టము లేదు. కుంటివాళ్ళకు, గ్రుడ్డివాళ్ళకు పెట్టవలయుననియున్నది. ఏమి నీయభిప్రాయము !

మీనా—నా యభిప్రాయము మీయభిప్రాయమే.

ప్రభా—మంచిది. ముందు మనముపోయి అమ్మగారితోడను ప్రెసిడెంటుగారితోడను నీ శుభవార్తఁ జెప్పవలయును. రమ్ముపోవుదము.

అనుబంధము

(తెర పడును)

# ఇరువదినాల్గవ రంగము

ప్రదేశము : వీధి

[ప్రవేశము : కృష్ణశాస్త్రి]

కృష్ణ—(మాసినగడ్డము, చిరిగిపోయి రోడ్డుదుమ్ములో నిండిన బట్టలు ధరించి వెఱ్ఱివెఱ్ఱిగఁ జూచుచు) సంతర్పణలోకి నన్ను రానియ్యరు? ఎవళ్ళురా, నన్ను రానియ్యనివాళ్ళు? (వికృతముగా నవ్వుచు) ఇదిగో! చూడు, నేను వేములవాడ భీమకవిని. మీరు సంతర్పణలోకి రానీకపోతే పప్పులన్నీ కప్పలై పోవాలని అన్నమంతా సున్నమైపోవాలని చెప్పేస్తాను అంతే. అమటూకలా జరిగిపోతుంది అంతే! హిహిహీహిహి! అపుడు మీరంతావచ్చి నాకాళ్ళమీదపడి బతిమాలుకుంటారు! అపుడు మళ్ళీ మరోపద్యం చెప్పేస్తాను! కప్పలు పప్పులయిపోతాయి. సున్నం అన్నమైపోతుంది నీ మొఖం నీకుఁ గవిత్వమొకటా అంటున్నా రామాలకొందఱు వెధవాయిలు. ఏం, నేనుకవిత్వము చెప్పఁగూడదా! మామూలు కూరగాయిల కవీశ్వరునికాను, మహాకవీశ్వరుడిని! ఆశుకవిత్వం చెప్పనా? ఆశుకవిత్వం! నేనొక్క మహాకవీశ్వరుడనే కాను. గొప్పయాక్టర్నీ కూడాను! యాక్టు చెయ్యనా? రండి అందరూ నాచుట్టూ గుండ్రంగా కూర్చోండి! సద్దుచేయొద్దు అబ్బాయిలూ! ఉష్! అబ్బ ఎవరామాల చెవులు కొరుక్కుంటున్నారు. Silence Please! "హరిశ్చంద్రుఁడు వల్లకాటిసీన్" నేను హరిశ్చంద్రుణ్ణి! చంద్రమతి పుట్టింట్లోవుంది. చూడండి ఇదుగో కండ (అని చేయి వయ్యారముగా బుజముపై పెట్టుకొని) యీ చెయ్యే కఱ్ఱను కోండి. "స్వామియగు వీరబాహుడునన్ను హరిశ్చంద్రుడా కాదుకాదు వీరబాహుడా! నేటిరాత్రియంతయు స్మశాన వాటికయందుఁ గావలియుండియుదయమున నేటికి వచ్చినపుడే కుండనిండ క్రొత్తకల్లు నింపు

కొని దమ్మనెను, సుతాభాండమూ నీవుపూజ్యురాలవు! కాకన్న చో విశ్వవిశ్వంభరా దేవి కాస్థానంబగు నీభుజపీఠిక నెట్లధిష్ఠించియుందువు! అంధకారమా! కన్నులున్న వారినే గ్రుడ్డివారిని చేయుచుంటివికదా!" (నోటితో ఈలవేసి) "కలవారియిండ్లలోపలి" (విశ్వృతముగానవ్వుచు) మఱచిపోయాను పద్యము. ప్రోమ్టరు లేడు పోనీ రంగూన్ రౌడీ యాక్టుచెయ్యనా! "రౌడీలకెల్ల రౌడీ" అన్నపూర్ణ Absent. (తాగి త్రుళ్ళిన వానివలెనటించి) "My lady అన్నపూర్ణాదేవి గారి లాగు న్నారు!" (అనుచు నేలనుబడి మరలలేచి) ఒద్దు! అచ్చిరాలేదు! ఇది యాక్టుచెయ్యను, మరొకటివేస్తాను! అవును కాని, ఓ దబ్బియ్యరు ఒక్కడబ్బుయివ్వరు? దబ్బియ్యకుండా పూరికే చూసిపోతారా? అలాగా, నేను వెఱ్ఱివాడిని! మీరు మాగడుసువాళ్ళు! పొండి నేను యాక్టుచెయ్యను.

ఇదిగో ఆనందగజపతులకును, తిమ్మగజపతులకును గొఱ్ఱె పొట్టేళ్ళ పందేలలో సారథ్యం నడిపినవాఁడిని నేను. కోడిపందాలు మాటచెప్ప నక్కఱలేదు. అపుడు తిమ్మగజపతులు జిల్లేడుముకాశా నా కీనాంగా యిస్తావన్నారు. నాకక్కఱలేదుపొమ్మన్నాను. ఎవళ్ళయినా పదహారేళ్ళపిల్లనిస్తే పెళ్ళిచేసుకొందును. ఎవళ్ళిస్తారుచెప్మా! నాకె వళ్ళిస్తారు నిర్భాగ్యుడిని. అన్నంలేనివాడిని అయ్యో, నేను చచ్చి పోతాను బాబోయి! నాకడుపుమండిపోతోందోయి బాబూ! ఓ లక్షాధికారులూ! రండి, సుఖంగాపంచభక్ష్యపరమాన్నములతోనూతిండి తిని తూగుటుయ్యాలలో పండుకొన్నారా? నామాటేమి చెప్పారు? ఇదిగో మీరు నాకన్నం పెట్టకపోతే దొంగతనానికి బయలు దేర తాను. జాగ్రత్త మీ యిళ్ళకి కన్నాలు త్రవ్వుతాను. మిమ్మల్ని దోచేస్తాను! పేదవాళ్ళని పోషిస్తాను! రాబిన్ హూడ్! రాబిన్ హూడ్!

[ప్రవేశము : అంధుడగు వరహాలుగారు]

వర—(పాటలు పాడుకొనుచు) హే ! పుణ్యాత్ములారా ! సర్వాంగములకు నయనం ప్రధానం. తండ్రులార ! బహుపాపాత్ముడను. బుద్ధిపూర్వకంగా, నితరులను మోసంచేసి, వంచనచేసి, అవమానంచేసి కళ్ళు పోగొట్టుకొన్నాను. బాబులార! ఏతండ్రైనాకాస్త కనికరించి యింత అన్నంబెట్టించండి! మీపేరు చెప్పుకొని యీరోజుకి నాకడుపుమంటఁ జాపుకుంటాను !

కృష్ణ—(వరహాలు నెగాదిగాఁజూచుచు) ఎవడవురా నువ్వు? నీకు అన్నంగావాలా, లేక పదహారేళ్ళ పిల్లగావాలా? చెప్పు! ఏంచెప్పవేం?

వర—(తడుముకొనుచు) బాబయ్యా, మీరెవరో తెలియదు కాని నాకు పదహారేళ్ళ పిల్లెందుకుఁ బాబయ్యా! ఇంత అన్నం బెట్టించండి; కడుపునిండా తింటాను. (అనుచుండ)

[ప్రవేశము : పాలమనిషి]

పాల—(చింకిరిబట్టలుధరించి సీనారేకుడబ్బా చేతితోఁబట్టుకొని యాచకురాలివలెవచ్చి)

అమ్మగారిల్లూ, ధర్మలోగిల్లూ !
దోసెడూ బియ్యమూ, దొడ్డంగవేయంగ !
నువ్వుగన్న కొమాళ్ళూ, నూరేళ్ళువర్థిల్లా !

కృష్ణ—ఆహా ! యిదిగో నీకుపిల్ల !

వర—గుడ్డివాఁడితో వేళాకోళాలేమిటి బాబయ్యా !

పాల—(కృష్ణశాస్త్రినిఁ జూచి) ఓ అబ్బీ పిచ్చివాఁడూ ! దూరంగాపో ! (అని వరహాలుని హెచ్చరించును)

కృష్ణ—(పాలమనిషినిఁ బట్టుకొని) ఓ అబ్బీ! నేను పిచ్చివాడిని! ఇది పిచ్చిది ! నువ్వు పిచ్చాఁడవు ! మనం ముగ్గురుకలిసి ఎక్కడికెళ్దాము ? ఏంచేద్దాము !

వర—(గబగబ నడచుచు) పోకిరీవాళ్ళతో నాకేంపని నేను పోతానుబాబు!

కృష్ణ—మేము పోకిరీవాళ్ళము! ఆయన మహా పెద్దమనిషి చూడండిబాబు!

పాల—ఏటయ్యా. ఆ గుడ్డాడితోటి, మనకుమల్లె కళ్ళున్నాయనుకున్నావేటి?

(తెరలో)

ప్రభాకరంగారు ఈవేళ అన్నదానం చేస్తున్నారు కుంటాళ్ళు, గుడ్డాళ్ళు అందరూ రావలసింది! రెండుకూరలు రెండుపచ్చళ్ళు, పప్పుధప్పళాలతోటి, పిండివంటలతోటి భోజనం దొరుకుతుంది! యావన్మందీ రండోయి!

కృష్ణ—ఓహో! భోజనం! భోజనం! (అని పరుగునపోవును)

పాల—పప్పుధప్పళాలు ఇంకేముంది బాబోయి!

వర—(తడుముకొనుచు గబగబ నడచుచు) పిండివంటలతోటి భోజనం! (అనుచు పోవును)

---

## ఇరువదియైదవరంగము

ప్రదేశము : సంతర్పణ స్థలము

[ప్రవేశము : కృష్ణశాస్త్రి, వరహాలు, పాలమనిషి, ఇంకను జనస్తోమతనుబట్టి యితరులుకుంటె గ్రుడ్డివారివలెవచ్చి విస్తళ్ళముంగిట వరుసగా కూర్చుందురు.]

రాము—(పూర్వము వరహాలు కాఫీహోటలులో "కుక్కు" యిపుడు ప్రభాకరంగారు చేయు సంతర్పణకు ఆలోచనకు వంట బ్రాహ్మణుడుగా వచ్చియుండి) ఏరా! ముష్టాళ్ళా! గొడవ చేయ

కండి సరిగా కూర్చోండి. అందరికీ అన్నీ వడ్డిస్తాము! కావలసినంత తినండి! కాని పారెయ్యకండి! ఇంటికి పట్టుకుపోకండి! డబ్బుపెట్టు కొనేవాడు మహోదారత ఆయనుండగా యీపూట నౌకరీ కొచ్చిన వాళ్ళము మా సొమ్మేమిపోయింది? కడుపునిండా తినండి!

కృష్ణ—బూరెలు పట్రాముందు! అర్థశేరు నెయ్యికూడా కావాలిరా పట్రాముందు! ఏం, పట్రావేం?

రాము—ఓ, యేమిటిరా నీదర్జా! కలక్టరుగారి హోదాలా గుంది? జీతమిచ్చి చేయించేవాఁడు ప్రభాకరంగారే అనలేదునన్ను! ముష్టిముండాకొడకా, ఏమిటిరా నీపొయ్యేకాలము!

వర—పిచ్చివాఁడట బాబు! కోపగించుకోకండి!

రాము—పిచ్చీగిచ్చీ తీసేస్తాను! మనదగ్గర సాఁగవీమాటలు. అట్టేపేలితే గాడిపొయ్యిలో తోసేస్తాను! కరిపె కాల్చి వాతపెట్టే స్తాను.

పాల—ఆ అయ్యతో ఏటిబాబు మీారు ఒగ్గాం ఒడ్డించండి!

వర—బాబూ! పిచ్చివాఁడిమాటలు తమరు పాటించకండి!

కృష్ణ—నేను పిచ్చివాఁడనా? (వరహాలుని పాలమనిషినిఁ జూపుచు) వీళ్ళిద్దరుపిచ్చివాళ్లు! ఈవంటబ్రాహ్మఁడు పిచ్చివాఁడు!

రాము—(కృష్ణశాస్త్రి చేయిపట్టుకొని పంక్తిలోనుండియీడ్చి వేయును.)

కృష్ణ—నన్ను కొట్టావుగాదురా Fool కొట్టు! ఇంకాకొట్టు (అని కేకలు వేయును)

రాము—(కృష్ణశాస్త్రిపైఁ గలియఁబడును)

---

[ప్రవేశము : ప్రభాకరము]

ప్రభా—రాముం! ఆయన్ని వదిలిపెట్టు!

రాము—(కృష్ణశాస్త్రిని విడిచిపెట్టి) చూడండిబాబు! వీడు పిచ్చిముండాకొడుకట! పంక్తిలో నానాగలభా చేస్తున్నాఁడు. వీడిని పంపించెయ్యండి బాబు బయటికి! బ్రతుకుతాము! సంతర్పణ సాగుతోంది బాగాను!

కృష్ణ—(ప్రభాకరమునుఁ బట్టుకొని)కొట్తావు కాదురానన్ను!

రాము—చూశారా, వీడిపిచ్చికాల, వీడికి మతిసుతీ లేదండి మీా మీాద తిరిగాడు.

ప్రభా—(పట్టు విడిపించుకొని కృష్ణశాస్త్రివంక నెగాదిగా చూచుచుండును)

[ప్రవేశము : సరస్వతమ్మ మీానాక్షి లలిత]

ప్రభా—సరస్వతమ్మగారూ! ఒక్కసారి యిలారండి!

సర—(చెంతకేగును)

ప్రభా—(కృష్ణశాస్త్రినిఁ జూపుచు) ఈయ నెవరో పోల్చండి! మీానా నువ్వారా యిలాగ, పోల్చు యీాయ నెవరో!

మీానా—నాన్నగారు కారండి! (అని ఆశ్చర్యముతో నుండును)

సర—కృష్ణశాస్త్రిగారా!

ప్రభా—మీారే చెప్పుకోండి!

మీానా—అవును నాన్నగారే. పాపం ఎలాగయిపోయారో! (అని వరాలువైపు జూచుచు) అమ్మోయి! వరాలుగారే!

సర—ఏ వరాలుగారూ! మన వెయ్యూరూపాయల వరాలుగారే!

వర—అమ్మా! ఆపాపాత్మురాలిని నేనే! మిమ్మల్ని, మిమ్మల్ని యేడిపించిన పాపకర్మ యీారూపకంగా అనుభవిస్తున్నా నిపుడు! తల్లీ! పిల్లలు బాగున్నారా!

ప్రభా—వధాలుగా లేవరు? సరస్వతమ్మగారూ! మీాయిన్నా ళ్ళన్ను సొమ్మపహరించిన వారన్నారు యీాయనేనా ?

వర—అవును బాబు నేనే! నేనే! లెంపలేసుకుంటున్నాను.

సర—(పాలమునిషి వైపు జూచి) నువ్వు పాలమునిషి వీరమ్మవు గావు ?

పాల—అవునమ్మా! నానే! (అని కండ్లు తుడుచుకొనుట నభినయించును)

రామ—బాబో! వీరభద్రుడు పెళ్ళామిక్కడకే వచ్చింది! నే దూరంగా వుంటాను.

పాల—ఛీ! సిగ్గుమాలినోడా!

వర—నాపాటోలు వీరమ్మా! (అని తడుముకొనుచు) ఇక్కడి కెలావచ్చింది చెప్మా!

పాల—నువ్వెలాగొచ్చేవో నానూ అలాగే వచ్చేను.

ప్రభా—దెబ్బలాడుకోకండి!

సర—ఏమిటి వీరంతా యిలాగై పోయారు ?

ప్రభా—అమ్మా! ఓడలు బండ్లగుతాయి, బండ్లోడలగుతాయి, మన మెలాటివాళ్ళ మెలాఅయాము! వాళ్ళూ అలాగే!

కృష్ణ—(ప్రభాకరమునుజూచి) మాకన్నాలు పెట్టరు? పోతాం పెట్టకపోతే.

ప్రభా—(నమస్కరించి) నాన్నగారూ, మీాఅన్నముపడగొట్టిన వాడను నేనే. మీాకన్నము నేను స్వయముగా మళ్ళీ కడుపునిండా పెట్టిస్తాను.

కృష్ణ—నాన్నగారా! ఎవ్వాడవురా నన్ను "నాన్నగా" రంటావు!

ప్రభా—ప్రభాకరాన్ని కాదండి నేనూ!

కృష్ణ—(ఆకసమువంక జూచుచు) ప్రభాకరమా! ఈపేరెక్కడో విన్నట్టుందే!

ప్రభా—(మీనాక్షిని. సరస్వతమ్మగారిని జూపుచు) ఇదిగో మీనాక్షిసరస్వతమ్మగారున్నా, ఈపేర్లూ విన్నట్టేఉన్నాయి. ఊ!

కృష్ణ—(కొంచెము స్మరణకు తెచ్చుకొను వానివలె నటించి విన్నట్టేఉన్నాయి. అయితే, అబ్బాయి! ఇది అనాధాశ్రమమా!

ప్రభా—అవునండి.

కృష్ణ—ఇక్కడికెలావచ్చాను చెప్మా? ఇక్కడనుండి వెళ్ళగొట్టారు కారునన్ను?

ప్రభా—అవును నేనే తీసుకొచ్చాను మిమ్మల్ని.

కృష్ణ—ఎందులకు?

ప్రభా—మీకన్నం బెట్టించడానికి.

కృష్ణ—నాకునువ్వన్నం బెట్టించడము కర్మమేమి!

ప్రభా—అలా వచ్చిందండి అంతాను తమకు తరువాత మనవి చేస్తాను.

సర—కుళాయిదగ్గర కూర్చోబెట్టి నిమ్మకాయనూనెను తలకు బాగా మర్దనాచేసి చన్నీళ్ళ స్నానము చేయిద్దామండి కొంచెము మతి స్థిరపడుతుంది.

[ప్రవేశము. ప్రెసిడెంటు]

ప్రెసి—Hallo! ప్రభాకరం! Congratulations! అని shakehands చేయును)

ప్రభా—(shakehands చేయుచు) నేను వచ్చానండి మీదగ్గరకు, కాని మీరు గ్రామాంతరము వెళ్ళారని అబ్బాయి చెప్పాడు.

ప్రెసి—That's alright ప్రభాకరం! వు చాలా అదృష్టవంతుడవు! సౌభాగ్యరేఖ యీనాటికి బయటపడింది!

ప్రభా—మీయాశీర్వచన ఫలమేనండి! ఇదంతా! ఇంతకూ ఈభాగ్యరేఖంతా నాదేకాదండి! (మీనాక్షినిఁ జూపుచు) ఈ అమ్మాయిది కూడా వుందండి!

మీనా—(సిగ్గు నభినయించి యూరకుండును)

ప్రెశి—సరే! ఉభయులదీని భాగ్యరేఖ, కనక భాగస్వాములు కండి భావిజీవితములో భగవంతుడు కావలసినంత ధనమిచ్చాడు! భద్రంగా దాన్ని కాపాడుకుంటూ సుఖించండి!

(మీనాక్షీ ప్రభాకరములు కలసి ప్రెసిడెంటునకు నమస్కరింతురు)

ప్రభా—అనాడు మీరు నాశిస్ మిసల్ ఖాయపరచి యున్న నే నిపుడెక్కడుండవలసిన వాడనో కదా?

ప్రెశి—That is all ancient history! అదిపాతపురాణం, మరచిపో, ప్రభాకరం!

ప్రభా—(కృష్ణశాస్త్రినిఁజూపుచు) ప్రెశిడెంటుగారూ! ఈయ నెవరో గుర్తించగలరా?

ప్రెశి—ఏమో, ఎవరో, ఏమీ తెలియడము లేదు!

సర—కృష్ణశాస్త్రిగారండి!

ప్రెశి—What!

ప్రభా—అవును నిజమేనండి!

ప్రెశి—ఏమి టిలాగయిపోయాడో పాపము?

కృష్ణ—నేనెలాగయి పోయాను?

ప్రభా—నాన్నగారూ, మీరూరుకోండి!

కృష్ణ—ఏమిటిరా! అన్నం పెట్టిస్తావా పెట్టించవా? కడుపుకాలి పోతున్నాదిరా?

ప్రభా—పెట్టిస్తాను! (అని ప్రెశిడెంటుగారి వైపుదిరిగి ప్రెశిడెంటుగారు! చిన్నమనవి! నాకు లాటరీలో వచ్చిన మొత్తము 2,85,600 అందులో రెండు లక్షలు మూలధనముగాబెట్టి కుంటి వాళ్ళకు గ్రుడ్డివాళ్ళకు అన్నసత్రము స్థాపించవలెనని యున్నది? ఆ సత్రములో (చూపుచు) వీరందరికి ప్రత్యేకవసతి నేర్పాటు చేదను!

ప్రెశి—బాగుంది! స్థాపించు.

ప్రభా—వైద్యనాథంగారి కమీషనుపోను మిగిలినది పట్టుకొని మేము జీవించెదము.

ప్రెశి—మీ రుభయులు కూడపలుక్కొని యెలా వీలుగా వుంటే అలా చెయ్యండి (సరస్వతమ్మను జూపుచు) తల్లి వెనక తల్లి అంత మనిషి. ఆమెను సగౌరవముగా జూచుచు గాలక్షేపము చెయ్యండి.

ప్రభా—స—మీ—ం—చిత్తము.

వర—బాబూ! ఈ బాలకుడు ప్రాయమునకుఁ జిన్నవాడైనప్పటికి బుద్ధికి పెద్దవాడు. కఠస్వరమును బట్టిచూడగా నాఁడు నేను జ్యోతిషము చెప్పిన బాలకుడుగాఁ దోఁచుచున్నది!

ప్రభా—మీరేనా తాతగారు, అవును. ఆఁనాడు చెప్పారు. అపుడు నేనేమి చెప్పాను మీకు! ఇలా జరిగితే మిమ్ముల సర్వదా పూజిస్తాననలేదు! అవకాశమిచ్చాడు దేవుడు నాకు, అలాగా చేస్తాను.

వర—

గీ, కాయకష్టాలవలనఁగా ♦ కం, సత్వరముగ
తరలివచ్చు సొమ్ము లశాశ్వ ♦ తంబుబాబు!
అందు, దిక్కుమాలినవారి ♦ యాస్తికాశ
పడెదుదుష్టుల పాట్లునా ♦ పాట్లుబోలు!

2. పాలుపెరుగుగొల్లల పెట్టు ♦ బడులవలన
పావుకార్లరువిచ్చు వె ♦ చ్చాలవలన
నసుపుఁబూనెడు మన కుక్క ♦ గొడుగు కాఫీ
హోటలుకీపర్ల బ్రతుకిటు ♦ లుండుబాబు!

3. నిజముగ బురుషు బ్రేమించు ♦ నీతివిధులు
గలవి కులసతి యగుగాని ♦ కులటకాదు;
కులట నమ్ము వార్ల బ్రదుకు ♦ కుక్కతోఁక
బట్టి గోదావరీదెడు ♦ వంటిదండి!

4. లక్షలున్నను మీవెంట ♦ రావుబాబు
కుంటిగ్రుడ్డివారికిఁగూడు ♦ గుడ్డపెట్ట
వలయు; బీదసాదలగను ♦ పట్టవలయు
నపుడె మీజన్మ తరియించు ♦ నండిబాబు.

కృష్ణ—నేను పాడనా?

ప్రభా. ప్రెశి.
మీన. సర. } వద్దండి, వెళ్ళిపోదామురండి (అనుచుండగా)

కృ—నేను పాడి తీర్తాను.

సీ. తమదు పరిపాలనమునుండు ♦ తరుణుల, నధి
కారబలదర్పముల్ జూపి ♦ కవయజూచు
నాదుపెద్దన్నలార! వి ♦ నాశనంబు
తప్పదిన్నాళ్ళకుగొడ్డను ♦ తానుదినిన
కటికి "రాబందు" నరకా కె గాలిపెట్టు.
కడుపు కొటికె వారలు మిన్నుముట్టి ♦ గవయనిచ్చు
గింత్రుగాని మక్కువనిచ్చు ♦ గింపరెపుడు
"కడుపుమక్కువ" ముడిపెట్టు ♦ ఖలులతలలు
అంపమున గోసురట గుము ♦ లాళ్ళుబాబు!
లక్షలున్నను మీవెంట ♦ రావుబాబు
కుంటిగ్రుడ్డివారికిఁ గూడు ♦ గుడ్డపెట్ట
వలయు బీదసాదలగను ♦ పట్టవలయు
నపుడె మీజన్మ తరియించు ♦ నండిబాబు.

మంగళము.

(పాడుచు నందరు నిష్క్రమింతురు)

సంపూర్ణము.

# భాగ్యరేఖ అనుబంధములు

## అనుబంధము

పాలో । పాలో । పాలో
కసీళానుండీ । పాలు ।
కపిల ఆవులపాలు ।
గంగిగోవులపాలు ।
పానయోగ్యమౌ పాలు । పాలో॥
మందబయళ్ళలో । మేసిన ॥ఆవుల॥
మంచిమేతలు । మేసిన । ఆవుల ॥పాలో॥
క్షీరాన్నములో । కాఫీ టీలలో
వెలసెడిపాలు ।ఇవిగో: కొనుండీ ॥పాలు॥

## అనుబంధము

పరధన । పరఋణంబు । లేకా
ప్రాణ సంకటమౌ । పరమశత్రువులౌ ॥పర॥
లేములు । కలిమీ గావడికుండలు ।
మాయగ । వలయూ । భువిలో ॥పర॥
కాయము । స్థిరమా । కాలముతీర
మసీ ! మసీ ! యగుంగాదె ॥పద॥
ధ్వంసం । బెల్లసిరుల్ । దారాపుత్రు
లిలవీడుచుం జనంగా ।
వృధాయగు । మనవిధానంబు । లూరక । వెతలేలా ? ॥పర॥

## అనుబంధము

నీ । ధ్యానమె సతతంబు । జేతు । భక్తితో । దేవా !
దేవాధిదేవ । మహానుభావ । దివ్యప్రభావా !
వసుంబ్రోవరావ । యర్థిజన పారిజాతమా !

కష్టాబ్ధినుంటిన్ । గావరావ । కల్పవృక్షమా ! ॥సీ॥
దేహాంబు । నిత్యమా । దీనికింత । లీపేలా ?
ఎపుడో । పోవు । నెందో జీవి పరమకృపాళో ॥సీ॥

అనుబంధము

నేడెఁగా । దుఃఖరజ్జువులు । సడలెడు ధైర్యమున్ । గల్గెడున్ ।
ఏప్రమేయమున్ । లేక నే । బ్రదికెడు । ఆశాబీజముల్ । నాఁటెడున్ ॥నే॥
ఒకసూక్ష్మరేణువై । భాసిలుజీవి । కనుభారమైతోఁచు । కష్టమున్ ।
కష్టసుఖములు । బండిచక్రములు । భాతిగఁదిర్గు । లోకమున్ ।
నేఁడెగా । దుఃఖరజ్జువులు । సడలెడు ఆశాబీజముల్ । నాఁటెడున్ ॥నే॥

అనుబంధము

ముదావహముకాదె । పృథివి । సుధామయుని కాంతుల్ ।
ధళీ...హిమపటలుడై । పరిణయార్థుఁడై । సౌఖ్యాబ్ధినిఁదేల్చెన్ ॥ము॥
ప్రణయపురంబే । పదుగుపదుగునఁ బాలి పన్ వచ్చెన్ ।
ప్రణయ, వతుల । ప్రణయ మతుల బాధింపన్ వచ్చెన్ ॥ము॥

అనుబంధము

ప్రభా॥మీనా-రావో । మదీయ ప్రేమనిధానా ।
ప్రేమ । ప్రేమ । ప్రియతమ మిలలో ॥రావో॥
ప్రభా— ప్రేమమరందముఁ । గ్రోలెడి ।భ్రమరము। గనదే। కల్యాణీ !
మీన— ప్రేమమందిరముఁ । గురిసెడి । సుమము । నిలచెను । నీ । యెదుటన్ ।
ప్రభా— ముగుదవునీవు । మోదముఁ । గూరుప ॥రావో॥
మీన— ఇఁక । జీవితప్రభాతమాయె । మనోహరా !
అతి । ప్రమోదమాయె । కలసీ, మెలసీ । మెలగుదమిలలో ॥రావో॥

ప్రభా—చందురుఁడదుగో ।కనవే బాలా చంద్రుని సాటిగఁ ప్రేమింతు
నినున్

ప్రభా॥మీన-అతఁడే సాటి । అతనుఁడె సాటి ॥రావో॥

అనుబంధము

ప్రేమధన।సంచయమే।ప్రాణుల పాల।రత్నావళిమాల।రత్నావళిమాల ।
ప్రేమదమున । నఖలేశుని । ఘనమై । భాసిలులీల ॥ప్రే॥
సుఖాబ్ధిలో । మోదమున । మునుగుచుఁ దేల ।
ప్రణయార్థులు । కిల । కిల కిలలాడెడి కేళి ॥ప్రే॥
ప్రణయ । సుధావారాశి । కెదురీఁదెడి వేళ ।
ప్రాణులకే । ప్రాప్తించెడి । బంధము ప్రేమ ॥ప్రే॥

అనుబంధము

ఓహో।పికమా । పంచమస్వరమున్ । పాడెదవెంతో। ప్రౌఢముగన్।
నీ...పాటల శ్రుతి । మాటలతీరు । ఆనందంబౌగ।ఆనందంబౌగ
మై । మఱచి । ప్రకృతిఁ గూరిచి
పాడెదవెంతో ప్రౌఢముగన్ ॥ఓహో॥

అనుబంధము

ప్రతీకారము......
ప్రతీకారమె । యగున్ । రమేశా ॥ప్రతీ॥
పరమసాధువులను । వెతబెట్టన్ । వృథాగా ॥ప్రతీ॥
గోయి । త్రవ్వు । వాఁడే
గోతిలో । బడుట । సత్యమె । పరమేశా ॥ప్రతీ॥

అనుబంధము

స్త్రీలె ! గా । ప్రేమస్వరూపుల్ ।
మోహి । నీ । స్వరూపు లీజగతిన్
స్త్రీల । హృదయము । చంచల । హృదయము । కనలేరా।
మగవారా

స్త్రీల నమ్మిన । బురుషుంగతింగన । దుఃఖభాజనమౌగ ।
మోసమే ॥ మోసమే యగు । స్త్రీల స్వభావము ।
ఛీ ! ఛీ ! నమ్మవశమె ?
నీవు । కాదు !
నేను । నన్నె !
చెలువుకొంటి । సహా । చెలువుకొంటినహా !

అనుబంధము

బంధంబు । విచ్చెదవు । పథలేక । సహాగమం ।
ఎందుండి । వచ్చెదవో । ఎఱుగంగ లేను
బంధింప । మదసిన్ను । చాలదుశక్తి ।
భవబంధములఁ । ద్రెంచి । ఎపుడొగి । పోదువో బంధ ॥

అనుబంధము

ప్రభా—పూసెను । మన పూవల్లి ... ఆహా ... ఆహా ...
ప్రభా।మీనా—పూసెను । మన । పూవల్లి ... ఆహా ... ఆహా ...
మీనా—విధివ్రాత । గ్రాహ్యంబే । లలలా ...
సామాన్యుల । గ్రహింపంగా
ప్రభా—ఆఁ ... ధాతసఖి । కృపాళించెగ ।
పుణ్యాత్ము । గనుపట్టున్ । లలలా ...
ఇహసుఖం । బొసంగునుగ ।
మీనా—ఇహ లోకమున । సఖుఁడా । సౌఖ్యము గలిగెనుగా
సామాన్యుల్ । గ్రహింపగా లలలా ...
ప్రభా—ఆఁ ... ఇహ లోకమె । శాసింతుమ్ । ఆఁ ... ఇహ ।
లోకమె । శాసింతుమ్ ।
మన । ప్రేమ। పతాకముతో లలలా ...
సామాన్యుల్ ॥ గ్రహింపగా ।
ప్రభా॥మీనా—పూసెను । మన। పూవల్లి। అహా ... అహా ... అహా।

సంపూర్ణము.

# కథలు - చరిత్రలు

| | |
|---|---|
| భట్టివిక్రమార్కుని కథలు 200 పేజీలు | 1-50 |
| డిటో బైండు 600 పేజీలు | 4-00 |
| మైరావణ చరిత్ర పెద్దది | 1-50 |
| అభయరాఘవము | 0-75 |
| సౌభ్రాత్రరాఘవము | 0-75 |
| అభిమన్యు యుద్ధం | 1-50 |
| పద్మనాభ యుద్ధం | 0-75 |
| పాండవ వనవాసం | 1-50 |
| కాశీక్షేత్రమహాత్మ్యం | 1-00 |
| శ్రీరామ వనవాసం | 1-50 |
| హరిశ్చంద్ర వచనం | 0-75 |
| మోడరన్ విద్యాప్రహసనం | 0-12 |
| పాండవ అజ్ఞాతవాసం | 2-00 |
| సహస్ర శిరచ్ఛేద అపూర్వ చింతామణి | 4-00 |
| రామరాయలు | 1-00 |
| వేములవాడ భీమకవి | 0-75 |
| శ్రీకృష్ణదేవరాయలు | 1-00 |
| మదనకామరాజు కథలు | 1-00 |
| పదహారురాజుల కథలు | 1-00 |
| నలమహారాజు కథలు | 0-75 |
| భోజకాళిదాసు కథలు | 1-00 |
| మహాపతివ్రతల కథలు | 1-00 |
| తెనాలి రామకృష్ణ కథలు | 1-00 |

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు, బుక్ సెల్లర్సు, రాజమండ్రి,

# పౌ రా ణి క నా ట క ము లు

| | | | |
|---|---|---|---|
| [illegible] | | చింతామణి | 1.75 |
| [illegible] చరిత్రము | 1.50 | సామ్రాజ్య పట్టాభిషేకం | |
| పద్మవ్యూహం | 1.50 | రామరావణ యుద్ధం | 1.50 |
| సావిత్రి (శ్రీ. సు.) | 1.50 | కృష్ణ జాంబవంత యుద్ధము | |
| [illegible] | 1.50 | నాటకం | 1.50 |
| కృష్ణలీల (బళ్ళారి) | 1.50 | దశావతారములు | 1.00 |
| భక్తకుచేల | 1.50 | ప్రమీలార్జునీయం | 1.00 |
| [illegible] పట్టాభిషేకం | 1.50 | రుక్మిణీ కల్యాణం | 1.25 |
| గయోపాఖ్యానం (చి. ల.) | 1.75 | ప్రహ్లాద | 1.00 |
| [illegible]చంద్రహాస | 1.50 | శశిరేఖ | 1.00 |
| సారంగధర | 1.50 | భీమప్రతిజ్ఞ | 1.00 |
| సంపూర్ణ భారతం | 1.50 | జయంత జయపాల | 1.00 |
| కనకతార (చం. శే.) | 1.50 | రామదాసు | 1.00 |
| చిత్రాభ్యుదయం | 1.50 | పాండవ అజ్ఞాతవాసం | 1.00 |
| ప్రసన్న యాదవం | 1.50 | శ్రీకృష్ణ తులాభారం | 1.00 |
| సత్యహరిశ్చంద్ర | | అర్జున ప్రతిజ్ఞ | 1.00 |
| (బ. ల. కవి) | 1.75 | గులేబకావళి | 1.00 |
| భక్తకబీరు | 1.00 | కురుక్షేత్రం | 1.50 |
| [illegible] | 1.00 | బాలనాగమ్మ లేక మాయల | |
| దానవీరకర్ణ | 1.00 | ఫకీరు (కల్యాణి) | 2.00 |
| సతీసక్కుబాయి | 1.50 | గర్వభంగం | 1.00 |
| [illegible] (అంపన) | 1.50 | పాదుకా పట్టాభి | |
| శ్రీకృష్ణ రాయబారం | 1.50 | షేకము | 1.00 |
| [illegible] | 1.50 | పాండవ విజయము | 1.75 |
| భక్త[illegible] | 1.50 | పాండవ ఉద్యోగము | 1.75 |
| మహాకవి కాళిదాసు | 2.00 | శ్రీ | 1.50 |
| [illegible] | 1.50 | హనుమద్రామ సంగ్రామం | |
| [illegible]యుద్ధం (శ్రీపాద) | 1.50 | (బ. కో.) | 1.50 |
| సంపూర్ణ రామాయణం | 1.50 | సీతారామాంజనేయం | |
| [illegible] | 1.50 | (తా. సు.) | 1.50 |

[illegible]

UNIVERSITY OF HYDERABAD
LIBRARY
HYDERABAD (A. P.)

Cl. No. 82 V55R Acc. No. 129675

DATE DUE

DURATION OF LOAN - Not later than the last date stamped below, failing which fine as per Library Rules will be charged.

UNIVERSITY OF HYDERABAD LIBRARY

T

Acc. No. 129675

Call No. 82 V55 B

Author [Telugu handwriting], K

Title [Telugu handwriting]

| Due on | Borrower's Signature | Returned on |
|---|---|---|
| | | |

UNIVERSITY OF HYDERABAD
LIBRARY
HYDERABAD (A. P.)

1. Books / Journals should be returned on the due date.

2. Borrowers are responsible for every book / journal taken by them and will be expected to pay for any book / journal damaged, defaced or lost.

Help to keep the book fresh and clean